ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
29-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 329 పేజీలు : 10+4 వెల : 6.50

హైదరాబాద్‌లో ఫార్ములా ఇ-రేసింగ్ రద్దు 3లో
గొర్రెల పంపిణీ పథకంలో రూ.210 కోట్లు గోల్‌మాల్ 7లో

# 10 ఎంపి సీట్లు టార్గెట్

## దేశవ్యాప్తంగా 350- 400 సీట్లు ఖాయం

### కేంద్రంలో మళ్లీ బిజెపి తథ్యం

### పార్టీ, దేశం మనది భావనతో అంతా పనిచేయాలి

### బిజెపి రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్28:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిబిజెపి కార్యకర్త కష్టపడి పని చేస్తే 350 నుంచి 400 సీట్లు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ఒక వ్యక్తికి చెందినవి కావని, దేశానికి,దేశ భవిష్యత్‌కు సంబంధించినవని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా వచ్చిందని, దానికి వేవ్ లేదని విమర్శించారు. ఈసారి కూడా కేంద్రంలో బిజెపినే అధికారంలోకి వస్తుందని ఆయన నమ్మకం వెలిబుచ్చారు. రంగారెడ్డి జిల్లా ఇంబ్రహీంపట్నంలోని కొంగర కలాన్‌లో ఓ ప్రైవేటు కన్వెన్షన్ హాల్‌లో గురువారం బిజెపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అమిత్‌షా హాజరయ్యారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి మండల అధ్యక్షుడి నుంచి జాతీయ స్థాయి నేతల వరకు ఆహ్వానించారు. ప్రతికార్యకర్త,.. పార్టీ నాది,దేశం మనది అనే భావనతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కేవలం ఒక్క సీటు మాత్రమే సాధించిందని, ఈసారి ఎన్నికల్లో 8 సీట్లు సాధించామని హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి ≫2


గురువారం కొంగరకలాన్‌లో జరిగిన బిజెపి రాష్ట్రస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న అమిత్‌షా

## విభేదాలొద్దు.. కలిసి పనిచేయండి 7లో

ఈటల, బండి కలిసి మీడియాతో మాట్లాడాలి: అమిత్‌షా ఆదేశం
మీడియా సమావేశానికి బండి గైర్హాజర్

# గ్యారంటీల సందడి

### ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన

### ఆరు గ్యారంటీలకు వెల్లువలా దరఖాస్తులు

### జనవరి 6 దాకా స్వీకరణ

### ఫారం రూ. 40కి విక్రయించి దోపిడీ చేసిన జిరాక్స్ సెంటర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్28:** ప్రజాపాలన కార్యక్రమం వేళ రాష్ట్రంలో ఊరువాడ సందడి వాతావరణం నెలకొంది. ఆరు గ్యారెంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. దరఖాస్తులు చేసుకునేందుకు రాజధాని నుంచి భారీగా జనం గ్రామాలకు తరలివెళ్తున్నారు. దీంతో బస్లాండ్లు,రైల్వే స్టేషన్లు రద్దీగా మారాయి. గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచే పంచాయతీ కార్యాలయాల వద్ద బారులు తీరారు. మున్సిపాలిటీల్లోని వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలనకు సభలకు జనం జాతరలా తరలివస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాల అమలే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా చేపట్టింది. గురువారం నుంచి జనవరి 6 వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంఆ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ,వార్డు సభలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు,చేయూత పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 6 గ్యారంటీలతో పాటు రేషన్‌కార్డులు,ఇతర అవసరాలకూ వినతిపత్రాలూ,ఫిర్యాదులను తీసుకుంటున్నారు. వంద దరఖాస్తులు తీసుకునేందుకు వీలుగా ఒక్కో కౌంటర్ ఏర్పాటు చేశారు. అయితే భారీ సంఖ్యలో జనం తరలివస్తుండటంతో అప్లికేషన్ ఫారాలు చాలడం లేదు. ఇదే అదనుగా జిరాక్స్ సెంటర్ల యజమానులు ఒక్కో దరఖాస్తు ఫారాన్ని 20 నుంచి 30 రూపాయలకు విక్రయిస్తున్నారు. ప్రజలకు ఉచితంగా ఫారాలు క్లారిటీ ఇస్తున్నారు. అప్లికేషన్‌తో పాటు అటాచ్ చేసే జిరాక్స్ కాపీల కోసం జనం పరుగులు తీస్తున్నారు. దీంతో జిరాక్స్ కేంద్రాల వద్ద రద్దీ పెరిగింది. ఇదే అదనుగా భావించి జిరాక్స్ సెంటర్ల యజమానులు దోపిడి చేస్తున్నారు. ఒక్క ప్రింట్ అవుట్ రూ.30 నుంచి రూ.40 వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఆసరా పింఛన్ పొందుతున్నవారెవరూ మళ్లీ దరఖాస్తు పెట్టాల్సిన అవసరం లేదని అధికారులు క్లారిటీ ఇచ్చారు. కొత్తగా చేయూత పింఛన్ కోసం మాత్రం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు ఫారాలను ఉచితంగా పంపిణీ చేస్తామని, బయట కొనుగోలు చేయవద్దని సూచిస్తున్నారు. గ్రామ సభ జరిగిన రోజు మిస్సయిన వారు పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను గురువారం నుంచి జనవరి 6వ తేదీలోపు ఎప్పుడైనా దరఖాస్తులు ఇవ్వవచ్చని, మిస్సవుతామని ఆందోళన చెందవద్దని అధికారులు చెబుతున్నారు.

ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం తమదని, ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రజాపాలనా కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,కలెక్టర్ గౌతమ్‌తో కలిసి భట్టి ≫2


గురువారం అబ్దుల్లాపూర్‌మెట్‌లో 6 గ్యారంటీల దరఖాస్తు పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. చిత్రంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

# ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

### మార్చి 19 వరకు కొనసాగింపు

### రెండు సెషన్‌లలో ప్రాక్టికల్ పరీక్షలు

### షెడ్యూల్‌ను ప్రకటించిన ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రుతి ఓజా

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 19 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గత ఏడాది కంటే 16 రోజుల ముందుగానే నిర్వహించనున్నారు. గత ఏడాది మార్చి 15 నుంచి ప్రారంభం కాగా.. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించిన పరీక్షలు మాత్రం ఫిబ్రవరి 28 నుంచే ప్రారంభం కానున్నాయి. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రుతి ఓజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ≫2



## నేడు మేడిగడ్డకు మంత్రుల బృందం

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాత వార్త:** రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు మేడిగడ్డ ప్రాజెక్టును శుక్రవారం సందర్శించనున్నారు. ఉదయం 10గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్తారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద కాళేశ్వరంప్రాజెక్టుపై నీటి పారుదల శాఖ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాట్లు చేస్తారు. ప్రాణహిత ప్రాజెక్టు, కాళేశ్వరంప్రాజెక్టుల వివరాలు, ≫2

# దేశమంతా కులగణనకు రెడీ

### ఇండియా కూటమి అధికారంలోకి రాగానే జరిపిస్తామన్న రాహుల్ గాంధీ

### నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ 139వ వ్యవస్థాపక దినోత్సవ సభలో నేతలు

### కూటమి పాలనలో న్యాయ్ పథకం అమలు చేస్తాం: ఖర్గే

**నాగ్‌పూర్, డిసెంబరు 28:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని ఎఐసిసి నాయకుడు, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళితులు, ఒబిసిలు, గిరిజనులకు అనేకరంగాల్లో సరైన ప్రాతినిధ్యం లభించడంలేదని, అందువల్లనే తమ కూటమి అధికారంలోకి రాగానే కులసర్వే చేపడతామని అన్నారు.ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తన ప్రసంగంలో న్యాయ్ పథకాన్ని నిరుపేదలకు అమలుచేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవంలో భాగంగా 'హై తయ్యార్ హమ్" అనే నినాదంతో నాగ్‌పూర్‌లోజరిగిన భారీ బహిరంగసభలో ఇరువురు నేతలు ఎన్డీయే కూటమిపై నిప్పులు చెరిగారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం కూడా నాగ్‌పూర్‌లోనే ఉండటంతో ఇక్కడ సభ నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది పైగా నాగ్‌పూర్‌సభనుంచే కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించింది. రాహుల్‌గాంధీ తన ప్రసంగం కొనసాగిస్తూ నాగ్‌పూర్‌కు దీక్షాభూమి అనే పేరుందని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఈనగరంలోనే బౌద్ధమతం స్వీకరించారని అన్నారు. దేశంలో జరుగుతున్న పోరాటం రాజకీయ ≫2



## రాహుల్ 'భారత్ న్యాయ యాత్ర'తో మోడీ ఇంజిన్ ఆగాల్సిందే

### ఎక్స్పైరీ డేట్ దాటిన మోడీ మెడిసిన్

### నాగ్‌పూర్ కాంగ్రెస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 28,ప్రభాతవార్త:** 'కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 150 రోజులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారు. అందువల్లే కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ≫2

## మరో రెండు రోజులు వణికించే చలి

### రాష్ట్రంలో మరింతగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉత్తరాది నుండి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో చలితీవ్రత మరింతపెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్రంలో రెండు రోజుల పాటు రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈదురు గాలులతో పాటు, గాలిలో తేమశాతం పెరగడంతో తెల్లవారు జామున దట్టమైన పొంగ మంచు కురుస్తోందని వెల్లడించారు. ముఖ్యంగా మంచిర్యాల, నిర్మల్, మహబూబాబాద్, నిజామాబాద్,నల్లగొండ, సూర్యాపేట్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిద్దిపేట్, భువనగిరి, కామారెడ్డి, వరంగల్, హన్మకొండ, జనగామ, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ≫2



## ప్రముఖ తమిళ నటుడు డిఎండికె అధినేత కెప్టెన్ విజయ్‌కాంత్ కన్నుమూత

**చెన్నై, డిసెంబరు 28:** ప్రముఖ కోలివుడ్ నటుడు, డిఎండికె పార్టీ అధ్యక్షుడు విజయకాంత్ ఇకలేరు 71 ఏళ్ల విజయకాంత్ అనారోగ్య సమస్యలతో చికిత్సపొందుతూ మరణించారు. శ్వాసతీసుకోవడంలో ఇబ్బందిపడుతున్న ≫2

## ఎపి కాంగ్రెస్ చీఫ్ వద్దు.. జాతీయ స్థాయి పోస్టివ్వండి

### ఎఐసిసి నేత వేణుగోపాల్‌తో షర్మిల

**హైదరాబాద్, డిసెంబర్ 28 , ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పిసిసి సారధ్య బాధ్యతలు స్వీకరించేందుకు దివంగత సిఎం కూతురు వైఎస్ షర్మిల నిరాకరించినట్లు సమాచారం. ఆమెకు ఎపిసిసి చీఫ్ బాధ్యతలు అప్పగించాలని భావించిన కాంగ్రెస్ అధిష్టానానికి షర్మిల షాక్ ఇచ్చారని తెలిసింది. బుధవారం ఢిల్లీలో ఎపి కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో కాంగ్రెస్‌లో షర్మిల చేరికపై ఎఐసిసి ≫2



## 'ప్రజాపాలన'లో తొలిరోజే 7.46 లక్షల దరఖాస్తులు

### రేషన్‌కార్డు లేకపోయినా దరఖాస్తు చేయొచ్చన్న అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్28:** 'ప్రజాపాలన' కార్యక్రమానికి తొలిరోజు భారీ స్పందన వచ్చింది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మొదటి రోజే 7,46,414 దరఖాస్తులు అందాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి 2,88,711, పట్టణ ప్రాంతాల నుంచి జిహెచ్‌ఎంసితో సహా 4,57,703, ప్రజా పాలన నిర్వహణ కార్యక్రమంపై చీఫ్ సెక్రటరి శాంతి కుమారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కేంద్రంలో సరపడ అభయహస్తం దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజాపాలన కోసం మున్సిపల్ కమిషన్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అనుమానాలు నివృత్తి చేసేందుకు 040-23120410 నంబరును సంద్రించాలని అధికారులు సూచించారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు కంట్రోల్ రూమ్ సిబ్బంది అందుబాటులో ఉంటారని మున్సిపల్ శాఖ అధికారులు వెల్లడించారు. మేడ్చెల్-మల్కాజగిరి కలెక్టర్ గౌతమ్ పోట్రు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరించబడిందని తెలిపారు. (డిసెంబర్ 31, జనవరి 1 సెలవు రోజులు మినహా) అభయహస్తం 6 గారంటీల కోసం కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు మాత్రమే సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ≫2


# ఇక దేశమంతా 24 x 7 కరెంటు

### రూ.7.28 లక్షల కోట్లతో కేంద్రం ప్రణాళిక

### వేసవిలో 260 గిగావాట్లకు చేరనున్న డిమాండ్

### ఇప్పటికే మిగులు విద్యుత్ దిశగా ఉత్పత్తి సామర్థ్యం

### విద్యుత్‌పై కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర సర్కార్



**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** విద్యుత్ సరఫరా చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే 2024లో అందరికీ 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దేశంలో సగటున పట్టణ ప్రాంతాల్లో 23.50 గంటలు, గ్రామీణ ప్రాంతాల్లో 22 గంటల విద్యుత్ అందుతోంది. వచ్చే ఏడాదిలో దీన్ని పూర్తిగా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యారణ రూపొందించింది. ఈ లక్ష్యాలను అందుకునేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ రాబోయే సంవత్సరాల్లో 7.28 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో 91 గిగావాట్ల బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచే ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందుకోసం మరిన్ని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాట్లు చేయడంతో పాటు, పునరుత్పాదక ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడంపై దృష్టి సారించనుంది. ఈ మేరకు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికార వర్గాల వివరాల ప్రకారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 210 గిగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. మరోపక్క లాజిస్టిక్స్, ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గగని పిట్‌హెడ్‌ల వద్ద మొత్తం 30 గిగావాట్లా సామర్థ్యం కలిగిన ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కలిపి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన మరియు, 536 గిగావాట్ల ప్రసార సామర్థ్యం కోసం మరో ప్రణాళికను రూపొందించింది. ఇక దేశంలో దాదాపు 27 గిగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్లు నిర్మాణంలోనూ, మరో 24 గిగావాట్లు నిర్మాణ పూర్వ దశలో ఉన్నాయి. అలాగే పునరుత్పాదక శక్తిలో దాదాపు120 గిగావాట్లసామర్థ్యం బిడ్డింగ్, క్రియాశీల నిర్మాణ దశలో ఉంది. ఇదే సమయంలో విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి 2032 నాటికి భారత దేశంలోని విద్యుత్ ఉత్పత్తి రంగానికి 33 లక్షల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అంచనా. ఇదే సమయంలో 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ) తాజాగా 2022-32 కాలానికి గాను ప్రతిష్టాత్మక ≫7

## కెసిఆర్ ల్యాండ్ క్రూజర్ కార్లపై ఇంటెలిజెన్స్ ఆరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్28:** గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త ల్యాండ్ క్రూజర్ కారులు కొని విజయవాడలో మాజీ సిఎం కెసిఆర్ దాచి పెట్టారని, మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదామనుకున్నారన్న విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెల్లడించడంతో చర్చనీయాంశంగా మారింది. ఒక్కో కారు విలువ రూ.మూడున్నర కోట్ల వరకు ఉంటుందని, దానికి బులెట్ ప్రూఫ్ తదితరమైన యాడ్ చేస్తే రూ.నాలుగు కోట్లు దాటుతుందని, మొత్తం వాటి విలువ 78 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఈ కార్ల వ్యవహారంపై ఆరాతీసింది. విజయవాడలోని గన్నవరంకు వెళ్లి త్రిహయని ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌లో ల్యాండ్‌క్రూజర్ కార్లకు బులెట్‌ప్రూఫ్,ఇతర యాడింగ్ పనులు సాగుతున్నట్లు తెలుసుకున్నారు. ఆ కార్లను ఎన్నికల ముందు హైదరాబాద్ నుంచి విమానంలో తరలించారని తెలుస్తోంది. ఇప్పటి వరకు 8 కార్లకు బుల్లెట్ ప్రూఫ్ వర్క్ జరిగిందని సమాచారం.



గురువారం చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను బహూకరిస్తున్న రాష్ట్ర బిజెపి నేతలు కిషన్‌రెడ్డి తదితరులు

# 10 ఎంపి సీట్లు టార్గెట్

≫ వస్తామని, తెలంగాణలో 64 లేదా 95 సీట్లు రావచ్చని జోస్యం చెప్పారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ సర్కార్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని కేంద్ర మంత్రి అమిత్‌షా ఆరోపణలు చేశారు. మాదిగ సమాజానికి న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ బిజెపినే అని స్పష్టం చేశారు. 25శాతానికి పైగా ఓట్లు 10కి పైగా ఎంపీ సీట్లే లక్ష్యంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ నాది అనేలా పనిచేయాలన్నారు. ముందుగా సమావేశంలో రాజకీయ తీర్మానాన్ని డికె అరుణ ప్రవేశపెట్టారు. వచ్చే ఎన్నికల్లో మోడీ విజయం చారిత్రక అవసరమనే తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశంలో అందరూ ఆమోదించారు. వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో సమన్వయంతో పని చేయాలని పార్టీ నేతలకు సూచించారు. ఈసారి రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ సీట్లు గెలిచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈసారి కూడా సిట్టింగ్ ఎంపీలకే అవకాశం కల్పిస్తామని,మిగిలిన చోట్ల సర్వేల ఆధారంగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాకుండా ఈసారి అభ్యర్థులను త్వరగా ప్రకటిస్తామని కేంద్ర మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు.

**సమయా భావం వల్ల ఎమ్మెల్యేలను కలువలేకపోయిన అమిత్‌షా**

పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా పార్టీ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తర్వాత పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమయాభావం వల్ల బిజెపి ఎమ్మెల్యేలను కలువ లేకపోయారు. కాగా, బిజెపిఎల్పీ నేతను ఎంచుకనే విషయంలో అధిష్ఠానం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇద్దరిలో ఒకరికి బిజెపి శాసనసభ పక్ష నేత బాధ్యత అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా కిషన్‌రెడ్డి కావడంతో బిజెపిఎల్పీ నేత పదవిని బీసీకి ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికల ప్రచారం సమయంలో ఈసారి బిజెపి అధికారంలోకి వస్తే బీసీని సిఎంచేస్తామని ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించారుకూడా. బిజెపి అధికారంలోకి రానందునఎల్పీ నేతనైనా బీసీనిఎంపిక చేయాలని అధిష్ఠానంభావిస్తున్నట్లు తెలుస్తోంది.

# నేడు మేడిగడ్డకు మంత్రుల బృందం

≫ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల జరిగిన లాభ, నష్టాలను బేరీజు వేయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం, కొత్త ఆయకట్టు, స్థిరీకరణ ఆయకట్టు వివరాలు, ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన విద్యుత్, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్ సమస్యలు, వాటి పరిష్కారాలు తదితర అంశాలపై సమీక్షి చేయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాలపై పవర్ పాయింట్ అనంతరం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సందర్శించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనకు సంబంధించి నిర్మాణ సంస్థలకు, సబ్ కాంట్రాక్టర్లలకు, ఈ నిర్మాణంలో సంబంధం ఉన్న వారికి అందరికి సమాచారం అందించి ఈ సమావేశంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఈఎన్‌సిని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.

# గ్యారంటీల సందడి

≫ విక్రమార్క ప్రారంభించారు. ఇబ్బందులు లేకుండా ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రాన్ని, సంపదను ప్రజలకు అంకితం చేస్తామని డిప్యూటీ సిఎం తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వం,దొరల ప్రభుత్వం కానేకాదు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం, ఇళ్లు లేనివారికి ఇళ్లు ఇవ్వాలని ఏర్పాటు చేసుకున్న కార్యక్రమమని తెలిపారు. చాలా ఏళ్లగా ఇళ్ల కోసం అప్లికేషన్లు వస్తున్నామన్నారు. అందుకోసం ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. జనవరి 6వ తేదీ వరకు అప్లికేషన్ తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. హైదరాబాద్ రాజేంద్ర నగర్ డివిజన్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి,ప్రజలంతా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో పేరుకుపోయిన ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. బంజారాహిల్స్‌లోని సిఎస్‌టీసీలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మీతో కలిసి ప్రారంభించారు. ఎలాంటి పైరవీలకు అవకాశం లేదన్న పొన్నం,ప్రజలకు సందేహాలుంటే అధికారులతో సమాచారం తీసుకోవాలన్నారు. సంగారెడ్డిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని మారుమూల ఆదివాసీ పల్లె జామినీలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తమ గ్రామానికి వచ్చిన ఆమెకు ఆదివాసీలు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు సంక్షేమం తప్పితే సంక్షోభం ఉండబోదని సీతక్క తెలిపారు.

**జిరాక్స్ దరఖాస్తులను స్వీకరించబోం: అధికారులు**

ఇదిలా ఉండగా పలు ప్రాంతాల్లో అభయహస్తం దరఖాస్తుల కొరత ఏర్పడింది. దీంతో ప్రజలు జిరాక్స్ సెంటర్లకు పరుగులు తీశారు. జిరాక్స్ తీసిన దరఖాస్తులను తాము స్వీకరించబోమని అధికారులు చెప్పడంతో ప్రజలు అయోమయంలో పడ్డారు. సమస్యను గుర్తించిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులను సంప్రదించి మరిన్ని దరఖాస్తులు తెప్పించి ప్రజలకు అందజేశారు.

# కెప్టెన్ విజయ్‌కాంత్ కన్నుమూత

≫ ఆయన్ను కుటుంబసభ్యులు చెన్నైలోని మియాట్ ఇంటర్నేషనల్ ఆసుపత్రిలోచేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఇటీవలే అనారోగ్యసమస్యలపై చికిత్స పొందిన విజయకాంత్‌కొన్ని రోజుల క్రితమే డిశ్చార్జి అయానయరు. మళ్లీ మరోసారి ఆసుపత్రికి చేరాల్సి వచ్చింది. కెప్టెన్ మృతిపట్ల ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, సినీప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. విజయకాంత్ గతంలో మధుమేహం ఇతరత్రా సమస్యలతో బాధపడానడరు. విజయకాంత్ 1952 ఆగస్టు25న మధురైలో జనినమంచారు. ఆయన అసలుపేరు నారాయణన్ విజయరాజ్ అళగర్‌స్వామి. చిత్రపరిశ్రమలోకి వచ్చినతర్వాత విజయకాంత్‌గా మారారు. తల్లితండ్రులు కెఎన్ అళగర్‌స్వామి, ఆండాల్ అజగర్‌స్వామి, విజయకాంత్‌కు భార్య ప్రేమలత, ఇద్దరుకుమారులు ఉన్నారు. వారిలో ఒకరైన షణ్ముఖ పాండియన్‌సగప్తం మధువీరన్‌చిత్రాల్లో నటించారు. 27వ ఏటనే చిత్రాల్లోకి వచ్చారు. ఇనిక్కుమ్ ఇలమై 1979లో ఆయన ప్రతినాయకుడి పాత్రలోనే పరిచయం అయ్యారు. 2015వరకూ నిర్విరామంగా మూడు షిఫ్టుల్లో పనిచేసేవారు. ఎస్ఎ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన దూరతు ఇడి ముళథక్కం, సత్తం ఒరు ఇరుత్తరైలతో విజయాలు అందుకున్నారు. ఆయన 150కిపైగా సినిమాల్లో కనిపించారు. ఆయన నటించిన చివరిచిత్రం 2015లో సగప్తం. తన సినిమాల్లో దేశభకినత సినిమాలైనా, గ్రామీణ చిత్రాలైనా ఒక సందేశం ఉంటుంది. తన నిర్మాతలు ఆర్థిక సమస్యల్లో ఉన్నట్లు తెలిస్తే పారితోషికం లేకుండానే నటించేవారట. ఆయన సినిమాలు తెలుగు, హిందీలో డబ్ అయి అక్కడ మంచి విజయాలు సాధించాయి. శివప్పు మల్లి, ఎర్రమల్లెలు రీమేక్‌చేసారు. జదిక్కొరునీధి తదితర చైతన్యభరితమైన సినిమాల్లో నటించారు.

# ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

≫ ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 28 నుంచి .. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 29 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులందరికీ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు నిర్వహిస్తారు. ప్రాక్టికల్ పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను రెండో శనివారం, ఆదివారం సైతం నిర్వహించనున్నట్లున ప్రకటించారు. ఈ ఏడాది మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 16న నిర్వహించనున్నారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను ఫిబ్రవరి 17న.. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను ఫిబ్రవరి 19న నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తారు.

| మొదటి సంవత్సరం పరీక్షల షెడ్యూల్.. | |
|---|---|
| ఫిబ్రవరి 28 | సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 |
| మార్చి 01 | ఇంగ్లీష్ పేపర్-1 |
| మార్చి 04 | గణితం పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, పొలిటికల్‌సైన్స్ పేపర్-1 |
| మార్చి 06 | గణితం పేపర్-1బి, జువాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1 |
| మార్చి 11 | భౌతిక శాస్త్రం పేపర్-1, ఎకనామిక్స్ పేపర్-1 |
| మార్చి 13 | రసాయనశాస్త్రం పేపర్-1, కామర్స్ పేపర్-1 |
| మార్చి 15 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, బ్రిడ్జికోర్సు గణితం పేపర్-1(బైపీసీ విద్యార్థులకు) |
| మార్చి 18 | మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, జియోగ్రఫీ పేపర్-1 |
| ద్వితీయ సంవత్సరం సంవత్సరం పరీక్షల షెడ్యూల్.. | |
| ఫిబ్రవరి 29 | సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 |
| మార్చి 02 | ఇంగ్లీష్ పేపర్-2 |
| మార్చి 05 | గణితం పేపర్-2ఏ, బోటనీ పేపర్-2, పొలిటికల్‌సైన్స్ పేపర్-2 |
| మార్చి 07 | గణితం పేపర్-2బి, జువాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2 |
| మార్చి 12 | భౌతిక శాస్త్రం పేపర్-2, ఎకనామిక్స్ పేపర్-2 |
| మార్చి 14 | రసాయనశాస్త్రం పేపర్-2, కామర్స్ పేపర్-2 |
| మార్చి 16 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, బ్రిడ్జికోర్సు గణితం పేపర్-2(బైపీసీ విద్యార్థులకు) |
| మార్చి 19 | మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2, జియోగ్రఫీ పేపర్-2 |



కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం న్యూఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో సీనియర్ నేతలు ఖర్గే, రాహుల్, ప్రియాంక తదితరులు

# దేశమంతా కులగణనకు రెడీ

≫ పోరాటం కాదని, సామాన్య మానవునికి అధికారం అప్పగించడమే కాంగ్రెస్ లక్ష్య మని అన్నారు. బిజెపిప్రభుత్వం లక్షలాదిమందిని మళ్లీ పేదరి కంలోనికి నెట్టివేసిందని, మనకు రెండు భారత దేశాలు అవసరం లేదని, ఒకే ఒక్క భారతావని అవసరమని, ఇండియా కూ టమి అధికారంలోకి రాగానే యువతకు ఉపాధికల్పన పెంచు తామని, అధికారంలోకి రాగానే తమ కూటమి ప్రభుత్వం కులసర్వే చేస్తుందన్నారు. మోడీప్రభుత్వంలో గత పదేళ్లలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చారని, నిరుద్యోగిత ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి పెరిగిందని రాహుల్ ఆరోపించారు. ఒబీసీలు, దళితులు, గిరిజనులకు అనేక విభాగాల్లోప్రాతినిధ్యమే లేదని గాంధీ ధ్వజమెత్తారు. అంతకుముందు మోడీ స్వయంగా తాను ఒబిసినని చెప్పుకున్నారని, తానుకులసర్వే చేయాలన్న డిమాం డ్‌పై మాత్రం ఆయన మౌనంగా ఉన్నారన్నారు. దేశంలో నిరు పేద కులం ఒక్కటేనని, తాను ఒబిసినని చెప్పినమోడీ కుల సర్వేకు ఎందుకు ముందుకురారని ప్రశ్నించారు. బిజెపి హైకమాండ్‌నుంచి ఆదేశాలు వస్తాయని, కాంగ్రెస్ పార్టీలో అయితే సామాన్య కార్యకర్తసైతం ప్రశ్నించగలుగుతారని అన్నారు. సామాన్యమానవుని చేతిలోనే అధికారం ఉండాలని, బ్రిటిష్ పాలనకు, రాచరిక వ్యవస్థలపై సామాన్యుని పోరా టం ఇప్పటికీ కొనసాగుతూనే ఉందన్నారు. అన్ని ప్రజాస్వామ్య బద్ధ సంస్థలను బిజెపి విచ్ఛిన్నంచేస్తోందనిఆరోపించిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నాగ్‌పూర్‌నుంచే మహాత్మాగాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్‌లు స్వాతంత్ర్య పోరాటంలో విస్తృత కృషిచేసారన్నారు.

# 'భారత్ న్యాయ యాత్ర'తో మోడీ ఇంజిన్ ఆగాల్సిందే

≫ మహారాష్ట్రలో జరగబోయే ఎన్నికల్లో కూడా అధికారంలోకి వచ్చి తీరుతామని రాహుల్ గాంధీ మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు భారత్ న్యాయ యాత్ర చేయనున్నారు దీనితో ప్రధాని నరేంద్ర మోడీ ఇంజన్ ఆగిపోవడం తప్పదు" అని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి జోస్యం చెప్పారు.గురువారం నాగపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి మెడిసిన్‌కు ఒక ఎక్స్‌పైరీడేట్ ఉంటుంది. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి మెడిసిన్‌కు ఎక్స్‌పయిరీ డేట్ అయిపోయిందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో నరేంద్రమోడి మెడిసిన్ ఈ దేశంలో పనిచేయదని తెలంగాణ ముఖ్యమంత్రి అన్నారు. నరేంద్రమోడీ ఎప్పుడూ చప్పన్‌ఇంచ్ చాతీ అని చెప్పుకుంటారు,కానీ ఆయన నాయకత్వం వహించే లోక్‌సభలో ఒక సామాన్యుడు ప్రవేశించి హంగామా చేస్తే ఏమీ చేయలేకపోయారని అపహాస్యం చేశారు. మోడీ జీ ఒక సామన్యవ్యక్తిని పార్లమెంటులోకి రావడానికి ఆపలేకపోయారు. రేపు ఎర్రకోటలో పై కాంగ్రెస్ జెండా ఎగురవేయకుండా ఆపడం మోడి తరంకాదని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఆదాని ప్రధాని తప్ప మరేంకాదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ ఒక్కసారి లోక్‌సభలో ప్రవేశించగానే ఆదాని ఇంజన్ ఆగిపోయింది రిపేర్ కోసం షెడ్‌కు పోయిందని రేవంత్ ఎద్దేవా చేశారు.

**రేవంత్‌కు నాగపూర్‌లో ఘనస్వాగతం**

"హాయ్ తయ్యార్ హై" అంటూ పార్లమెంట్ ఎన్నికల ముందు 139వ కాంగ్రెస్ ఆవిర్భాదినోత్సవం కాషాయనగరం నాగపూర్‌లో సమరోత్సాహంతో చేసిన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవడానికి వెళ్ళగా అక్కడ ఆయనకు ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు నాయకులు స్వాగతంపలికారు. ఆయన వెంట ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు వున్నారు. రేవంత్‌రెడ్డి తిరిగి సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు.తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ కూడా నాగపూర్ సభకు హాజరైనారు. ఆమెను తెలంగాణకు చెందిన నాయకులు కలిసి అభినందించారు.పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు కూడా మర్యాదపూర్వకంగా ఆమెను కలిసారు.కాంగ్రెస్ సభలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపి మల్లురవి, టపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, రేఖానాయక్, భూపతిరెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి తదిరులుపాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ ఉ.8.00, పుష్యమి రా.2.20,
వ.మ.12.16-1.59, పూర్వాషాఢ కార్తె
దు.ఉ.10.17-11.02, 2) మ.2.44-3.28
శుభసమయం ఉ.6.40-7.30,
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఎక్కువగా ఊహాలోకాలలో విహరిస్తారు. బ్యాంక్ ఋణాలు మంజూరు అవుతాయి.

**వృషభం :** దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు.

**మిథునం :** ఓపిక, ఓర్పు నేడు ఎంతగానో అవసరం. తెలియని అసంతృప్తి చోటు చేసుకుంటుంది.

**కర్కాటకం :** ప్రతిష్ఠాత్మకమైనటువంటి కార్యాలయాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

**సింహం :** వివాహాది శుభకార్య వ్యవహారాలు ముందంజలో ఉంటాయి. స్వల్ప ధనలాభ సూచన

**కన్య :** వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు అవసరం. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం.

**తుల :** చిన్న చిన్న సమస్యలు చెప్పుకోదగిన ప్రభావాన్ని మీ పైన చూపవు. వస్త్రాల కొనుగోలు.

**వృశ్చికం :** నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి కావలసిన వనరులు సమకూరుతాయి.

**ధనుస్సు :** అనివార్య కారణాల దృష్ట్యా ఒకరికిచ్చిన మాటను నిలుపుకోలేక పోతారు.

**మకరం :** లాభిస్తాయి అనుకున్న అంశాలపైనే దృష్టిని సారిస్తారు. హుందాగా వ్యవహరిస్తారు.

**కుంభం :** ధనమే జీవితం! జీవితమే ధనమన్న విధంగా మీ ప్రవర్తన ఉంటుంది. ప్రశాంతత లోపిస్తుంది

**మీనం :** చెవి,ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. ధనలాభంయ

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జాతీయ స్థాయి పోస్టివ్వండి

≫ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ ఎపి నేతల అభిప్రాయాలు తీసుకున్న విషయం తెలిసిందే. షర్మిల చేరికవల్ల పార్టీకి ఒనగూరే ప్రయోజనాలపై కూడా ఆరా తీశారు. షర్మిల పార్టీలో చేరటం వల్ల రాష్ట్రంలో పార్టీ బలపడుతుందని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్కం ఠాగూర్, సిడబ్ల్యుసి సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి, ఎపిసిసి సారథి గిడుగు రుద్రరాజు,సీనియర్ నేత పల్లంరాజు, ఎపిసిసి నేతలు కొప్పుల రాజు, జేడీ శీలంతో సహ మరికొందరు నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న అనంతరం సాయంత్రం షర్మిలతో వేణుగోపాల్ ఫోన్‌లో మాట్లాడారు. ఎపిసిసి చీఫ్ బాధ్యతలు స్వీకరించాలని కోరినట్లు తెలిసింది. అయితే, షర్మిల సున్నితంగా తిరస్కరించారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడమే గాక, తనకు జాతీయ స్థాయిలో ఎఐసిసి కార్యదర్శి లేదా ఇతర బాధ్యతలు అప్పగించాలని కోరారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి కాంగ్రెస్ ఎంత ప్రేమో తనకు తెలుసునని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని తపించారని, దురదృష్టవశాత్తు ఈ లోకం విడిచివెళ్లారని, ఆయన లక్ష్యం మేరకు తాను పార్టీ కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ఖర్గే దృష్టికి తీసుకువెళతానని వేణుగోపాల్ ఫోన్ సంభాషణను ముగించారు.

# 7.46 లక్షల దరఖాస్తులు

≫ కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రశీదు పొందాలని పేర్కొన్నారు. రేషన్‌కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలని అనే నిబంధన లేదని, ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చునని, వదంతులు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని, అందజేసే ప్రతి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు రశీదు,దరఖాస్తు నెంబర్‌భద్ర పరచుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి తీసుకున్నా దరఖాస్తులను అధికారులు జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులకు సూచించారు.

# వణికించే చలి

≫ హైదరాబాద్‌తో పాటు, మధ్య తెలంగాణలో కొంత చలి తీవ్రత పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో తెలంగాణ వాయువ్య దిశలో కొంత వేడి ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకూ పట్టణాలు, పల్లెల్లో రోడ్లన్నీ దట్టంగా పొగ మంచు కురుస్తుందని తెలిపారు. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో సగటున కనిష్టంగా 13.2 డిగ్రీలు కాగా, గరిష్టంగా 32.3 డిగ్రీలు, భద్రాచలంలో 19 డిగ్రీల నుండి 29.6 డిగ్రీలు, హకీంపేట్‌లో 15.6 డిగ్రీల నుండి 28.7 డిగ్రీలు, దుండిగల్‌లో 15.1 డిగ్రీల నుండి 29.8 డిగ్రీలు, హన్మకొండలో 17.5 డిగ్రీల నుండి 30 డిగ్రీలు, హైదరాబాద్‌లో 16.9 డిగ్రీల నుండి 29.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:28/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 788927
2nd Prize Rs.7000/- 34370
3rd Prize Rs.3500/-
04370 09887 13688 21158 30872
34615 35465 83059 97476 97602
4th Prize Rs.200/-
1335 2063 4706 5190 6731 7335 7563
7933 8483 9463
5th Prize Rs.100/-
0799 1018 2522 3863 4656 4731 6120
6143 7205 7663
6th Prize Rs.50/-
0064 1312 3070 4597 6014 8029 9138
0128 1388 3264 4785 6386 8065 9182
0182 1414 3434 4861 6481 8110 9337
0206 1522 3541 4950 6617 8111 9481
0410 1615 3543 4951 6724 8241 9655
0431 1893 3550 4961 6841 8266 9689
0531 2007 3592 5246 6872 8282 9697
0609 2036 3706 5325 7100 8436 9737
0659 2080 3749 5433 7330 8609 9824
0942 2102 3966 5565 7362 8887 9960
1026 2260 3986 5624 7377 8947
1060 2324 4110 5641 7428 9093
1126 2562 4118 5706 7488 9096
1193 2783 4311 5916 7496 9122
1208 2982 4560 5970 7852 9134

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 588401
2nd Prize Rs.7000/- 57875
3rd Prize Rs.3500/-
05546 07151 14782 37425 38037
48402 74961 86576 93166 93884
4th Prize Rs.200/-
1267 1980 4515 4880 4990 6764 7273
8298 8360 8375
5th Prize Rs.100/-
2233 2660 3840 4895 5013 5144 6899
7477 8330 9885
6th Prize Rs.50/-
0098 1556 2370 3858 5853 7256 8841
0116 1695 2371 4074 5876 7264 8931
0194 1718 2425 4102 6030 7375 9034
0271 1745 2461 4215 6073 7879 9083
0321 1792 2713 4581 6170 7894 9314
0441 1848 2757 4608 6332 8021 9317
0518 1852 2760 4624 6493 8034 9397
0714 1869 2787 4714 6495 8191 9430
0731 1901 2963 4746 6535 8263 9774
0811 2059 3000 4793 6692 8289 9992
0966 2094 3344 4874 6974 8582
1039 2321 3489 4953 7190 8585
1041 2361 3564 5451 7209 8687
1058 2362 3601 5493 7230 8688
1300 2364 3728 5752 7248 8808

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:28/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 263597
2nd Prize Rs.7000/- 64548
3rd Prize Rs.3500/-
14881 15874 21625 23279 32039
45342 46546 47928 64706 95886
4th Prize Rs.200/-
0609 1987 3522 4401 4404 4874 4961
5355 7400 8918
5th Prize Rs.100/-
0333 0604 3097 3098 3228 4178 4515
5186 6414 7135
6th Prize Rs.50/-
0018 1541 3704 5039 6814 8390 9359
0036 1657 3757 5111 7055 8392 9469
0042 1863 3871 5147 7204 8477 9473
0420 1884 3964 5199 7303 8587 9513
0483 1996 4006 5206 7310 8601 9603
0491 2144 4210 5327 7320 8693 9635
0558 2222 4377 5471 7328 8729 9639
0643 2398 4390 5497 7412 8774 9753
0786 2645 4462 5727 7702 8934 9776
0874 2788 4677 6064 7897 9056 9945
0928 2857 4694 6094 8029 9089
1062 3157 4859 6320 8056 9244
1174 3204 4873 6461 8064 9259
1513 3291 5010 6521 8164 9298
1516 3306 5031 6573 8379 9352

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 154863
2nd Prize Rs.7000/- 37405
3rd Prize Rs.3500/-
01336 05992 07782 18492 20327
47867 48113 81760 89898 93828
4th Prize Rs.200/-
0146 0991 1518 2820 4455 6444 6541
6727 9438 9959
5th Prize Rs.100/-
1024 1557 1888 2879 4385 4878 7489
8168 8351 8678
6th Prize Rs.50/-
0059 2184 3320 4461 6038 7561 9587
0131 2207 3334 4500 6192 7645 9601
0317 2329 3336 4838 6196 7769 9608
0395 2412 3406 4930 6275 7784 9635
0581 2413 3500 4971 6320 7831 9748
1138 2428 3658 5187 6339 7876 9779
1262 2532 3691 5286 6373 7928 9895
1499 2573 3726 5341 6418 8440 9900
1560 2866 3744 5387 6456 8524 9957
1610 2974 3838 5409 6904 8784 9999
1674 3034 3849 5512 7143 8961
1755 3039 4013 5564 7236 8986
1974 3040 4026 5811 7377 9173
2089 3146 4202 5870 7389 9314
2123 3318 4389 6019 7463 9573

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:28/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 495164
2nd Prize Rs.7000/- 31128
3rd Prize Rs.3500/-
10116 18918 36769 41339 45779
56595 62375 83975 96221 99968
4th Prize Rs.200/-
0646 0949 0973 3903 5094 5606 6687
6812 7723 7986
5th Prize Rs.100/-
0751 0913 0967 0988 1835 2218 4163
6881 7016 8221
6th Prize Rs.50/-
0234 1470 3538 4456 6234 7642 9558
0311 1533 3628 4518 6296 7991 9581
0346 1539 3701 4546 6385 8095 9596
0387 1814 3735 4550 6468 8159 9699
0494 1832 3804 4809 6482 8419 9733
0612 2168 3822 4941 6594 8475 9837
0668 2311 3922 4955 7034 8590 9893
0769 2732 3931 5057 7037 8639 9898
0780 2847 4069 5310 7176 8858 9903
0786 2877 4137 5332 7200 8873 9957
0819 2913 4168 5459 7214 8906
1005 3004 4199 5483 7495 8984
1218 3102 4309 5579 7505 9260
1356 3236 4312 5673 7527 9323
1460 3322 4332 5815 7535 9518

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 672871
2nd Prize Rs.7000/- 27558
3rd Prize Rs.3500/-
04705 10078 18445 24853 26941
29030 67408 73083 83496 89807
4th Prize Rs.200/-
2241 3801 4840 5868 6402 6879 7414
7687 9130 9900
5th Prize Rs.100/-
0026 3977 4000 4288 5142 5745 5856
7061 7742 8793
6th Prize Rs.50/-
0095 1140 3167 4492 6483 7860 9041
0161 1207 3173 4697 6567 7884 9100
0180 1440 3403 4734 6683 7992 9161
0192 1620 3442 4743 6885 8014 9223
0318 1702 3517 4770 6946 8029 9233
0360 1789 3632 4785 6978 8035 9251
0366 1795 3748 4907 7047 8227 9316
0367 1924 3813 5160 7144 8462 9457
0429 1988 3867 5598 7575 8506 9611
0621 2010 3978 5725 7593 8565 9676
0648 2308 4252 5835 7602 8608
0757 2316 4257 5919 7612 8752
0794 2719 4295 6000 7685 8857
0814 2941 4361 6248 7707 8871
1102 2992 4395 6255 7780 9025

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:28/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 332324
2nd Prize Rs.7000/- 75216
3rd Prize Rs.3500/-
03289 14700 22165 31397 33232
35345 41507 47494 62452 75049
4th Prize Rs.200/-
1324 1361 3500 5141 6892 6968 7547
7653 8197 8712
5th Prize Rs.100/-
0699 1344 1881 2067 2770 4832 5381
7090 7905 9258
6th Prize Rs.50/-
0119 1742 2870 4457 5754 7562 9057
0641 1786 2872 4598 5787 7652 9273
0778 1794 2930 4697 5803 7818 9276
0878 1822 3148 4780 5902 7823 9386
0943 1824 3151 4913 6170 7834 9583
1035 1872 3474 4987 6296 7994 9714
1042 1948 3514 5078 6434 8250 9724
1167 1981 3523 5155 6495 8272 9751
1358 1993 3826 5194 6545 8314 9825
1374 2044 3941 5274 6592 8324 9989
1417 2448 4086 5292 6652 8407
1477 2628 4286 5296 6745 8538
1491 2642 4307 5306 6881 8539
1701 2837 4376 5498 7208 8717
1709 2863 4404 5531 7506 9037

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 859642
2nd Prize Rs.7000/- 05542
3rd Prize Rs.3500/-
11470 12254 13606 21885 42794
46552 66976 73953 79723 95247
4th Prize Rs.200/-
0095 2194 2250 3421 5263 5998 7282
7313 8579 8861
5th Prize Rs.100/-
0040 1590 2539 4219 6269 6431 7527
8389 8517 9980
6th Prize Rs.50/-
0012 1219 2640 3888 5126 7122 9089
0025 1224 2655 3966 5281 7407 9254
0224 1372 2804 3994 5379 7758 9267
0325 1409 2818 4174 5496 7849 9306
0369 1446 2896 4204 5543 8358 9396
0462 1520 2947 4311 5770 8359 9479
0698 1568 3115 4320 5804 8453 9495
0920 1606 3176 4460 6145 8456 9688
0928 1607 3301 4475 6416 8471 9692
0943 1792 3336 4734 6451 8595 9841
0944 1839 3486 4817 6477 8692
0995 1847 3506 4966 6659 8758
1074 2234 3594 4983 6704 8862
1075 2376 3626 5037 7046 8936
1124 2607 3787 5112 7105 8942

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:28/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 723826
2nd Prize Rs.7000/- 85102
3rd Prize Rs.3500/-
04456 19322 31606 43776 57686
66756 76515 77351 93159 97253
4th Prize Rs.200/-
1895 2729 4407 5124 5794 6370 6665
6729 7622 7734
5th Prize Rs.100/-
0658 0788 1054 3116 4774 6298 6694
7337 7448 8264
6th Prize Rs.50/-
0072 1293 3140 4638 6404 8741 9609
0200 1421 3194 4665 6425 8774 9621
0223 1435 3290 4945 6454 8853 9723
0373 1527 3513 4997 6551 8931 9725
0382 1629 3556 5315 6752 9011 9751
0514 1880 3616 5334 7194 9043 9802
0602 1963 3631 5594 7370 9108 9805
0688 2106 3641 5745 7403 9124 9806
0807 2306 3681 6025 7640 9180 9885
1024 2561 3754 6027 7817 9188 9936
1045 2609 4368 6072 8023 9197
1081 2797 4422 6129 8035 9272
1125 2853 4424 6292 8281 9302
1194 3010 4441 6316 8416 9354
1260 3099 4593 6381 8537 9437

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 358544
2nd Prize Rs.7000/- 34416
3rd Prize Rs.3500/-
02436 17357 17388 23065 62760
63515 86528 94707 96989 99621
4th Prize Rs.200/-
1035 1093 1350 1409 2245 2441 2911
3030 6152 8683
5th Prize Rs.100/-
0389 0784 2789 4541 4606 5961 6791
7143 7621 9480
6th Prize Rs.50/-
0038 1305 3195 4970 6060 7652 9446
0084 1319 3228 5014 6116 7659 9448
0215 1360 3343 5190 6402 7843 9449
0251 1625 3427 5274 6494 7858 9479
0340 1856 3520 5539 6500 7883 9664
0406 2247 3555 5561 6593 8234 9680
0472 2255 3747 5638 6813 8386 9725
0804 2308 3981 5651 6842 8396 9970
0806 2462 4190 5672 7005 8443 9980
0867 2535 4294 5739 7057 8508 9998
0973 2645 4504 5748 7227 8632
1030 2688 4595 5802 7250 8689
1067 2830 4602 5942 7382 8763
1100 2853 4608 6018 7479 9064
1181 3163 4902 6025 7532 9315

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:28/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 351433
2nd Prize Rs.7000/- 84445
3rd Prize Rs.3500/-
16530 27253 27951 49377 49751
62456 73258 73908 84817 95421
4th Prize Rs.200/-
1830 1907 2473 2513 2872 3656 4818
6333 7611 9989
5th Prize Rs.100/-
0974 3094 3680 4538 5249 5614 6188
8236 8707 9251
6th Prize Rs.50/-
0047 1093 2585 4064 5814 7603 9344
0089 1145 2794 4128 5958 7638 9429
0177 1148 2844 4158 6216 7702 9582
0202 1256 2846 4231 6323 7760 9584
0367 1258 2987 4249 6376 7983 9596
0376 1555 3200 4272 6447 8030 9694
0389 1572 3276 4396 6518 8032 9772
0508 1605 3422 4429 6557 8160 9781
0609 1671 3598 4848 6858 8206 9786
0626 1700 3642 4898 6939 8383 9787
0754 1916 3652 4970 7074 8802
0902 2090 3662 5014 7079 8814
1011 2216 3723 5354 7289 8823
1014 2447 3797 5779 7542 8857
1035 2467 3848 5807 7550 9038

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 761179
2nd Prize Rs.7000/- 72383
3rd Prize Rs.3500/-
15523 26235 37617 48345 59718
61329 72275 72879 83982 94358
4th Prize Rs.200/-
0449 0925 1230 1752 3684 5008 5836
7537 8676 9657
5th Prize Rs.100/-
0752 2311 3840 3986 4964 5875 6357
6621 8929 9522
6th Prize Rs.50/-
0059 1899 3448 4794 6017 7615 8965
0152 1918 3475 4809 6144 7657 9119
0294 2284 3490 5004 6234 7824 9174
0549 2398 3552 5073 6242 7884 9253
0722 2520 3577 5128 6307 8081 9332
0732 2618 3617 5179 6513 8101 9413
0781 2637 3695 5451 6632 8160 9543
0975 2668 3933 5464 6734 8342 9565
0978 2953 3947 5501 6752 8349 9816
1026 3028 3999 5584 6756 8424 9986
1063 3092 4052 5628 7043 8548
1166 3179 4055 5811 7232 8653
1530 3193 4247 5902 7372 8830
1585 3324 4540 5905 7417 8837
1891 3345 4590 5927 7544 8892

వచ్చే యేడాది ఫిబ్రవరిలో

# హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన ఫార్ములా ఇ-రేసింగ్ రద్దు

## రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాని సానుకూల స్పందన

## ఈవెంట్ రద్దుకు నిర్వాహకుల నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలోని హైదరాబాద్‌లో వచ్చే ఏడాది జరగాల్సిన ఫార్ములా ఇ రేస్ రద్దయినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న నిర్వహించాల్సిన ఈ ఈవెంట్‌ను రద్దు చేయాలని నిర్వాహకులు ఫార్ములా ఇ సంస్థ ఈ ప్రిక్స్ నిర్ణయించింది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ వేదికగా ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించింది. గతంలో ఫార్ములా ఇ రేసు నిర్వహించడంపై తెలంగాణ ప్రభుత్వం, గ్రీన్ కో మధ్య నాలుగేళ్లకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా హుస్సేన్‌సాగర తీరంలో రేసింగ్ కార్లు దూసుకుపోయాయి. మన దేశంలో తొలిసారిగా అంతర్జాతీయ ఫార్ములా ఈ రేసింగ్‌ను చూసేందుకు పలువురు క్రీడా, సినీ, వ్యాపార ప్రముఖులు హైదరాబాద్ నగరానికి క్యూ కట్టారు. 2024 ఫిబ్రవరిలోనూ ఫార్ములా ఇ రేసింగ్ పోటీలను మరోసారి హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు ప్లాన్ చేశారు. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న షెడ్యూల్ చేసిన రేసింగ్ నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఫార్ములా ఈ సీనియర్ ఎగ్జిక్యూటివ్ బృందం ఈనెల ప్రారంభంలో తెలంగాణలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వంతో సమావేశమై చర్చలు జరిపింది. ఈ ఈవెంట్ నిర్వహణపై ప్రభుత్వ సహాయాన్ని కోరింది. నిర్వాహకులు కాంట్రాక్టుకు సంబంధించిన అంశాలను వారికి చెప్పగా ఎలాంటి స్పందన రాలేదని తెలిసింది. ఈ భారీ ఈవెంట్‌కు మరికొన్ని వారాల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో... ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాలేదు. దీంతో తాజాగా ఫార్ములా ఈ రేస్ రద్దు చేస్తున్నట్లు ఫార్ములా ఈ ప్రతినిధులు అధికారికంగా ధృవీకరించారు.



గురువారం కొంగరకలాన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

## అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిపై విషప్రచారం చేసిన కాంగ్రెస్

## పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపిపై విష ప్రచారం చేసిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం కొంగరకలాన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వందల కోట్లు వెచ్చించి బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని దుష్ప్రచారం చేసిందన్నారు. నప్రలోభాల మధ్య కూడా ఉత్తర తెలంగాణలో బిజెపి ఓట్లు సాధించిందన్నారు. ఏడు సీట్లు గెలిచిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మోడికి ఓటు వేస్తామని ప్రజలు చెప్పారన్నారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ఇంకా రాలేదు, ఇప్పుడు బిజెపికి 27శాతం ఓట్లు వస్తాయని సర్వేలు సంస్థలు చెబుతున్నాయన్నారు. తెలంగాణలో 17 స్థానాల్లో బిజెపి పోటీ పడుతుందన్నారు. సత్తా చాటుతోందన్నారు.

పార్టీ అధిష్టానం ఎక్కడ నుంచి పోటీచేయమంటే అక్కడ నుంచి పోటీ చేస్తానని ఆయన వెల్లడించారు. మోడిని ఆశీర్వదించాలని తెలంగాణ ప్రజల కోరుతున్నానన్నారు. బిజెపిపై కాంగ్రెస్ ఎంత విషయ ప్రచారం చేసినప్పటికీ ఉత్తర తెలంగాణ ప్రజానీయం మా పార్టీకి అండగా నిలిచారన్నారు. 2024ఏప్రిల్‌లో జరిగే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తామన్నారు. ప్రజలు స్వచ్ఛదంగా చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు మా నాయకుడు అని చెప్పుకునే నేత నరేంద్రమోడి అని అన్నారు. వందేళ్ల ఏళ్లుగా ఎదురు చూస్తున్న అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తికావోబుతందన్నారు.

దేశంలో ఎక్కడ ఏర్పాటు ఉద్యమాలు లేవన్నారు. బలుచిస్తాన్ కూడా భారత్‌లో కలవాలని కోరుకుంటుందన్నారు. అంతేకాకుండా ప్రపంచంలోనే ఐరెన్ మ్యాన్ అని మోడి పేరు తెచ్చుకునా్రన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ మోడి గెలుపు ఖాయమన్నారు. ఒక్కస్కాం లేకుండా పదేళ్ల పాలన సాగించిన ఘనత మోడి ప్రభుత్వానిదన్నారు. తెలంగాణ ప్రజలు సంపూర్ణంగా బిజెపికి అండగా నిలవాలని, 17 సీట్లు గెలవాలని అమిత్ షా దిశానిర్దేశం చేశారన్నారు.

# హైకోర్టును మార్చవద్దని

## నేడు న్యాయవాదుల ధర్నా

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** హైకోర్టును ఇప్పుడున్న క్యాంపస్ నుంచి రాజేంద్రనగర్‌కు మార్చాలన్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతూ న్యాయవాదులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. శుక్రవారం హైకోర్టు గేట్ నంబర్ 4 వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేయాలని నిర్ణయించారు. గతంలో హైకోర్టు బార్ అసోసియేషన్ కోర్టును రాజేంద్రనగర్‌కు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేసిందని న్యాయవాది మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో లాయర్లు పాల్గొనాలని ఆయన కోరారు.

# ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడం లేదు



**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పు ఉంటుంది!**

**పార్టీ నుంచి జంప్‌కు సిద్ధంగా ఉన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

**కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కిగౌడ్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తాను ఎంపి టికెట్ రేసులో లేనని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కిగౌడ్ స్పష్టం చేశారు. గురువారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. నిజామాబాద్ ఎంపిగా జీవన్‌రెడ్డి పోటీచేసే అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 15 లోకసభ సీట్లలో గెలుపే లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. ఎల్‌బినగర్‌లో తనను సొంత పార్టీ నేతలు ఓడగొట్టారన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ జంప్ కావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అక్రమాస్తులను కాపాడుకోవడం కోసం ఏ పార్టీలోకైనా జంప్ అవుతారన్నారు. ఎన్నికల నాటికి ఎల్‌బినగర్‌లో 30వేల నకిలీ ఓట్లు వచ్చి చేరాయన్నారు. గ్రేటర్‌లో ముస్లిం ఓట్లు, సెటిలర్ల ఓట్లు బిఆర్ఎస్‌కు పడ్డాయన్నారు. మంత్రి వర్గ విస్తరణ విషయంలో హైకమాండ్ జోక్యం చేసుకోబోదని, సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయమే ఫైనల్ అన్నారు. పిసిసి చీఫ్ రేసులో రెడ్డి లీడర్లే ఉన్నారని, బిసిలకు ఆ పదవి ఇస్తారనే ఊహామాత్రమే అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పు ఉంటుందని, కిషన్‌రెడ్డి మారు స్తారని మధుయాష్కిగౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయాన్ని తనకు ఓ కేంద్రమంత్రి స్వయంగా చెప్పారన్నారు. కిషన్‌రెడ్డి ఉదయం లేవ గానే జై అసద్ భాయ్ అంటున్నారని వ్యాఖ్యానించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్లు రద్దు

## మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 28 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న మూడవ రైలు మార్గానికి సంబంధించిన సాంకేతిక పనుల కారణంగా రైళ్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ ఖాజీపేట-బల్హార్షా సెక్షన్‌లోని హసన్ పర్తి రోడ్-ఉప్పల్ స్టేషన్ మ ధ్య యుద్ద ప్రాతిపదికన మూడవ రైలు మార్గం ప్రీ-నాన్ ఇంటర్లాకింగ్/నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున ఈ నెల 30, జనవరి 06 తేదీల్లో గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12591 ఎక్స్‌ప్రెస్‌ను బయల్దేరే గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు.

అలాగే జనవరి 01, 08 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి గోరఖ్‌పూర్ బయల్దేరే నెంబర్ 12592 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 31, జనవరి 07 తేదీల్లో కోయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12647 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 12648 కొంగు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, జనవరి 04, 11 తేదీల్లో పాట్నా నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22353 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 07, 14 తేదీల్లో బెంగుళూరు నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22354 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 01, 08 తేదీల్లో గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22533 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 22534 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు.

జనవరి 01, 08 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి లక్నోకు బయల్దేరే నెంబర్ 22683 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 04, 11 తేదీల్లో లక్నో నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22684 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 09, 12, తేదీల్లో యశ్వంతపూర్ నుంచి కోర్బాకు బయల్దేరే నెంబర్ 12251 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 11, 14 తేదీల్లో కోర్బా నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12252 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 01, 08 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 06509 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 06510 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 07, 14 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 03242 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03245ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 05, 12 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 03246 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 04, 11 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03247 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 06, 13 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్03248 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 31, జనవరి 01, 07, 08 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03251 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 02, 03, 09, 10 తేదీల్లో బెంగుళూరు ను ంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03252 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు :** జనవరి 01, 03, 05, 06, 07, 08, 10, 12 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 01, 02, 04, 06, 07, 08, 09, 11 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు, వాడి, దోన్లు, మన్మాడ్; ఇటార్సిల మీదుగా మళ్లించారు.

అలాగే జనవరి 06న, యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ సరాయి రోహిల్లాకు బయల్దేరే నెంబర్ 12213, జనవరి 08న, ఢిల్లీ సరాయి రోహిల్లా నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12214 ఎసి దురంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లను సికింద్రాబాద్, నిజామాబాద్, పెద్దపల్లిలో మీదుగా మళ్లించారు. జనవరి 09, 12 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22692 రాజధాని ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయముకంటే రెండున్నర గంటలు ఆలస్యంగా బయల్దేరుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**ధర్మపురి, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వ పక్షాన నెరవేరుస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, తను ముఖ్యమంత్రిని కాదని ప్రజా సేవకుడినని చెప్పడం అనేది ఎంతో ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ప్రజల సమస్యల్ని తీర్చడం కోసమే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రజలందరూ అభయ హస్తం గ్యారంటీల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని, మున్సిపల్ పరిధిలోని వార్డుల వారీగా ధరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ధరఖాస్తులు అందించే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

దరఖాస్తు ఫారాలు సైతం ఉచితంగా అందించడం జరుగుతుందని, ఏ పథకం కోసమైన ఒకటే ధరఖాస్తు ఫారం ఉంటుందని, ఫారంలో తమకు అవసరమైన పథకం గురించి వివరాలు పొందుపరచాలని సూచించారు. ధరఖాస్తు ఫారాలు నింపడం రానివారికి ధరఖాస్తు స్వీకరించే కేంద్రాల్లో సిబ్బంది సహకరిస్తారని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజల అవసరాల గురించి తనకు తెలుసని, గతంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా విధులు నిర్వహించానని, ప్రజల వెంట ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధరఖాస్తుల స్వీకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే అధికారులు అట్టి సమస్యలను పరిష్కరించాలని వారిని ఆదేశించారు. జనవరి 6 వరకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ప్రజలు సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అనంతరం కొందరి మహిళల నుండి లక్ష్మణ్‌కుమార్ స్వయంగా ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మినారాయణ, నోడల్ అధికారి రోహిత్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపి టిక్కెట్ నాదే!

మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్.. రాష్ట్రంలో 12 ఎంపి సీట్లు బిజెపివే

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి 12 సీట్లు గెలుస్తామని మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా వచ్చే పార్లమెంటు ఎన్నికలలో తాను భువనగిరి నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నానని, తనకు బిజెపి తరుపున టికెట్ వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తనకే టికెట్ ఇవ్వాలని ఇప్పటికే జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. భువనగిరి టికెట్ కోసం పార్టీలో ఎవరైనా ప్రయత్నాలు చేసుకోవచ్చునని, అందులో తప్పేముంది అన్నారు. ఎంపిగా ఉన్నప్పుడు మోడి ఇచ్చిన కేంద్రం నిధులతో భువనగిరిని అభివృద్ధి చేశానన్నారు.

**ఆదిలాబాద్ నుంచే మళ్లీ పోటీ: బిజెపి ఎంపి సోయంబాపురావు**

తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను బిజెపి ఎంపి సోయం బాపురావు ఖండించారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుందని, అవన్నీ అవాస్తవసవం అన్నారు. ఆదిలాబాద్ నుంచి మళ్లీ ఎంపిగా పోటీ చేస్తానని తెలిపారు. తెలంగాణలో బిజెపి మెజారిటీ సీట్లు గెలవబోతుందని పేర్కొన్నారు. బిజెపి 12 ఎంపి సీట్లు గెలుస్తుందన్నారు. మోడిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారని వ్యాఖ్యానించారు.

# స్టాఫ్‌నర్స్ పోస్టులకు రేపటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

## జనవరి 6 వరకు కొనసాగింపు

## ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకపోతే నియామకానికి అనుమతి లేదు

## స్టేట్ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్సుల నియామకం కోసం మెరిట్ లిస్టును తెలంగాణ రాష్ట్ర మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. ఈ మెరిట్ లిస్టులోని అభ్యర్థులకు 1 నిష్పత్తి 1.25 ప్రకారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు బోర్డు మెంబర్ సెక్రటరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను రేపటి(శనివారం) నుంచి ప్రారంభించనున్నట్టు ప్రకటించారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను జనవరి 6 వరకు కొనసాగించనున్నట్టు తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైన వారు ఉద్యోగాలనికి ఎంపికైనట్టు కాదని స్పష్టం చేశారు. మెరిట్ లిస్టులో ఉద్యోగాల సంఖ్య కంటే ఎక్కువ మంది ఉండటంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఆహ్వానించినట్టు తెలిపారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో చూపించాలని అదనంగా అన్ని సర్టిఫికెట్లకు సంబంధించిన రెండు జతల జీరాక్స్ కాపీలను తీసుకురావల్సి ఉంటుందని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను తెలంగాణ స్టేట్ ఎక్సైజ్ అకాడమీ ఈస్ట్, సెంట్ మీచెల్ కాలనీ అభ్యుదయ నగర్ బండ్లగూడ జాగీర్‌లో నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు.

# కాకతయ వర్సిటీలో ఘనంగా 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్




**ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 28 ప్రభాతవార్త :** ఘనమైన భారతదేశ చరిత్రను కాపాడాల్సిన ఉత్కృష్ట బాధ్యత నేటి చరిత్రకారులపై ఉందని న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య మృదులా ముఖర్జీ అన్నారు. కేయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ గురువారం మొదటిరోజు ప్రారంభ సమావేశం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య టి.రమేష్ అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ప్రతినిధులు, పరిశోధకులు, చరిత్రకారులు, అధ్యాపకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఘనమైన చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతండడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. నిజాన్ని రక్షించాలని, సెక్యులర్ సోషలిస్ట్, ప్రజాస్వామ్య మౌళిక భావనలను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో దేశ చారిత్రక మూలాలు దెబ్బతినకుండా భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత చరిత్రకారుల భుజస్కంధాలపై ఉందన్నారు. చరిత్రను దుర్వినియోగానికి, వక్రీకరణకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. గొప్పదైన కాకతీయుల చారిత్రక సంపద, నిజాంకు వ్యతిరేకంగా తెలుగు, మరాఠి, కన్నడ, ఉర్దూ ప్రజల పోరాట స్ఫూర్తి కలిగిన రాణి రుద్రమదేవి, రావినారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డిలను గుర్తుచేశారు. స్వాతంత్ర పోరాటం, తదుపరి నిజాం వ్యతిరేక పోరాటంలో తెలుగు ప్రజల గుర్తింపుకోసం చేసిన ఉద్యమాలు, పోరాటాలు చరిత్రలో నిక్షిప్తమై ఉన్నాయన్నారు. 1984సంవత్సరంలో తన పరిశోధన' ప్రాజెక్ట్ ఆన్ ఫ్రీడం స్ట్రగుల్' కొరకు వచ్చిన సందర్భాన్ని గుర్తుచేశారు. ఈప్రాంత ప్రజల పోరాట పటిమ, త్యాగం వీరత్వాన్ని గుర్తుచేశారు. 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్, న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఆదిత్య ముఖర్జి తన ప్రసంగం 'జవహర్ లాల్ నెహ్రూ ఇన్ అవర్ పాస్ట్' ప్రెసెంట్ అండ్ ఫ్యూచర్ లో చరిత్ర తుంగలో తొక్కబడుతుందని, జవహర్‌లాల్ నెహ్రూ చాలా కఠోరంగా చూపిస్తున్నారని, గత దేశ విభజన సమస్య, పాకిస్తాన్, చైనా సమస్య, వ్యవసాయ సంక్షోభం, కాశ్మీర్ సమస్యతోపాటు ఇటీవల కాలంలో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులు, రాజ్యాంగ సవరణ, ప్రజాస్వామ్యానికి ప్రశ్నార్థకాలుగా మారాయన్నారు.

మన వర్తమానాన్ని వివరించి భవిష్యత్ గురించి ఒక రోడ్ మ్యాప్ రూపొందించాలని అన్నారు. సభ అధ్యక్షులు కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ వేదికగా 30సంవత్సరాల క్రితం నిర్వహించిన ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌ను గుర్తుచేస్తూ నా హయంలో మరొక్కసారి ఈ ప్రతిష్టాత్మక కాంగ్రెస్‌ను నిర్వహించడం అదృష్టంగా, గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెక్యులర్, ఫెడరల్, ప్రజాస్వామ్య విలువలు రక్షణకు కృషి చేస్తుందని కొనియాడారు. ఈసందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చరిత్రను తెలుసుకోలేని వారు చరిత్రను సృష్టించలేరన్న మాటలను గుర్తుచేస్తూ హిస్టరీ కాంగ్రెస్ చరిత్ర అధ్యాయానికి భావ సంఘర్షణలకు విజ్ఞాన మార్పిడికి ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ అద్భుతమైన ఘన చరిత్రను కలిగి ఉందని, సామాజిక అణచివేత, దోపిడి పీడనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరిగాయన్నారు. ఇందులో సమ్మక్క సారలమ్మ పోరాటస్ఫూర్తి, కొమురంభీం, చాకలిఐలమ్మ, దొడ్డికొమురయ్యలను గుర్తుచేశారు. ఉమ్మడి కమ్యునిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారతదేశ చరిత్రలోనే ఒక గొప్ప పోరాటం అని గుర్తుచేశారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెక్రటరీ ప్రొ.ఎస్.ఎ నదీం రేజావి తన స్వాగత ప్రసంగంలో నియంతృత్వ, మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ఎలా పోరాడిందో వివరించారు. ఈసందర్భంగా ప్రముఖ చరిత్రకారులు రామచందర్ గుహకు లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించారు. 81వ సెషన్‌లోజరిగిన సమావేశాల పుస్తకాల సంపుటిని ఆవిష్కరించారు. ఏడుగురు ఉత్తమ పుస్తకాలకు 10 ఉత్తమ పత్రాలకు అవార్డులు, నగదు బహుమతిని ప్రకటించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు స్వాగత ఉపన్యాసం చేశారు. లోకల్ హిస్టరీ కాంగ్రెస్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ వందన సమర్పణ చేశారు. నేడు జరిగిన ఆరు సెషన్‌లలో ఆన్‌సెంట్ ఇండియా, మెడివల్ ఇండియా, మోడ్రన్ ఇండియా, కంట్రీస్ అదర్ దెన్ ఇండియా, ఆర్కాలజీ, కాంటెంపరరీ ఇండియా అనే అంశాలపై విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. 1030కి పైగా పత్రాల సమర్పణ జరిగింది. 1200మంది ప్రతినిధులు, దేశవ్యాప్తంగా హాజరయ్యారు. ఇద్దరు విదేశీ ప్రతినిధులు, ఒకరు ఉజ్బెకిస్తాన్ నుంచి మహ్మద్ అహ్మద్, అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి రీతు కందూరి హాజరైనట్లు తెలిపారు.

# అయ్యప్ప భక్తులకు సరైన రవాణా సౌకర్యం కల్పించండి

## ప్రత్యామ్యాయం ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రికి బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి భక్తుల తమ మండల దీక్ష పూర్తిచేసుకుని శబరిమలై వెళ్తుంటారని అయితే ఇటీవల కాలంలో పలురకాల రైళ్లను రద్దు చేశారని, వాటికి ప్రత్యామ్యాయంగా రైళ్లను నడపాలని బిజెపి ఎంపి బండి సంజయ్ కోరారు. ఈమేరకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు ఒక లేఖ రాసారు. లక్షలాదిమంది భక్తులు అయ్యప్ప దర్శించుకునేందుకు కేరళకు శబరిమల దర్శనానికి వెళ్తానన్నారు. ఈ క్రమంలో పలు రైళ్ల రద్దు చేయడంతో 1.50లక్షల మంది భక్తులు ఇబ్బందుల పడుతున్నాని, ఈక్రమంలో రద్దు చేసిన రైళ్ల స్థానంలో ప్రత్యామ్యాయంగా రైళ్లను నడపాలని కోరారు.

# వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర కార్యక్రమాలకు శ్రీకారం



వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మేయర్ హరివెంకటకుమారి

**విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి తెలిపేందుకే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టిందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు గురువారం ఆమె రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తో కలిసి బీచ్ రోడ్డులో ని ఏయూ కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వ్యక్తి భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర మేయర్ గోలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ కేంద్రం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలను ఉద్దేశ్యముతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను పొందేందుకు వీలుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియపరచడమే వికషిత్ భారత సంక ల్పయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలు లబ్ధి పొంది ఉపాధి వారు ఈసందర్భంగా తమ అనుభవాలను గవర్నర్కు వివరించారు. తదుపరి వివిధ క్రీడలలో నేషనల్ స్థాయిలో మెడల్స్ సాధించిన విశాఖను చెందిన వారిని గవర్నర్ సన్మానించారు. ఈకార్యక్రమంలో భారత్ ప్రభుత్వం అందించే వివిధ క్రీడలలో నేషనల్ స్థాయిలో మెడల్స్ సాధించిన విశాఖకు చెందిన వారిని గవర్నర్ సన్మానించారు

వార్త

ఏదైనా సాధించడానికి మీ వద్ద సమయం అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది.

- చార్లెస్ బక్స్‌టన్

# యాచక వృత్తి వ్యాపారమా?

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు ఎంతో దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపుఆజ్ఞ ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతుందే మోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సంఘటనలు పలువురిని కలచివేస్తున్నాయి. అసలు ఈ సమాజం ఎటువైపు పయనిస్తున్నది. చివరకు ఎటు దారితీస్తుందో తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భార్యభర్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడంతో వారి సంవత్సరం వయస్సు ఉన్న బాలుడిని పనిమనిషికి అప్పగించి కార్యాలయాలకు వెళ్లితే ఆ పనిమనిషి ఆ బాబును తీసుకువెళ్లి రైల్వేస్టేషన్ ముందు పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన కలకలం రేపింది. ఆ పని మనిషిని గుర్తించిన ఆ పసికందు తండ్రి స్నేహితుడు ఫోన్ చేయడంతో మొత్తం ఆ సంఘటన ఆమధ్య వెలుగులోకి వచ్చింది. దేశంలో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఏదో పోలీసులు నామమాత్రంగా చర్యలు తీసుకున్నా అవి ఆగడం లేదు. అన్నెంపున్నెం ఎరుగని పసిబాలలతో భిక్షాటన చేయించడం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పుణ్యస్థానాల్లో విపరీతంగా పెరిగిపోతున్నది. భిక్షాటనను నియంత్రించేందుకు చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించి లాభసాటిగా ఉండే వృత్తి,వ్యాపారం మరొకటి లేదనే చెప్పొచ్చు. ఇందులో పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాలసర్వావస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి రాదు. అందుకే ఈ వృత్తిలోకి దిగినవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా అవి త్యాగం చేయగలిగితే పట్టించుకోకపోతే ఇంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదని చెప్పొచ్చు. అందుకే ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధి వంచనకు గురై అంగవికలురై మరే పనిచేయలేక పొట్టగడవక, నా అనేవారు లేక, మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గుచూపుతున్న వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతోఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటిమానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా తీసుకొని కాళ్లు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్న పిల్లలను సైతం ఈవృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేయిస్తున్నారు. పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడుక్కుతినే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాలలో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధం విధిస్తున్నారు. దీంట్లో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. ఈ ఘర్షణల వల్ల అప్పుడప్పుడు ట్రాఫిక్‌కు కూడా అంతరాయం కలుగుతుంది. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల వీరిని బలవంతంగా పారద్రోలినా మళ్లీ మరుసటి రోజు అక్కడికే చేరుకుంటున్నారు. వీరి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు ఈ ముఠాలు వెళ్లి అక్కడ నుంచి పదేళ్లలోపు పిల్లలను కాంట్రాక్టు పద్ధతిపై తీసుకువస్తున్నారు. వారికి చింపిరి బట్టలు తొడికి ఉదయాన్నే వ్యాన్‌లో అడుక్కునే కూడళ్ల వద్దకు తీసుకువెళ్లి దింపుతున్నారు. తిరిగి వారిని సాయంత్రానికి వారి బసకు తీసుకువెళ్లడం ఈ ముఠాల నిత్యకృత్యంగా మారింది. ఇతర రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు పెద్దఎత్తునే యాచకులు చేరుకుంటున్నారు. జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రాల నుంచి చేరుకుంటున్నవారిలో అధిక సంఖ్యలో ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో భిక్షాటన అంతగా లాభదాయకంగా లేదని ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని యాచకులే మన పోలీసు అధికారులకు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. దీనికితోడు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులో ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చట్టం అమలులో లేదని కాదు. 1970 నుంచి పెరుగుతున్న యాచకులను నియంత్రించేందుకు అనేక అధ్యయనాలు, తర్జనభర్జనల అనంతరం 1977 లో భిక్షాటన చట్టాన్ని (ఏపి యాక్ట్ నెం.12ఆఫ్ 1977) రూపొందించారు. ఆ తర్వాత దాన్ని పట్టించుకోలేదు. గతంలో న్యాయస్థానాలు కూడా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. పాలకులు కూడా ఎన్నో కమిటీలు వేశారు. అన్నీ కాగితాలకే పరిమితం అయిపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. చిన్న పిల్లలతో ఈ వ్యాపారం చేస్తున్నవారు మరింత లాభదాయకంగా ఉండేందుకు ఆ పిల్లలను బలవంతంగా అంగవికలురుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారిలేక యాచకులైనవారి సంక్షేమం కూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

లోకులు తొందరగా నిందిస్తారు, అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.



రామకృష్ణ పరమహంస

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికి, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

# ఆర్టీసీ చక్రాలు 'కొత్త బాట'లు వెతకాలి..

**మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కలుగచేస్తే దేశంఆర్థికంగా నష్టపోతుందన్న పెద్దలు కేంద్రప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థలకు 150 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దుచేసినట్లు వారు తెలుసుకోకపోవడం విచిత్రం. అందరు దేశ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. యూనియన్లను పునరుద్ధరించి వారికి రావాల్సిన బకాయిలను చెల్లించే మార్గంచూపి వారితో సంప్రదింపుల ద్వారా సహాయ సహకారాలు తీసుకుంటూ నిరుత్సాహంలో ఉన్న సిబ్బందిని ఉత్సాహపరుస్తూ ఆర్టీసీని సమర్థవంతంగా నడపాలి. ఆర్టీసీకి వస్తున్న ఆదాయం, ఖర్చులతో మిగులు లేక తగులు లెక్కలద్వారా తెలుస్తాయి. ఆర్టీసీకికావల్సిన అదనపు ఆదాయ వనరులు అన్వేషించడం, అమలుచేయడం, సాధించటంలోనే ఆర్టీసీ యాజమాన్యం సమర్థత తెలియచేయబడుతుంది.**

వి.యస్.బోస్

తెలంగాణలో ప్రభుత్వరంగంలో ఉన్న ఆర్టీసీ 1932లో నాటి నిజాం పాలనలో రోడ్, రైల్ ట్రాన్స్‌పోర్టుగా 27 బస్సులు, 166 మంది సిబ్బందితో ప్రారంభమైంది. తర్వాత ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో 1956లో ఎ.పి.ఎస్.ఆర్.టి.సిగా, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో టిఎస్‌ఆర్‌టిసిగా రూపాంతరం చెందింది. నేడు 9,232 వివిధ రకాల బస్సులతో 36,593 మార్గాలలో తెలంగాణ మొత్తం రోజుకి సుమారు 60వేల మంది ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చుతూ ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నది. తెలంగాణ ఏర్పడిన నాడు సుమారు 52వేల మంది సిబ్బంది ఉండగా నేడు 42వేల మందికి కుదించబడింది. సిబ్బంది వేతనాలు పెరగకపోవడం, పనిభారం పెరగడం, చట్టాలు అమలు కాకపోవడం,కార్మికులు దాచుకున్న సొసైటీ డబ్బు చెల్లించకపోవడం, సిబ్బంది జీతాలలో మినహాయించిన పి.ఎఫ్ డబ్బులు ఆ సంస్థలో జమచేయకపోవడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉద్యోగభద్రత లేదనే భావనకు వచ్చారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఆర్టీసీ కార్మికులలో కొత్త ఆశలు చిగురించాయి. వారి సమస్యలు కొత్త ప్రభుత్వం మానవతాదృక్పథంతో సామరస్యంగా పరిష్కరిస్తుందని, వేతన బకాయిలు చెల్లిస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. దీనికితోడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వాగ్ధానం చేసి అమలు చేయడంతో ఆర్టీసీపై కొత్త ఆర్థిక భారం పెరిగింది. ఎంత భారం పడుతుందో ప్రణాళికబద్ధంగా పరిశీలించి పరిష్కార మార్గానికి రావాలి.ఉచిత సౌకర్యం మూలంగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగినట్లు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో మహిళలు భర్తలు లేకుండా ప్రయాణం చేయడం అరుదు. అంటే మహిళలతోపాటు వారి కుటుంబంలోని పురుషులు కూడా ప్రయాణం చేస్తే పురుషుల ప్రయాణం ద్వారా ఆర్టీసీకి ఆదాయం పొందవచ్చు. హైదరాబాద్‌లో ఉన్న జనం వంద కిలోమీటర్లలోపు ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్లకు, పేరంటాలకు, పండుగలకు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలపై వెళ్లడానికి అలవాటుపడ్డారు. అలాంటి వారు ఆడవారి ప్రయాణం ఉచితం కాబట్టి సొంత వాహనాలు వదిలి ఆర్టీసీని ఉపయోగించుకునే అవకాశాలు ఎక్కువ. అనేక సందర్భాల్లో ఆర్టీసీ బస్సులు ఖాళీగా తిరగటం గమనిస్తున్నారు. ఆసమయాల్లో మహిళలు ఖాళీగా ఉన్న బస్సులలోనే ప్రయాణం చేస్తారు. కావున ఆర్టీసీకి ఎలాంటి నష్టం ఏర్పడదు. దీనిపై రవాణా రంగంలో మేధావులైన వ్యక్తులతో సమగ్ర సర్వే చేయించాలి. ఆర్టీసీకి కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యంపై ఆర్టీసీకి పడుతున్న భారాన్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గాలు అన్వేషించాలి. ఆర్టీసీ కొత్తగా ప్రవేశపెట్టిన కార్గో సర్వీసులలో ఆర్థికంగా లాభాలు గడిస్తున్నట్లు యాజమాన్యం గణాంకాల ద్వారా ప్రకటిస్తున్నది. ఆర్టీసీలో కార్గో ప్రవేశపెట్టాలని ఎంప్లాయిస్ యూనియన్ అనేక సంవత్సరాలుగా డిమాండ్ వచ్చింది. ఆ డిమాండ్ ఇప్పుడు అమలు కావడం, ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించడం ఆనందదాయకం. ఈ కార్గో సర్వీసులను పొరుగు రాష్ట్రాలకు కూడా పొడిగించాలి. ఆర్టీసీ ఆదాయం మరింత పెరుగుతుంది. ఆర్టీసీ ప్రభుత్వరంగంలో ప్రజాసేవకు అంకితమై పనిచేస్తుండగా అనుమతి లేని ఇతర ప్రైవేట్ బస్సులు రాష్ట్రంలో నడపడం, అలాగే మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు కూడా అక్రమంగా నడపడం మూలంగా ఆర్టీసీకి సంవత్సరానికి సుమారు 1500 కోట్లునష్టం వాటిల్లుతున్నది. ఈ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకొని నిషేధించాలి. ఈ అక్రమ రవాణా దారులు టూరిస్టు పర్మిట్ తీసుకొని స్టేట్ క్యారేజీలుగా నడపడం అతి దారుణమైన శిక్షార్హమైనచర్య. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఆర్టీసీ ఆదాయం పెరిగేలా చూడాలి.



కేంద్ర ప్రభుత్వం ప్రజారవాణాలో ఉన్న రైల్వేలకు, ఆర్టీసీకి మధ్య వివక్ష చూపి ఆర్టీసీపై ఇంధన రేట్ల భారం మోపుతున్నది. రైల్వేలకు నాలుగు శాతం టాక్స్‌తో, ఆర్టీసీకి 17 శాతం టాక్స్‌తో ఇంధన సరఫరా చేయడం పూర్తి వివక్షదాయకం.రైల్వేకి సరఫరా చేసినట్లుగానే అదే టాక్స్‌తో ఆర్టీసీకి కూడా ఇంధన సరఫరా జరిగితే వేలకోట్ల రూపాయలు ఆర్టీసీకి భారం తగ్గుతుంది. ఈ మధ్య మోడీ బల్క్ ఇంధన కొనుగోలుపై టాక్స్‌లు పెంచడంతో ఆర్టీసీపై మరింత భారం పెరిగింది. ఈ వివక్షపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వివక్షను తొలగించే చర్యలు చేపడితే ఆర్టీసీకి భారం తగ్గి లాభాలు పెరుగుతాయి. నూతక సాంకేతిక పరిజ్ఞానంతో వస్తున్న ఎలక్ట్రికల్ బస్సులను ఎక్కువగా ప్రవేశపెట్టి ఇంధన ఖర్చులను తగ్గించుకోవాలి. ఎలక్ట్రికల్ బస్సు వాడకంలో కేంద్రం ఇస్తున్న సబ్సిడీలను పూర్తిగా వినియోగించుకోవాలి. టి.ఎస్ ఆర్టీసీకి హైదరాబాద్ సహా అనేక జిల్లా, మండల కేంద్రాల్లో విలువైన స్థలాలు ఉన్నాయి. ఈ స్థలాలను అక్రమంగా, అన్యాయంగా స్థానిక రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన పెద్దలు ఆక్రమించుకొని అక్రమంగా కట్టడాలు కట్టి వ్యాపారాలు చేస్తున్నారు. ఈ రకంగా అనేక స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ మధ్య కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలు, భాగోతాలు ఆర్టీసీకి జరుగుతున్న తీవ్రమైన నష్టాన్ని తెలియచేస్తున్నాయి. ఇలాంటి భాగోతాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి.అక్రమాస్తులకోసం డిపోలను కూడామూసివేయడం జరుగుతుంది. అలాంటి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను తొలగించి ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆర్టీసీకి అందించి సక్రమమైన మార్గంలో ఉపయోగించాలి. ఆర్టీసీకి ఉన్న ఖాళీ స్థలాల్లో గ్రామాల నుంచి వస్తున్న ప్రజలకు ఉపయోగకరమైన విధంగా ఆర్టీసీ లాభం చేకూర్చే విధంగా ప్రణాళికలు రచించి అమలు చేయాలి.అక్రమదారులను కఠినంగా శిక్షించితే భవిష్యత్తులో ఆర్టీసీ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. రాజకీయ నాయకులు ఆర్టీసీ ఆస్తులను దోచుకుంటుంటే 'కంచే చేను మేసినట్లు' అన్న సామెత నిజంచేస్తున్నది. టి.ఎస్ ఆర్టీసీలో అనేకచోట్ల చూసే సిబ్బంది ఎక్కువ, చేసే సిబ్బంది తక్కువ అని కార్మికులు భావిస్తున్నారు.కావున ఆర్టీసీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చించి ఆర్టీసీకి అనవసరమైన జీతభత్యాల భారంపడకుండా నియంత్రించాల్సిన అవసరంఉంది. ఆర్టీసీకి ఉన్న బిల్డింగ్ ఏరియాలను సక్రమంగా ఆర్థిక వనరులుగా ఉపయోగించుకోవాలి. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రానికి ఉన్న భవనాలు ఇప్పుడు కేవలం విడిపోయిన తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువగా ఉంటాయి. అలాంటి వాటిని చూసి ఆర్థికపరమైన వనరులుగా మార్చుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ప్రజారవాణాకు ఇచ్చే సహాయంలో భాగంగా ఓల్వో బస్సులను సరఫరా చేయడంతో టి.ఎస్.ఆర్టీసీ అవసరం ఉన్నా లేకున్నా వాటిని తీసుకోవడం తప్పడం లేదు. వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం అదే మోతాదులో ఆర్థిక సహాయం రాష్ట్రాలకు అందిస్తే ఒక ఓల్వో బస్సు బదులు నాలుగు టాటా లేదా లీలాండ్ బస్సులను పొందవచ్చు. దీనిపై ప్రభుత్వం ఆలోచన చేసి కేంద్రంతో చర్చించి ఆర్టీసీకి లాభదాయకమైన నిర్ణయాలు చేయాలి. మహిళలకు ఉచిత ప్రయాణం అనేది మనదేశంలో అనేక రాష్ట్రాల్లో ఉన్నది. అలాగే అనేక దేశాల్లో కూడా మహిళలకు, వృద్ధులకు ఉచిత బస్సు సౌకర్యం ఉన్నదనేది అందరు అర్థం చేసుకోవాలి. మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కలుగచేస్తే దేశంఆర్థికంగా నష్టపోతుందన్న పెద్దలు కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థలకు 150 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేసినట్లు వారు తెలుసుకోకపోవడం విచిత్రం. అందరు దేశ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. యూనియన్లను పునరుద్ధరించి వారికి రావాల్సిన బకాయిలను చెల్లించే మార్గం చూపి వారితో సంప్రదింపులద్వారా సహాయ సహకారాలు తీసుకుంటూ నిరుత్సాహంలో ఉన్న సిబ్బందిని ఉత్సాహపరుస్తూ ఆర్టీసీని సమర్థవంతంగా నడపాలి. ఆర్టీసీకి వస్తున్న ఆదాయం, ఖర్చులతో మిగులు లేక తగులు లెక్కల ద్వారా తెలుస్తాయి. ఆర్టీసీకి కావల్సిన అదనపు ఆదాయ వనరులు అన్వేషించడం, అమలు చేయడం, సాధించటంలోనే ఆర్టీసీ యాజమాన్యం సమర్థత తెలియచేయబడుతుంది. ●

(రచయిత: సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

# ఉపాధి లేని సంక్షేమం దేశానికి ప్రమాదకరం

ఐ.పి.రావు

గత యేడాది బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దాటి భారత్ 5వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవించింది. 2030 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా రూపొంది, ప్రపంచంలోనే అతిపెద్ద మూడోవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుంది అని నేటి పాలకులకు ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత తరుణంలో, గత కొన్నినెలలుగా జిఎస్టీ 1.5లక్షల కోట్ల రూపాయలు వసూలు అవుతున్నా, సెన్సెక్స్, నిఫ్టీ సూచి రోజు రోజుకూ పెరుగుతున్నా, ప్రపంచంలోనే అత్యధిక కుబేరులు ఉన్న దేశంగా భారత్ ఎదుగుతున్నా జి-20 సమావేశాలు అట్టహాసంగా నిర్వహించినా, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహిస్తాం అని ప్రకటించినా, యావత్ భారతదేశ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవిస్తున్నారా అంటే 'మేడిపండు చూడ మేలిమై ఉండు' అనే చందంగా ఉన్నది అంటే అతిశయోక్తి కాదేమో. ప్రపంచ దేశాలు, భారత్ సర్వసౌకర్యాలతో తులతూగుతుంది అని భావిస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉండుట గమనార్హం. నేటికీ సుమారు 28కోట్ల జనాభా అర్థాకలితో, 21కోట్ల మంది అనారోగ్యాలతో, కొన్ని కోట్ల మంది నిరుద్యోగంతో, పోషకాహార లోపంతో 18.7శాతం జనాభా అందునా 15-24 మధ్య వయస్సుగల వారిలో 58.1శాతం పోషకాహార లోపం ఉండుట దేనికి సంకేతం. కుల,మత,ప్రాంతీయ అసమానతలతో, లింగ వివక్షతతో కొన్ని కోట్ల మంది దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారు. మహిళలపై అణచివేతలు, వేధింపులు, అఘాయిత్యాలు, అక్రమ రవాణా,మత్తు బానిసలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న పాలకుల మధ్య అంకెలు, ర్యాంకుల అభివృద్ధి చూసి భారత్ మురిసిపోవుట ముమ్మాటికీ ముప్పే. నేటికీ అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, మంచినీరు అందక అలమటిస్తున్న అభాగ్యులు ఎందరో పేదరికం పెనుశాపంలా దశాబ్దాలుగా వెంటాడుతూనే ఉంది. అయినప్పటికీ కుబేరుల సంఖ్య పెరుగుతూ, కొద్దిమంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతమై ఉండుట జగమెరిగిన సత్యం. ఒకపక్క సంపద పెరుగుతున్నా, పంపిణీ అసమానతలువలన పేదరికం నానాటికీ పెరుగుతోంది అనే విషయం గుర్తెరగాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం భారత్‌లో తిరిగి 'క్షయ' వ్యాధి విజృంభణకు ప్రధాన కారణం దారిద్ర్యం. పోషకాహార లోపం అని తెలిపారు. 2020-2022 మధ్యకాలంలో 38 లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిపోయారు అంటే భారత్ దేశంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం అంతా దాదాపు ఉచితపథకాలకు ఖర్చుచేస్తూ తిరిగి అధికారంలోకి రావడానికే కేంద్ర, రాష్ట్ర పాలకులు పరితపిస్తున్నారు తప్ప, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల భారతీయులు విదేశీయులు అయ్యారు. 1970-90 మధ్యకాలంలో మేధోవలసలు ఎక్కువగా జరిగితే నేడు దీనికి తోడు వ్యాపార వలసలుకూడా జోరందుకున్నాయి. కారణం ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు సమస్యల కారణంగా, రాజకీయ విధానాలు వలన పారిశ్రామికవేత్తలు మనదేశంలో పెట్టుబడి పెట్టి పరిశ్రమలు స్థాపించకుండా విదేశీ బాటపడుతున్నారు. కేవలం గతయేడాది 2022లో ఏడువేలమంది కోటీశ్వరులు విదేశీ పౌరసత్వం తీసుకున్నారు.2013-22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోవడం జరిగింది. దీంతో ఇక్కడ యువతకు ఉద్యోగావకాశాలు ఎండమావి వలే ఉన్నాయి. చదువుల్లో నాణ్యత లేకపోవడం, నైపుణ్యాలు లేమితో సతమతవుతున్న యువతలో ఎక్కువ మంది శారీరక శ్రమ పడే అసంఘటిత కార్మికులుగా విదేశీ బాటపడుతున్నారు. కేవలం ఎన్నికలు,అధికారం చుట్టూ తిరిగే పార్టీలు, పాలకులు ప్రభుత్వాలుఇకనైనా వాస్తవ అభివృద్ధికి, వలసల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.ప్రతియేటా 25 లక్షలమంది వలసబాటపడుతున్నారు.పాలకులు భవిష్యత్తు పరిణామాలు ఇకనైనా అంచనా వేసి, సరిదిద్దుకోవాలి. అంకెల సూచీల అభి వృద్ధి చూసి ఉబలాట పడకుండా, వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, సరైన ప్రణాళికతో ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉపాధి కల్పన చేయాలి. ఉపాధి రహిత అభివృద్ధి కొంపముంచుతుంది అని గ్రహించాలి. ●

# ప్రజావాక్కు



## ప్రజాపాలనలో మార్పు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయ కార్యక్రమంలో ప్రజాపాలన, అభయహస్తం,ఆరుగ్యారంటీల పోస్టర్ విడుదల చేసిన తదుపరి నిర్వహించిన విలేకరుల సమావేశం అత్యంత ఉల్లాసంగా, వివిధ విషయాల వివరాలతో ఉల్లాసంగా జరిగింది. విలేకరులందరిని పేరు పేరునా పిలిచి వారిప్రశ్నలకు హుందాగా,చిరునవ్వుతో, విసుగు, కోపం, అసహనం ప్రదర్శించకుండా జవాబులుఇవ్వడం పది సంవత్సరాల తరువాత చూస్తున్నాం. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏవిధంగా విలేకరుల సమావేశాలు నిర్వహించారో అందరికి తెలిసిందే. తనకు నచ్చని ప్రశ్నలు వస్తే విలేకరులని అవమానించడం,దూషించడం, వెటకారంగా మాట్లాడటంవారికేసొంతం.ప్రస్తుత ముఖ్యమంత్రి గొప్ప మార్పును తీసుకువచ్చి విలేకరుల సమావేశం ఎలా నిర్వహించి వారి అభిమానాన్ని పొందాలో తెలియచేశారు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

## భారత్ న్యాయ యాత్ర

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోమారు భారతదేశ యాత్రకు సిద్ధమయ్యారు.ఇదివరకు భారత్ జోడోయాత్ర పేరుతో దక్షిణాదినుంచి ఉత్తరాదికి దాదాపు 4500 కిలో మీటర్లు పాదయాత్ర జరిపారు. దాదాపు ఐదు నెలల పాటు జరిగిన పాదయాత్రలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. ఆ యాత్ర దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు భారత న్యాయ యాత్ర పేరుతో ఉత్తరాది నుంచి పశ్చిమం వరకు మణిపూర్ నుంచి ముంబై వరకు దాకా 6,200 కిలోమీటర్లు యాత్రకు సిద్ధమయ్యారు. మొత్తం 14రాష్ట్రాల్లోని 85జిల్లాల్లో భారత న్యాయ యాత్ర సాగనుంది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రయోజనం కానుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లాలో ఉన్న రెండవ అతిపెద్ద రైల్వే స్టేషన్‌లో 3వ లైన్ పనులు పూర్తి చేసుకుని సంబంధిత రైళ్లు కూడా నడుస్తున్నాయి. ప్రజలు, ప్రయాణికులు రాకపోకలు సాగించడానికి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి. ప్రజలు అటు, ఇటు వెళ్లడానికిగాను గతంలో ఉన్న దారిని పునఃప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## పాటు పడాలి

మంచిఆహారం కరవై యేడాదికి 17 లక్షల మంది భారతీయులు మరణిస్తున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంపదంతా కొద్దిమంది చేతుల్లోనే పోగవుతుంటే ప్రజానీకంలో అత్యధికులు కనీస అవసరాలు తీరక అష్టకష్టాలు పడుతున్నారు. 2021లో భారతీయ బిలియనీర్ల ఆస్తుల్లో రెండింతలకు పైగా వృద్ధి నమోదయితే,అదేసంవత్సరం దేశవ్యాప్తంగా 84శాతం కుటుం బాల ఆదాయం తరిగిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. ఇలా ఆర్థిక అసమానతలను ప్రజ్వరిల్ల చేసుకుంటూపోతే చాలా ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయి.పాలకులు ప్రజాజీవితాన్ని దుర్భరం చేయక ప్రజాసంక్షేమానికి పాటుపడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## కొత్త సంవత్సరానికి స్వాగతం!

రెండువేల ఇరవైమూడు సంవత్సరానికి ఉల్లాసంగా వీడ్కోలు చెబుతూ, 2024సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం పలుకుదాం.ఒక సంవత్సరం తరువాత మరొకసంవత్సరం జరిగిపోతూనే ఉంటుంది. పాతలోంచి కొత్తదనంలోకి దారితీస్తుంది. మానవ జీవితంలో ఒక్కొక్క సంవత్సరం కొత్త మార్పులు తెచ్చిపెడుతుంది. ఈమార్పుల ఫలితంగా మానవజాతి నాగరికతలో ఒక అడుగు ముందుకు వేయడం జరుగుతూ ఉంటుంది. ఎన్ని కొత్త సంవత్సరాలు వచ్చినా సగటు మనిషి స్థితి మాత్రం మారడం లేదు. కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్న మిత్రులకు సకల శుభాలు, నిత్యసంతోషాలు కలగాలని, ఈ నూతన సంవత్సరంలో ప్రేమ, అభిమానం, అనురాగం, ఆప్యాయతలు అందరి జీవితాల్లో వెల్లి విరియాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## శుభ్రత లేని ఆర్టీసీ బస్సులు

రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులను వివిధప్రాంతాలకు చేర్చే ఆర్టీసీ బస్సులు దుమ్ముధూళితో నిండి ఉంటున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధరూట్లలో తిరుగుతున్న బస్సులు శుభ్రత లేకుండా ఉంటున్నాయి. భూపాల్ పల్లి, పరకాల, హన్మకొండ,వరంగల్ డిపోలఎక్స్‌ప్రెస్ బస్సులలో దుమ్ము ధూళి ఉండటం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి ప్రతీరోజూ బస్సు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# జీవుల మనుగడే జీవవైవిధ్య లక్ష్యం!

మోటె చిరంజీవి

ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో ఒకటిగా పేరుగాంచిన ఇండియాలో సుమారు 45వేల వృక్షజాతులు, 77 వేల జంతు జాతులుండేవి.అవి క్రమంగా 10 శాతానిపైగా అంతరించిపోయేదశకు చేరుకున్నాయి.అంతేకాదు గత మూడు దశాబ్దాలలో 50శాతానికి పైగా అరణ్యాలు, 70శాతానికి పైగా నీటివనరులు కనుమరుగైపోయాయి. అలాగే ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని భారీగా దెబ్బతీస్తోందంటున్న పరిశోధకులు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా 10వేల జాతుల జీవరాశులు అంతరించి పోయాయని భావిస్తున్నారు.మానవ ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్థిక శ్రేయస్సు, ఆహార భద్రత, మానవులందరికీ అన్ని మానవ సమాజాలకు కీలకమైన ఇతర ప్రాంతాలకు జీవవైవిధ్యం అవసరం. జీవులు, పర్యావరణ వ్యవస్థలు,పర్యావరణ ప్రక్రియలుమనకు ఆక్సిజన్,స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తాయి. అవి కార్బన్‌ను సైకిల్ చేయడానికి, పోషకాలను సరిచేయడానికి సహాయపడతాయి.అవి మొక్కలు పెరిగేలా చేస్తాయి. తెగుళ్లు, వ్యాధులను అదుపులో ఉంచుతాయి.వరదలనుండి రక్షించడానికి, వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. మానవ చరిత్రలో మరే ఇతర కాలంలో లేనంత వేగంగా జీవవైవిధ్యం క్షీణిస్తోంది.ప్రజలు అన్ని జీవులలో కేవలం 0.01 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అయితే గత 100 సంవత్సరాలలో ఇప్పటికీ 83 శాతం అడవి క్షీరదాలు, సగం మొక్కలను కోల్పోయారు. మనం ఆహారాన్ని ఎలా పండిస్తాం,శక్తి ఉత్పత్తిని ఎలా చేస్తాం, వ్యర్థాలను పారవేస్తాం,వనరులను ఎలా వినియోగిస్తాం అనేది ప్రకృతిసున్నితమైన సమతుల్యతను నాశనం చేస్తోంది. మనతో సహా అన్నిజాతులు వాటి మనుగడకోసం ఆధారపడి ఉంటాయి.అదనంగా,జాతులు స్వీకరించడానికి, జీవించడానికి వాతావణ మార్పు చాలా వేగంగా జరుగుతుందని శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్నారు. నీటిని అందించడానికి, శుద్ధి చేయడానికి జీవవైవిధ్యం పర్యావరణ వ్యవస్థలకు మద్దతు ఇస్తుంది. ప్రతి రెండు నిమిషాలకు ఒక పిల్లవాడు నీటి ద్వారా సంక్రమించే వ్యాధితో మరణిస్తున్నాడు. కానీ నీటి నిరంతర రీసైక్లింగ్ ద్వారా, జీవవైవిధ్యం తాగునీటి సరఫరాను కొనసాగించడానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఆరోగ్యకరమైన పిల్లల పోషణకు జీవవైవిధ్యం అవసరం,ఆహారం ఉత్పత్తికి, విభిన్నమైన,సమతుల్య ఆహారాలకు అవసరమైన మొక్కలు, జంతువులు,సూక్ష్మజీవుల జన్యువనరులను అందిస్తుంది. జీవ వైవి



ధ్యం నేల ఫలదీకరణం,పోషకాల రీసైక్లింగ్,తెగులు, వ్యాధి నియంత్రణ,కోత నియంత్రణ, పంట, చెట్ల పరాగసంపర్కం వంటి కీలకపర్యావరణ వ్యవస్థవిధులను అందిస్తుంది. మానవాళికి జీవవైవిధ్యం యొక్క ప్రత్యక్ష ప్రయోజనాలు అనేకం. వ్యవసాయ వ్యవస్థల ఉత్పాదకత అనేది ఒకప్పుడు అడవి మొక్క, జంతువుల జెర్మ్‌ప్లాజమ్‌లో వేలాది సంవత్సరాలుగా మన నిరంతర మార్పుల ఫలితంగాఉంది, ఇప్పటికీ వ్యవసాయం పర్యావరణ వ్యవస్థలోని విభిన్నజీవుల పరస్పర చర్యలపై ఆధారపడి ఉంటుంది.జన్యు ఇంజనీరింగ్, ముఖ్యంగా ఫార్మాస్యూటికల్, ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలలో, ప్రపంచ వ్యాప్తంగా మూలాల నుండి సహజ జన్యువైవిధ్యాన్ని ఉపయోగిస్తుంది.బయోమెడికల్ పరిశోధనకు ఇతర జాతులపై తులనాత్మక సమాచారం అవసరం. చాలా మంది ఆర్థికవేత్తలు జీవవైవిధ్యంపై దృష్టి సారించారు. భూమిపై జీవ వైవిధ్యం విధిని ప్రభావితం చేసే అతి ముఖ్యమైన ఏకైక అంశం ఆవాస విధ్వంసం. ముఖ్యంగా ఉష్ణమండల అడవులలో అటవీ ప్రాంతం కత్తిరించబడి, భూమిని తీవ్ర వినియోగంలోకి మార్చినప్పుడు, ఆ ప్రాంతాల్లో నివసించే జంతుజాలాల జనాభా సంఖ్య తగ్గడం, వేరే ప్రాంతాలకు వెళ్లడం, సూర్యుడు గాలి, నీరు, నేల పరిస్థితులు, ఇతర వాటి అత్యంత మార్పు చెందిన ప్రభావాలకు లోబడి వాటిపై ఆధారపడిన జీవులు అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఆ ప్రదేశంలో జీవన వైవిధ్యాన్ని తీవ్రంగా తగ్గిస్తాయి.ఇప్పటికే 14 లక్షల జీవజాతులు అంతరించాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. జీవవైవిధ్య పరిరక్షణకు ముందు వ్యవసాయంలో సమూల మార్పులు తీసుకొని రావలసి ఉంది. ఇందులో భాగంగా కృత్రిమ ఎరువు, పురుగు మందులను నిలిపివేసి సంప్రదాయ సేద్యాన్ని చేపట్టాలి.ఇది చాలా నెమ్మదిగా, దీర్ఘకాలం అమలుచేయవలసిన ప్రక్రియ.2030నాటికి ఈ మార్పును సాధించిగలమా అనేదిపెద్ద ప్రశ్నగామారింది. 2002లో జీవ వైవిధ్యానికి సంబంధించిన చట్టం చేయబడింది. ఆ చట్టం ద్వారా జీవజాలం బతకడానికి కావలసిన వనరులను కాపాడుకోగలం. ఆకాశాన్నంటే హిమాలయాల నుంచి, మూడువైపులా ఆవరించిన అనంత సాగర జలరాశి దాకా,సహారా ఇసుక ఎడారి మొదలుకొని, అపార జీవరాశికి ఆలవాలమైన సుందర్బన్ వంటి అడవులదాకా అంతులేని జీవ వైవిధ్యానికి పుట్టినిల్లు మనదేశం.అలాంటి జీవవైవిధ్యం ఇప్పుడు మనిషి నిర్వాకం వల్ల అక్షరాలా అతలాకుతులమవుతోంది. అస్తిత్వం కోసం పెనుగులాడుతోంది. అతి త్వరలో పూర్తిగా అంతరించిపోయే పెను ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. జీవవైవిధ్యపరంగా ప్రస్తుత తిరోగమన ధోరణికి అడ్డుకట్టవేయాలంటే ప్రభుత్వాలు తక్షణం సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రంగంలోకి దిగాలి. శాస్త్రీయ, సమాజ, విధాన పరంగా కలసికట్టుగా కృషిజరగాలి.పర్యావరణ,సహజ వనరుల పరిరక్షణకు నగదు ప్రోత్సాహకాల వంటివిఇవ్వాలి. ●

# లోక్‌సభ ఎన్నికలకు విపక్ష కూటమినుంచి ఒక్కరే అభ్యర్థి



## ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా యునైటెడ్ అపోజిషన్ ఫోరమ్ నిర్ణయం

**గువాహాతి, డిసెంబరు 28:** రాష్ట్రంలోని 15 లోక్‌సభ స్థానాల్లోను ఏకాభిప్రాయ సాధనతో అభ్యర్థులను పోటీకి దించాలని విపక్ష కూటమి నిర్ణయించింది. గురువారం గువాహతిలో నిర్వహించినప్రత్యేక సయమావేశంలో కాంగ్రెస్‌తోపాటు ఇతర విపక్షాలు హాజరయ్యాయి. యునైటెడ్ అపోజిషన్ ఫోరమ్ ఆధ్వర్యంలో నాయకులు వివిధ అంశాలపై చర్చించారు. ప్రత్యేకించి లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమినుంచి ఒకే ఒక్క ఉమ్మడి అభ్యర్థిని మాత్రమే పోటీకి దించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో ఈ వ్యవస్థను అమలుచేయాలనినిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపికి తొమ్మిది స్థానాలుంటే కాంగ్రెస్‌కు మూడు, ఎఐయుడిఎఫ్, స్వతంత్రులకు ఒక్కొక్క స్థానం చొప్పున ఉన్నాయి. అలాగే సమావేశంలో కనీస ఉమ్మడికార్యాచరణ తక్షణావశ్యకమని నిర్ణయించారు. తృణమూల్ చీఫ్ రిపున్‌బోరా మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రప్రభుత్వ పనితీరుపై అభియోగపత్రం రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ పత్రాన్ని రాజ్యసభ ఎంపి అజిత్‌కుమార్ భుయాన్, రకీబుల్ హుస్సేన్‌లు ఆధ్వర్యంలో రూపొందిస్తారని ఆయన చెప్పారు. అలాగే రాహుల్ గాంధీ నిర్వహించనున్న భారత్‌జోడో యాత్ర అస్సాం పర్యటన పరంగా కూడా ఏర్పాట్లు ముమ్మరంచేయాలని నర్ణియించారు. గత మార్చిలో రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడినతర్వాత కూటమి బలం మరింతపెరిగింది. మరో మూడు కొత్తపార్టీలు వచ్చిచేరాయి. ఫార్వార్డ్ బ్లాక్, ఉద్ధవ్‌థాకరే శివసేన, ఆల్‌పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ వంటివి ప్రస్తుత 12 పార్టీల కూటమిలో చేరేందుకు నిర్ణయించాయి. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, రైజోర్‌దళ్, అసాం జాతీయ పరిషద్, జాతీయదళ్(అసోమ్') ఎన్సీపి, ఆప్, టిఎంసి, జెడియు, ఆర్జేడి, సిపిఐఎంఎల్ పార్టీలు ఇక్కడ విపక్ష కూటమిగా ఉన్నాయి. కూటమిపరంగా ఆరోసారి సమావేశం అయినా మొత్తం లోక్‌సభ ఎన్నికలపైనే ఫోకస్ పెట్టామని బోరా వెల్లడించారు. కనీస ఉమ్మడి కార్యాచరణ, ఛార్జిషీట్ వంటివాటిపైనే కీలకంగా చర్చించామని అన్నారు. నవంబరు చివరి వారంలో ఈ కూటమి మరోసారి దిబ్రూఘర్‌లో భేటీ అవుతుందని అస్సాం పిసిసి అధ్యక్షుడు భూపేన్‌కుమార్ తెలి పారు. భూపేన్ కూటమికి అధ్యక్షుడుగా కూడా ఉన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి కూటమిని గద్దెదించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించి ఒకే ఒక్క అభ్యర్థిని విపక్ష కూటమినుంచి పోటీకి దించు తున్నట్లు తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపి వ్యతిరేకఓటు చీలకూడదన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశం తర్వాత రైజోర్‌దళ్ తాము వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఒక్కసీటు కూడా తమకు కావాలని డిమాండ్ చేయబోమని, అలయన్స్ నిర్ణయాలతోనే ఉంటామని ప్రకటించింది. రైజోర్‌దళ్ అధ్యక్షుడు ఎమ్మెల్యే అఖిల్‌గగోయ్ మాట్లాడుతూ 2024 ఎన్నికలు అత్యంత కీలకమైనవని దేశ చరిత్రలోనే అత్యంతప్రతిష్టాత్మక ఎన్నికలన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ మనుగడలను పరిరక్షించే ఎన్నికలుగా ఆయన చెప్పారు. 2024లో మళ్లీ ఎన్నికలకుగాని వస్తే మతవిద్వేషాలు పెరుగుతాయని, మతఛాందసవాదప్రభుత్వం ఏర్పాటవుతుందని గగోయ్ అన్నారు. 2016 నుంచి అధికారంలో ఉన్న బిజెపి మిత్రపక్షాలకు రానున్న ఎన్నికలు సవాల్ వంటివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎఐఎడిఎఫ్ ఇతర కీలక పార్టీలన్నింటినీ కలిపి ప్రస్తుత గ్రూప్‌గా తయారు చేసింది. రైజోర్‌దళ్, అసాం జాతీయ పరిషద్‌లు ఇప్పటికీ రాలేదు అయితే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పటిష్టంగా ఉమ్మడిగా పోటీచేసినా మొత్తం 50 సీట్లకే పరిమితం అయింది. 126 స్థానాల్లో గట్టిపోటీ ఇవ్వలేకపోయింది. మొత్తం 15 విపక్ష పార్టీలు కాంగ్రెస్ 27, సిపిఎం ఒకటి, రైజోర్‌దళ్ ఒకటి సభ్యులు మాత్రమే అసెంబ్లీలో ఉన్నారు. అయితే ఈసారి బిజెపికూటమికి గట్టి పోటీ ఇస్తామని తమ ఓటుబ్యాంకు విపరీతంగా మారిందని అన్నారు.



# మనీలాండరింగ్ కేసు.. ఛార్జ్‌షీట్‌లో ప్రియాంక గాంధీ పేరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** నగదు అక్రమ చలామణీ అభియోగాలతో దళారి సంజయ్ భండారీపై నమోదు చేసిన ఓ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ పేరును తొలిసారి ప్రస్తావించింది. అయితే ప్రియాంకను నిందితురాలిగా మాత్రం పేర్కొనలేదు. ఇదే ఛార్జిషీట్‌లో ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరు కూడా ప్రస్తావించింది. భండారీ తన అక్రమ ఆర్జనతో లండన్‌లో దక్కించుకున్న '12 బ్రియాన్‌స్టోన్ స్క్వేర్' అనే ఇంటికి వాద్రా మరమ్మతులు చేయించారని, అందులో నివాసం కూడా ఉన్నారని ఇడి ఆరోపించింది. బ్రిటన్‌కు చెందిన సుమిత్ చడ్డా అనే వ్యక్తి వాద్రాకు ఈ వ్యవహారంలో సహకరించారని పేర్కొంది. ఈ మేరకు సుమిత్‌తో పాటు వాద్రాకు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన చెరువథుర్ చకుట్టి థంపిపై తాజా అభియోగపత్రం దాఖలు చేశామని ఓ ప్రకటనలో వెల్లడించింది. అలాగే ఢిల్లీకి చెందిన ఒక రియల్ ఎస్టేట్ ఏజెంట్ ద్వారా రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ హర్యానాలో భూమిని దక్కించుకున్నారని ఆ ఛార్జ్‌షీట్‌లో దర్యాప్తు సంస్థ పేర్కొంది. 2006లో ఫరిదాబాద్‌లో ఆ వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం, 2010లో ఆ భూమిని అదే ఏజెంట్‌కు విక్రయించడంలో ప్రియాంక ప్రమేయం ఉందని ఇడి తన అభియోగాల్లో పేర్కొంది.

## ఖతార్‌లో 8 మంది భారతీయులకు ఊరట

# మరణశిక్షను జైలు శిక్షగా మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** గూఢచర్యం ఆరోపణలకు సంబంధించిన కేసులో భారత్‌కు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులకు ఖతార్‌లో మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. ఈ కేసులోఖతర్‌కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. మరణశిక్షను రద్దు చేస్తూ వారికి ఊరట కల్పించింది. వారికి శిక్షను తగ్గించి జైలు శిక్ష విధిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఖతార్ కోర్టు తీర్పును భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే వారికి ఎన్నేళ్ల శిక్ష విధించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. తీర్పుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదని, దీనిపై ఖతార్ అధికారు లతో చర్చిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ కేసులో తదుపరి చర్యలు చేపట్టేందుకు న్యాయ బృం దంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఖతార్ కోర్టు తీర్పును భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే వారికి ఎన్నేళ్ల శిక్ష విధించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. తీర్పుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై ఖతర్ అధికారులతో చర్చిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ కేసులో తదుపరి చర్యలు చేపట్టేందుకు న్యాయ బృందంతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. భారత్‌కు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులు అల్ దహ్రా సంస్థలో పనిచేస్తున్నారు. ఖతార్ సాయుధ దళాలకు శిక్షణ, ఇతర సేవలు అందించే ఈ సంస్థను ఒమన్‌కు చెందిన ఓ మాజీ వైమానిక దళ అధికారి నిర్వహిస్తున్నారు. అయితే భారత్‌కు చెందిన ఈ ఎనిమిది మందిని ఖతర్ అధికారులు 2022 ఆగస్టులో నిర్బంధంలోకి తీసుకున్నారు. సబ్‌మెరైన్ కార్యక్రమాల్లో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలతో వీరిని నిర్బంధించారు. అనంతరం ఈ కేసులో విచారణ జరిపిన అక్కడి న్యాయస్థానం ఆ ఎనిమిది మందికి మరణశిక్ష విధిస్తూ ఈ యేడాది అక్టోబర్‌లో తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై భారత విదేశాంగ శాఖ దోహాలో అప్పీలు దాఖలు చేసింది. ఈ అప్పీల్‌ను పరిగణనలోకి తీసుకుని వారి మరణశిక్షను రద్దుచేసి జైలుశిక్ష విధించింది. మరణశిక్ష పడిన వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ట్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్రకుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్‌గుప్తా, అమిత్‌నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ పాకాల విశాఖ వాసి.



# భారత జర్నలిస్టుల ఫోన్లలో పెగాసస్..

## ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** పెగాసస్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. అక్టోబర్‌లో ఆపిల్ నుంచి హ్యాక్ అలర్ట్‌లు వచ్చిన తర్వాత ఇద్దరు భారతీయ జర్నలిస్టుల ఫోన్లలో తాము పెగసస్ సాఫ్ట్‌వేర్‌ను గుర్తించినట్లు ఎన్‌జిఒ అమ్నెస్టీ ఇంటర్నేషనల్ గురువారం ప్రకటించింది.' ది వైర్' పత్రిక ఎడిటర్ సిద్ధార్థ వరదరాజ్ సహా మరో జర్నలిస్టు ఫోన్లను తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షించి వాటిల్లో పెగసస్‌ను ఉన్నట్లు తేల్చిందని వెల్లడించింది. ప్రభుత్వ మద్దతుతో జరిగే హ్యాకింగ్‌కు వీరి ఫోన్లు లక్ష్యంగా మారినట్లు ఆపిల్ నుంచి అక్టోబర్‌లో సందేశాలు వచ్చాయి. దీంతో వీరు తమ ఫోన్లను అమ్నెస్టీ ల్యాబ్‌కు పంపించారు. దీనిపై అమ్నెస్టీ సెక్యూరిటీ ల్యాబ్ అధిపతి డాన్చా ఓ సియార్బైల్ మాట్లాడుతూ 'జర్నలిస్టులు వారి విధులు నిర్వర్తిస్తున్నందుకు చట్టవిరుద్ధంగా వారి వ్యక్తిగత గోప్యత, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. తమ ప్రజల మానవ హక్కులను కాపాడడంతోపాటు చట్టవిరుద్ధ నిఘా నుంచి రక్షించాల్సి న బాధ్యత ప్రతి దేశంపై ఉంది' అని పేర్కొన్నారు. అక్టోబర్‌లో ఆపిల్ సంస్థ నుంచి పలువురు ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులకు హ్యాకింగ్ అలర్ట్‌లు వచ్చాయి. ఆ తర్వాత ఆపిల్ దీనిపై వివరణ ఇస్తూ 150 దేశాలకు ఇటువంటి సందేశాలు వెళ్లాయని చెప్పింది. కానీ అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రిక మాత్రం ప్రభుత్వమే ఆపిల్‌పై ఒత్తిడి తెచ్చి ఇటువంటి ప్రకటన చేయించిందని కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌ఒ గ్రూప్ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసింది. ఈ టెక్నాలజీని ఆ సంస్థ ప్రభుత్వాలకు మాత్రమే విక్రయిస్తుంది. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో 2017లో ఎన్ఎస్ఒ నుంచి కొన్ని పరికరాలను కొనుగోలు చేసింది. కేంద్రం మాత్రం పెగాసస్ కొనుగోళ్లను తిరస్కరించలేదు. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఒ గ్రూప్ రూపొందించిన ఈ స్పైవేర్‌ను కొన్ని దేశాలు వినియోగించుకుని, రాజకీయ ప్రముఖులు, జర్న లిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలపై నిఘా పెట్టినట్లు 2021 జులైలో అంతర్జాతీయ మీడియాలో కథనాలు రావడం తీవ్ర దుమారానికి దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు రాజకీయ నాయకులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఇలా దేశంలో దాదాపు 300 మంది ఫోన్లను పెగాసస్‌తో హ్యాక్ చేసినట్లు అప్పట్లో' ది వైర్' కథనం వెల్లడించింది. ఇది తీవ్ర వివాదం రేప డంతో పాటు పార్లమెంట్‌ను కూడా కుదిపేసిన విషయం విదితమే.

# భాషా పరిరక్షణ పేరిట విధ్వంసాన్ని ఉపేక్షించం

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్



**బెంగళూరు, డిసెంబర్ 28:** కన్నడ పరిరక్షణ పేరిట ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడాన్ని ఉపేక్షించబోమని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ హెచ్చరించారు. రాష్ట్ర భాషను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వాణిజ్య, వ్యాపార సంస్థల నామఫలకాలపై కనీసం 60 శాతం కన్నడ ఉండేలా చూడాలంటూ స్థానికంగా తీసిన ర్యాలీలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. మరోవైపు కర్ణాటక రక్షణ వేదికె అధ్యక్షుడు టిఎ నారాయణగౌడ సహా 29 మంది కార్యకర్తలకు బెంగళూరులోని మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కన్నడ కోసం పోరాడుతున్న వారికి మేం వ్యతిరేకం కాదు. వారిని గౌరవిస్తాం. అయితే విధ్వంసానికి పాల్పడితే ప్రభుత్వం కళ్లు మూసుకోదు. వారు నిరసన వ్యక్తం చేయవచ్చు. కానీ ఆస్తులకు నష్టం కలిగించడం ఆమోదయోగ్యం కాదు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి పెట్టుబడిదారులు ఇక్కడికి వచ్చారు. ప్రజలు తమ జీవనోపాధి కోసం ఇక్కడ నివసిస్తున్నారు. ఈ పరిణామాలు వారిలో భయాందోలనలు కలిగించకూడదు. కన్నడ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం. అధికారిక కార్యకలాపాలు రాష్ట్ర భాషలోనే ఉండాలని ముఖ్యమంత్రి కూడా మమ్మల్ని ఆదేశించారు. 60 శాతం కన్నడ విషయంలో ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. దీన్ని ఉల్లంఘించినవారికి నోటీసులుజారీచేయడం వంటి మార్గాలు ఉన్నాయి అని మీడియాతో డికె అన్నారు. ఇదిలా ఉండగా నామఫలకాల విషయంలో టిఎ నారాయణగౌడ యలహంక సమీపంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలోనే కొన్ని చోట్ల ఆంగ్లంలో ఉన్న నామఫలకాలను ఆందోళనకారులు రాళ్లు రువ్వి ధ్వంసం చేశారు. మరికొన్ని చోట్ల వాటిని బలవంతంగా తొలగించారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను నియంత్రించారు. ఆయా ఘటనలో దాదాపు 500 మందిని అదుపులోకి తీసుకున్నారు. యలహంకలో అరెస్టయిన నారాయణగౌడ తదితరులను గురువారం తెల్లవారుఝామున 5 గంటలకు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు.

# మధ్యప్రదేశ్ ప్రైవేట్ బస్సులో మంటలు: 13 మంది మృతి



**భోపాల్, డిసెంబరు 28:** మధ్యప్రదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. బస్సు ట్రక్కు ఢీ కొని, ఓ ప్రైవేట్ బస్సులో తీవ్ర మంటలు చెలరేగాయి. దాంతో 13 మంది అగ్నికి ఆహుతయ్యారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో మధ్యప్రదేశ్‌లోని గుణ పట్టణంలో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం, గుణ-ఆరోన్ రహదారిపై ఓ ప్రైవేట్ బస్సు ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొన్నది. దాంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో మొత్తం 13 మంది సజీవ దహనమయ్యారు. మరో 17 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఈ ఘోరం సంభవించినట్లు తెలుస్తోంది. బస్సు ట్రక్కును ఢీకొనడంతో ఈ దారుణం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒక్కసారిగా చెలరేగిన మంటలతో బస్సులో నిద్రిస్తున్న 13 మంది ప్రయాణికులు నిద్రలోనే సజీవ దహనమయ్యారు. మరో 17 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను పోలీసులు సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో 17 మంది చికితనస పొందుతున్నారని గుణ జిల్లా కలెక్టర్ తరుణ్ రాఠీ తెలిపారు. ఈ ప్రమాదంలో 13 మంది చనిపోయినట్లు ఆయన వివరించారు. ఈ ఘటనలో చనిపోయిన వారి వివరాలు, వారిని గుర్తించే పనిలో అధికార యంత్రాంగం పూర్తిగా నిమగ్నమైందని కలెక్టర్ తెలిపారు. మంటల్లో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని, వాటిని గుర్తుపట్టేందుకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ప్రమాద స్థలం నుంచి మృతదేహాలను మార్చురీకి తరలించినట్లు చెప్పారు. ఈ ఘోర ప్రమాదానికి గత కారణాలపై విచారణ జరుగుతోందని ఆయన అన్నారు. అయితే ఈ ప్రమాదం సంభవించిన సమయంలో బస్సులో మొత్తం 34 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఓ పోలీసు అధికారి వివరించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా, మరో 13 మంది ప్రాణాలు విడిచారు. 17 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు ఆయన తెలిపారు. ఈ ఫైర్ యాక్సిడెంట్‌పై మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ స్పందించారు. మృతుల కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. ఈ ప్రమాదంపై ఇంకా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు.

# కరోనా కాలంలో కర్ణాటక బిజెపి ప్రభుత్వం వేలకోట్ల అవినీతి

## ఆధారాలు ఉంటే విచారణ కమిటీకి ఇవ్వాలి: సిద్దరామయ్య

**బెంగళూరు,డిసెంబర్ 28,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరోనా కాలంలో యడ్యూరప్ప ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసి అక్రమాలకు పాల్పడిందని కేంద్రమాజీ మంత్రి ప్రస్తుతం విజయపుర ఎంఎల్ఎ బసవనగౌడ పాటిల్ యత్నాళ్ చేసిన ఆరోపణ లకు ఏమైనా ఆధారాలు ఉంటే వెంటనే విచారణ కమిషన్‌కు సమర్పించాలని సిఎం సిద్దరామయ్య కోరారు. ఆయన గురువారం బెంగళూరు కెపిసిసి కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్‌పార్టీ సంస్థాపన దినోత్సవం సభలో మాట్లాడారు. 40వేలకోట్లు అక్రమాలు జరిగాయని యత్నాళ్ ఆరోపించారు. ఒక మాస్కు 45రూపాయల వెల ఉంటే 485రూపాయల లెక్కచూపారు. కరోనా రోగుల చికిత్స ఉచితం అంటూనే ఒక్కో రోగికి 8నుంచి 10లక్షల బిల్లు చూపారు. కరోనా బెడ్లుకు ఒక్కోదానికి 20వేల రూపాయల ధర చూపారు. మాపార్టీ వారైతేనేం వేరే వారైతే ఏం అక్రమాలు జరిగిన మాట వాస్తవం అంటూ యత్నాళ్ ఆరోపణలు చేశారు. ఈ సమాచారాన్ని ఎక్కడైనా ధైర్యంగా వెల్లడి చేస్తామని యత్నాళ్ చేసిన వ్యాఖ్యలపై సిఎం స్పందించి విచారణ కమిషన్‌కు అన్ని దాఖలాలు సమర్పించాలని కోరారు. కాగా యత్నాళ్ చేసిన ఆరోపణల పట్ల ఇవాళ నగరంలో సమావేశం అయిన బిజెపి రాష్ట్ర కోర్‌కమిటి అతడిపైన ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని ఆరోపణల పట్ల కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసి యత్నాళ్‌కు నచ్చజెప్పాలని కోర్‌కమిటి తీర్మానం చేసిందని మాజీ ఉపముఖ్యమంత్రి అశ్వత్ నారాయణ మీడియాకు చెప్పారు. కన్నడ నామఫలకాలు పెట్టాలంటూ కర్ణాటక రక్షణా వేదిక బెంగళూరు ఎయిర్‌పోర్టు రోడ్డులో గొడవలు చేసి ప్రవేట్ ఆస్తులు ధ్వంసం చేయటం పట్ల సిఎం స్పందించారు. ఎవ్వరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు.

ప్రవేట్ ఆస్తులకు నష్టం కలిగిస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర చెప్పారు. ఎయిర్‌పోర్టు రోడ్డులో జరిగిన ప్రవేట్ ఆస్తుల ధ్వంసం పట్ల బెంగళూరు పోలీసులు రక్షణా వేదిక అధ్యక్షుడు నారాయణగౌడ తదితర 29 మంది పై పోలీసు కేసులు పెట్టారు. వీరిని 14రోజులపాటు జ్యూడిషియల్ కస్టడికి అప్పగించారు.



# మెరుగుపడని ఢిల్లీ వాతావరణం

## 134 విమాన సర్వీసుల్లో జాప్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఢిల్లీలో పొగ మంచు తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. గురువారం ఉదయం ఇక్కడ విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయింది. దాదాపు 134 విమాన సర్వీసుల్లో జాప్యం నెలకొంది. ఢిల్లీకి రాకపోకలు సాగించే జాతీయ, అంతర్జాతీయ విమానాలు వీటిల్లో ఉన్నాయి. మరోవైపు రైళ్ల రాకపోకలపై కూడా వాతావరణం ప్రతికూల ప్రభావం చూపుతోంది. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ సహా 22 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. పాలం విమానాశ్రయంలో 25 మీటర్లు, సఫ్దార్‌గంజ్‌లో 50 మీటర్ల దూరం మాత్రమే కనిపిస్తోంది. గురువారం ఢిల్లీ నగరంలో ఉష్ణోగ్రత కొన్ని చోట్ల 6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఉదయం 5.30 గంటల సమయంలో పొరుగున ఉన్న ఉత్తర ప్రదేశ్, హర్యానా, వాయువ్య రాజస్థాన్‌లో విజిబిలిటీ 25 మీటర్లు మాత్రమే. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఛండీగఢ్‌లలో 31వ తేదీ వరకు పొగమంచు అతితీవ్రంగా ఉండొచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. నగరవాసులకు డిసెంబర్ 31 తర్వాత కొంత ఉపశమనం లభించవచ్చని పేర్కొంది.

# నడిసముద్రంలో భారత నావికుడు అదృశ్యం!

**డెహ్రాడూన్, డిసెంబరు 28:** వాణిజ్యనౌకలో విధుల్లో ఉన్న ఒక నావికుడు అదృశ్యమయ్యారు. తుర్కియేలోని నౌకాశ్రయానికి వెళ్లే మార్గంలో నౌక నుంచి కనిపించకుండా పోయారు. దీనిపై నావికుడి కుటుంబం ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన అంకిత్ సక్లానీ ముంబయి సంస్థ ఎల్విస్ షిప్ మేనేజ్‌మెంట్‌లో నావికుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. డిసెంబరు 1న ఆ సంస్థలో చేరినట్టు అతడి భార్య పింకీ మీడియాకు వెల్లడించారు. డిసెంబరు 18 నుంచి తన భర్త గురించి ఎలాంటి వివరాలు తెలియడం లేదన్నారు.' నా భర్తకు నావికుడిగా 15 యేళ్ల అనుభం ఉంది. ఎల్విస్ సంస్థకు చెందిన నౌకలో ఈ నెల 18 నాటికి అతడు తుర్కియేలోని నౌకాశ్రయానికి చేరుకోవాలి. దానికంటే ముందు నుంచే నా భర్త నుంచి అనూహ్యమైన సందేశాలు రావడం మొదలైంది. కొత్త ఉద్యోగంలో చేరిన 10 రోజులు అంతా బాగానే ఉంది. ఆ తర్వాత నుంచి తాను కలత చెందానని, తాను తిరిగి రావాలనుకుంటున్నానని సమాచారం వచ్చింది. తనకు ఏదైనా జరిగితే సంస్థదే బాధ్యత అంటూ ఈ నెల 11న మరో సందేశం వచ్చింది. దాంతో నేను ముంబయికి చెందిన సంస్థను సంప్రదించాను. ప్రస్తుతం నౌక తుర్కియేకు వెళ్లే మార్గంలో ఉందని, ఈ నెల 18న అది అక్కడికి చేరిన తర్వాత అతడిని సంప్రదించడం వీలవుతుందని తెలిపింది. తుర్కియే చేరుకోవడానికి ముందే నా భర్త నౌక నుంచి సముద్రంలోకి దూకేశాడదని ఈ నెల 18న సంస్థ నుంచి నాకు కాల్ వచ్చింది' అని ఆమె మీడియా ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై నావికుడి కుటుంబం అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇంతకుముందు అతడి కోసం సముద్రంలో గాలిస్తున్నట్లు చెప్పిన సంస్థ ఇప్పుడు తమకు ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై సక్లానీ కుటుంబ సభ్యులు ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. దీనిపై వారు తుర్కియే ఎంబసీకి కూడా లేఖ రాశారు.

# నా స్నేహితుడు మోడీకి విజయం దక్కాలి: లోక్‌సభ ఎన్నికల వేళ పుతిన్



**మాస్కో, డిసెంబరు 28:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో పర్యటించాలని కోరుకుంటున్నట్లు ఆ దే అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఆయన్ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. వచ్చే యేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తన స్నేహితుడి (మోడీ) విజయాన్ని ఆకాంక్షించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా, మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్‌తో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.' వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున భారత్‌లో రాజకీయంగా బిజీ వాతావరణం ఉంటుంది. నేను నా స్నేహితుడి విజయాన్ని ఆకాంక్షిస్తున్నాను. ఆయన రష్యాలో పర్యటించాలని కోరుకుంటున్నా. నా ఆహ్వానాన్ని ఆయనకు అందించండి' అని జై శంకర్‌కు పుతిన్ వెల్లడించారు. ఆయన రష్యా వస్తే, వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అంశం ప్రస్తావనకు వచ్చింది. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోడీతో మాట్లాడానని చెప్పారు. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. పుతిన్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో భేటీ అయిన దృశ్యాలను జై శంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఆయన రష్యా వెళ్లిన సంగతి విదితమే.

రషా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తోంది. ఇది యుద్ధాల యుగం కాదని, రెండు దేశాల మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోంది. ఇదే విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై స్పష్టం చేస్తోంది. ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్ అనుకూల తీర్మానాల విషయంలో పశ్చిమ దేశాల ఒత్తిడి తట్టుకొని స్వతంత్ర వైఖరిని భారత్ ప్రదర్శించిన విషయం విదితమే.

# రామాలయ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించలేదు: శరద్ పవార్

**ముంబై, డిసెంబరు 28:** అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ దూరం కానున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఆయన స్పష్టతనిచ్చారు. ప్రారంభోత్సవానికి తనకు కేంద్రం నుంచి ఆహ్వానం అందలేదని చెప్పారు. ఈ మేరకు మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. వచ్చే యేడాది జనవరి 22న అయోధ్యలో పవిత్ర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ఈ ప్రారంభోత్సవానికి కేంద్రమంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నేతలు సహా ప్రముఖులకు కేంద్రం ఆహ్వానంపంపింది. ఈ నేపథ్యంలో రామాలయ ప్రారంభోత్సవానికి మీరు వెళుతున్నారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు తనకు ఆహ్వానం అందలేదని సమాధానమిచ్చారు.

# గిటార్ వాయించిన మేఘాలయ సిఎం

**షిల్లాంగ్, డిసెంబర్ 28:** నిత్యం ప్రజా సమస్యలతో క్షణం తీరిక లేకుండా ఉండే మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా కాస్త విరామం తీసుకున్నారు. ఓ సంగీత కచేరీలో పాల్గొన్న సిఎం గిటార్‌ను వాయిస్తూ అతిథులను ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. సిఎం సంగ్మాకు సంగీతం అంటే ఎంతో ఇష్టం. ఓ వేదికపై ఐరన్ మైడెన్ పాటకు ఆయన ఎలక్ట్రిక్ గిటార్‌ను వాయించి తన ప్రతిభను ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. గతంలో ఆయన ఎన్నో సందర్భాల్లో గిటార్ వాయించారు. వాటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. సంగీతం తనకు ఎనలేని సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా లోక్‌సభ మాజీ స్పీకర్, మేఘాలయ మాజీ సిఎం పిఎ సంగ్మా తనయుడైన కాన్రాడ్‌కు రాజకీయ చాణక్యుడనే పేరుంది. కొన్ని నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రెండోసారి సిఎం పీఠమెక్కారు.



# ఐసిస్ సానుభూతిపరులపై ఎన్ఐఎ ఛార్జిషీట్

**ముంబయి, డిసెంబరు 28:** దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారన్న అభియోగాలపై అరెస్టు చేసిన ఆరుగురు వ్యక్తులపై ఎన్ఐఎ ఛార్జిషీటు దాఖలుచేసింది. ఐసిస్‌కు అనుబంధంగా వీరంతా దేశంలో అశాంతిని రెచ్చగొట్టేందకు కుట్రలుచేస్తున్నట్లు ఎన్ఐఎ అభియోగాలు నమోదు చేసింది. మహారాష్ట్రలో గత జులైలో నిర్వహించిన దాడుల్లోనే వీరిని అరెస్టుచేసారు. 400 పేజీల ఛార్జిషీట్‌ను ప్రత్యేక ఎన్ఐఎ కేసుల కోర్టులో దాఖలుచేసారు. ఎన్ఐఎ కోర్టు న్యాయమూర్తి ఎకె లహోటి ఎదుట దాఖలు చేసిన పత్రంలో మొత్తం 16 మంది సాక్షుల వివరాలను కూడా నమోదు చేసారు. ఎన్ఐఎ ప్రకారం ఈ ఆరుగురికి ఇస్లామిక్ స్టేట్‌తో సంబందాలున్నాయని, యువతను ఉగ్రవాదంవైపు రెచ్చగొడుతున్నట్లు అభియోగాలు నమోదుచేసింది. అంతేకాకుండా యాంటీ ఇండియా అజెండాతో భారత్‌లో ముమ్మరంగా ప్రచారం చేస్తుందని ఎన్ఐఎ ఆరోపించింది. అందుకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను స్వాధీనంచేసుకున్నామన్నారు.

# కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి కాంగ్రెస్

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

## గాంధీభవన్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు



**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల కృషి ఫలితంగానే అధికారంలోకి వచ్చామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం 139వ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎఐసిసి కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటిష్ సామ్రాజ్యావాదాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. దేశంలో ప్రజలను ఐక్యంచేసి బ్రిటీష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్య తేవడంలో కీలక పాత్రను కాంగ్రెస్ పార్టీ వహించిందన్నారు. ఎంతోమంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములయ్యారని, కుటుంబాలను, ఆస్తులను త్యాగంచేసి యేళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారన్నారు. నెహ్రూ, గాంధీ, ఇందిన, రాజీవ్‌గాంధీల త్యాగాలను ఈ దేశం మరవదన్నారు. సోనియాగాంధీ, పివి, మన్మోహన్, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ లాంటి వాళ్ల దేశం కోసం నిరంతరం శ్రమించారి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా, పొన్నం ప్రభాకర్‌తోపాటు చాలా మంది మంత్రులు అయ్యారంటే కాంగ్రెస్ కృషి ఫలితం అన్నారు.

# బార్లా తెరుచుకుంటున్న బార్లు

## నిబంధనలు ఉల్లంఘిస్తున్న యజమానులు

## పట్టనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బార్ల యజమానులు నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఎక్సైజ్ చట్టంలో బార్ల నిర్వహణ వేళలు స్పష్టంగా నిర్దేశించారు. అయినప్పటికీ యజమానులు ఇవేమీ పట్టించుకోకుండా కేవలం వాటిలోని రాత్రి పగలు తేడా లేకుండా నిర్వహిస్తున్నారు. బార్ల నిర్వహణను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్లు తీసుకొని పట్టించుకోకుండా ఉంటున్నారనే విమర్శల సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో బార్లలో 24 గంటల పాటు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.

నిర్దేశిత సమయానికి మించి అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా బార్లలో జరుగుతున్న నిరంతర విక్రయాలకు కొందరు రాజకీయ పార్టీల నేతలు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ చట్టంలో బార్ల నిర్వహణ వేళలను స్పష్టంగా నిర్దేశించారు. ఉదయం 10 గంటల నుంచి రానరతి 12 గంటల వరకు బార్లలో మద్యం అమ్మకాలు జరపాల్సి ఉంటుంది.

అలాగే, మద్యం షాపులు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించుకోవడానికి అనుమతి ఉంది. అయితే, మద్యం షాపులు తక్కువగా ఉండటంతో చాలా మంది బార్లనే ఆశ్రయిస్తున్నారు. దీంతో బార్ల నిర్వాహకులు పెద్ద ఎత్తున మద్యం విక్రయాల ద్వారా భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణ సమయంలో మద్యం షాపులతో పోల్చితే 30 శాతం అదనంగా రేట్లు పెంచి విక్రయిస్తున్నారు. ఈ విధంగా మందు బాబుల జేబులను బార్ల నిర్వాహకులు గుల్ల చేస్తున్నారు.

# ఆర్టీసి సిబ్బందిపై దాడులు, దూషణలు సహించం

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం : సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లపై దాడులు, దూషణలు సహించమని టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారెవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగూడెం ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి, భద్రాచలంలో మహిళా కండక్టర్‌ను ప్రయాణికులు దూషించిన ఘటనపై సజ్జన్నార్ స్పందించారు. ఈ మేరకు గురువారం ఆయన ట్వీట్ చేస్తూ టీఎస్ ఆర్టీసీకి సిబ్బంది వెన్నెముక అనీ, వారు అనునిత్యం నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రతీ రోజు లక్ష మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి స్కీమ్ అమలులోనూ కీలకపాత్ర పోషిస్తున్నారనీ, సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ అయిన సిబ్బందిని కొందరు దూషించడం, దాడులు చేయడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలను టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం సహించదనీ, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ఈ ఘటనలపై స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి విచారణ చేపట్టారని తెలిపారు. ప్రయాణ సమయంలో ప్రతీ ఒక్కరూ సిబ్బందికి సహకరించి క్షేమంగా గ్యమస్థానాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సహకరించాలని కోరుతున్నామని చెప్పారు.

# సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ఆరు గ్యారంటీల అమలుకే దరఖాస్తుల స్వీకరణ

## ప్రజాపాలన సభలో మంత్రి దామోదర రాజనర్సింహా



ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి బ్యూరో/ జోగిపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీల అములుకే ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం జిల్లాలోని సంగారెడ్డి పట్టణం, చౌటకూరు మండలంలోని శివంపేట, అందోల్ మండలంలోని అల్మాయిపేట, సంగుపేట గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ ప్రజా సంక్షేమాలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించుకున్నా అమలుచేసే బాధ్యత అధికా రులపైనే ఉంటుందని గుర్తుచేశారు. అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ఇందిరమ్మ రాజ్యాన్ని మరో మారు చూపిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్‌పి రూపేష్ చెన్నూరి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ అభయ హస్తం

### సంక్షేమ పథకాలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను అంద చేస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహా పేర్కొన్నారు. అందోలు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. అందోలులోని అల్మాయిపేట, సంగుపేట గ్రామాల్లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అధికారం చేపట్టిన వారంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం పదిలక్షల వరకు వైద్య ఖర్చులు భరించేలా నిర్ణయం తీసుకుని అమలు చేసినట్లు తెలిపారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, అందుకే ఇచ్చిన హామీ మేరకు కచ్చితంగా ఆరు గ్యారంటీలను అమలు చేయాలే ధృడసంకల్పంతో తమ ప్రభుత్వం ఉన్నదని స్పష్టం చేశారు.

### యువతకు ఉపాధికోసం కూడా..

అల్మాయిపేటలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభలో పలువురు యువకులు చదువుకొని ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దామోదర్ దష్టికి తీసుకురాగా యువతను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. అందోలు నియోజకవర్గంలో కూడా యువతకు ఉపాధి కల్పించే నిమిత్తం పలు పరిశ్రమలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని మంత్రి రాజనర్సింహా పేర్కొన్నారు.

### మంత్రి సుడిగాల పర్యటన

సంగారెడ్డి జిల్లాలో మంత్రి దామోదర్ రాజనర్సింహా సుడిగాలి పర్యటన చేశారు. అర్హులైనవారికి ఆరు గ్యారంటీ పథకాలు అందచేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని సంగారెడ్డి, చౌటకూరు మండలం శివంపేట, అంగడిపేట, అందోలు మండలం అల్మాయిపేట, సంగుపేట, టేక్మాల్ మండలం చీలపల్లి, అల్లాదుర్గం మండలం రాంపూర్, రేగోడు మండలం టి.లింగంపల్లి, రాయికోడు మండలం సింగీతం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు.

# 9.61 లక్షల చలాన్ల చెల్లింపులతో రూ.8.44 కోట్ల ఆదాయం

## పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపునకు విశేష స్పందన

## మొరాయిస్తున్న సర్వర్, జనవరి 10 వరకు గడువు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల చెల్లింపునకు వాహనదారుల నుంచి విశేష స్పందన లబిస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9.61 లక్షల చలాన్ల చెల్లింపులతో రూ.8.44 కోట్ల ఆదాయం లభించిందని రవాణా శాఖ వర్గాలు వెల్లడించాయి.

హైదరాబాద్ పరిధిలో 3.54 లక్షల చలాన్ల ద్వారా రూ.2.62 కోట్లు, సైబరాబాద్ పరిధిలో 1.82 లక్షల చలాన్ల చెల్లింపు ద్వారా రూ.1.80 కోట్లు, రాచకొండ పరిధిలో 93 వేల చలాన్లకు రూ.76.79 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.

చెల్లింపుదారుల సంఖ్య భారీగా ఉండటంతో తరచూ సర్వర్ హ్యాంగ్ అవుతోంది. పెండింగ్ చలాన్లపై భారీ డిస్కౌంట్ ప్రకటిస్తూ గత మంగళవారం జీవో విడుదలైంది. ఈ మేరకు రవాణా శాఖ కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వులలో ఈ ఆఫర్ వచ్చే నెల పదో తేదీ వరకు ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. టూ వీలర్లు, త్రీ వీలర్లపై 80 శాతం, ఫోర్ వీలర్లు, హెవీ వెహికిల్స్‌పై 60 శాతం డిస్కౌంట్ ప్రకటించింది.

ఆర్టీసీ బస్సులకు 90 శాతం రాయితీ ఇచ్చింది. గత నెలాఖరు వరకు పెండింగ్ చలాన్ల సంఖ్య 2 కోట్లకు చేరుకుందని అంచనా. ఈ నేపథ్యంలో మరోమారు రాయితీ ప్రకటించారు. జనవరి 10 వరకు నిర్దేశించిన నిర్ణీత వ్యవధిలో చలానాలు చెల్లించిన వారికే ఈ రాయితీ వర్తించనుంది.

# జిల్లాలపై రేవంత్‌రెడ్డి సర్కార్ పునఃసమీక్ష!

## సరిహద్దుల మార్పులు, చేర్పులకు కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం పునర్విభజన చేసి ఏర్పాటు చేసిన 33 జిల్లాలపై పున:సమీక్షించాలనినరేవంతరెడ్డి సర్కార్ భావిస్తోంది. ఈ విషయంలో అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించిన తదుపరే తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతం ఉన్న జిల్లాలను ఇప్పుడు ఉన్నట్లుగానే కొనసాగించాలా లేక ఏమైనా సవరించాలా అనేదానిపై ఈ ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జిల్లాల ఏర్పాటు ఇష్టానుసారం జరిగిందని చెబుతున్న నేపధ్యంలో దీనిపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. జిల్లాల పునర్విభజనలో ఒక అసెంబ్లీ నియోజకవర్గం రెండు, మూడు జిల్లాల పరిధిలోకి వెళ్లింది. ఇదే విధంగా మండలాలు సైతం ఇదే పరిస్థితి ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా, వీటిని సరిచేసే దిశగా చర్యలు తీసుకోనుంది. దీనికి సంబంధించి జిల్లాల సరిహద్దుల మార్పులు, చేర్పుల విషయంలో అధ్యయనం చేసేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాట్లు చేసే దిశగా ఆలోచన చేస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడైంది.

# ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో..


# సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని జిఎడి అధికారులు ఖండించారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఎవరైనా ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించినా, అసభ్యకరంగా మాట్లాడినా, దురుసుగా ప్రవర్తించినా, ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించినా, ఉద్యోగులపై చేయి చేసుకున్నా ఐపిసి సెక్షన్ల కింద చర్య తీసుకో బడుతుందంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హెచ్చ రించినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని జిఎడి అధికారులు వివరణ ఇచ్చారు.

# సింగరేణి సంపదను కాపాడుకుంటాం

## గుర్తింపు ఎన్నికల్లో పట్టంకట్టిన ప్రతి కార్మికుడికి కృతజ్ఞతలు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గల సింగరేణి సంపదను కాపాడుతామని ఎమ్మెల్యే, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీకి పట్టంకట్టిన సింగరేణి కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కూనంనేని సాంబశివరావు, అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

కష్టకాలంలో సింగరేణిని బ్రతికించుకోవాలనే పట్టుదలతో పోరాటాల సంఘమైన ఏఐటీయూసీకి వేలాది మంది ఓట్లు వేసి సుమారు 3వేల మెజారిటీతో గెలిపించారని, వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. సింగరేణి పరిధిలోకి కొత్తమైన్స్‌ను తీసకురావడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందించాలని కోరారు. ప్రతి కార్మికుడికి సొంత ఇల్లు సౌకర్యం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. సింగరేణి సంపదను దారిమళ్లించి, దుర్వినియోగం చేసిన సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్‌తోపాటు ఇతర అధికారులపైన న్యాయ విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి సంపద తరలిపోకుండా కాపాడుకుంటామని చెబుతూ.. గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయానికి పాటుపడిన ప్రతి ఒక్కరికీ కూనంనేని సాంబశివరావు, సీతారామయ్య, రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువుల కబ్జాలపై సకాలంలో నివేదిక సమర్పించనందుకు

# కోర్టుకు ఐఎఎస్ అధికారులు రోనాల్డ్ రోస్, అనుదీప్ క్షమాపణలు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** చెరువుల కబ్జాలకు సంబంధించి కోర్టుకు సకాలంలో నివేదిక సమర్పించడంలో విఫలమైనందుకు ఇద్దరు ఐఎఎస్ అధికారులు హైకోర్టుకు క్షమాపణలు చెప్పారు.

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్న చెరువులను రక్షించేందుకు చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని, తగు ఆదేశాలు జారీ చేసి చెరువులను కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని 2007 లో అందిన లేఖను హైకోర్టు సుమోటోగా విచారిస్తోంది. ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)గా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాధే ధర్మాసనం గతంలో పలుమార్లు విచారిం చింది. విచారణ సందర్భంగా కోర్టు కమిషనర్‌గా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమర్పించిన నివేదికను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని హైకోర్టు గతంలో సూచించింది.

ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోవడంతో స్వయంగా కోర్టుకు హాజరై క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు బుధవారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ డి అనుదీప్ కోర్టుకు హాజరై క్షమాపణలు చెప్పారు. తదుపరి విచారణకు ఇద్దరు అధికారులకు కోర్టు మినహాయింపునిచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ప్రతివాదుల వాదనలు విన్న ధర్మాసనం ఆక్రమణల తొలగింపు చర్యల నివేదికను పరిశీలించడం కోసం విచారణను జనవరి 22 కి వాయిదా వేసింది.

## చెప్పేవి శ్రీరంగనీతులు..

## చేసేవి పనికిమాలిన పనులు

### సిఎం రేవంత్‌రెడ్డిపై బిజెపి ట్వీట్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిజెపి విమర్శలు గుప్పించారు. ఈ మేరకు బిజెపి ట్విట్టర్‌లో పలు అంశాలను ట్వీట్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి గత కొద్ది రోజుల క్రితం మాట్లాడుతూ తన కాన్వాయ్‌తో వెళ్లే సమయంలో నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని, ఎక్కువ సేపు ట్రాఫిక్ నిలపవద్దని, తాను బయలుదేరే కొద్ది సమయం ముందే ఆపితే చాలు అని సూచించారు. అదేవిధంగా అప్పులు ఉన్నాయని ఎక్కువ ఖర్చులు చేయవద్దని అధికారులకు సూచించారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కనిపిస్తుందన్నారు. ఇందుకు సంబంధించి చెప్పేవి శ్రీరంగనీతులు, చేసేవి పనికిమాలిన పనులు అంటూ ట్వీట్ చేశారు. అర్భాటాలు వద్దు ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సిఎం చెప్పారని కానీ భారీ కాన్వాయ్‌తో రేవంత రెడ్డి వెళ్లుండగా, ట్రాఫిక్ జాంతో ఇబ్బంది పడుతున్నారని, దీనికి సంబంధించిన ఫొటోనే బిజెపి షేర్ చేసింది.

# మారుమూల విద్యార్థులకు ఓపెన్ వర్సిటీ ఎంతో ఉపయోగకరం

## దేశాభివృద్ధిలో మహిళలు ముందుంటున్నారు

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ స్నాతకోత్సవంలో

## యుజిసి ఛైర్మన్ ప్రొఫెసర్ జగదీష్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఛైర్మన్ ప్రొఫెసర్ జగదీష్ కుమార్ చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 25వ స్నాతకోత్సవం గురువారం యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగింది. స్నాతకోత్సవంలో జగదీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్నాతకోత్సవంలో మొత్తం 43 మందికి బంగారు పతకాలను అందజేశారు. వారిలో డిగ్రీలో 17, పీజీలో 26 బంగారు పతకాలు ఉన్నాయి. బంగారు పతకాలు పొందిన వారిలో 33 మంది మహిళలు ఉండగా.. 10 మంది పురుషులు ఉన్నారు. ఇద్దరు ఖైదీలు బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. ప్రొఫెసర్ విఎస్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్‌ను యూనివర్సిటీ ప్రధానం చేసింది. వాటితోపాటు 3 బుక్‌ప్రైజ్‌లు ప్రధానం చేశారు. మొత్తం 31,729 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వారిలో డిగ్రీ విద్యార్థులు 20,972 మంది ఉండగా.. పీజీ విద్యార్థులు 10,757 మంది ఉన్నారు. 148 మంది ఖైదీలు డిగ్రీ పూర్తి చేసుకున్నారని వీసీ సీతారామారావు తెలిపారు. వారిలో ఇద్దరు ఖైదీలకు గోల్డ్‌మెడల్ లభించాయని.. ఒకరికి బుక్ ప్రైజ్ లభించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా యూజీసీ ఛైర్మన్ ప్రొఫెసర్ జగదీష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం సరైన పంథాలో ముందుకు సాగుతుందన్నారు. ఓడీఎల్‌తోపాటు ఆన్‌లైన్ విద్య దేశవ్యాప్తంగా విద్యార్థులు జీవితాలను ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. వారిలో చాలా మంది విద్యార్థులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారని తెలిపారు. తల్లి ఇంటి పనిమనిషిగా, తండ్రి ఆటోడ్రైవర్‌గా లేదా రైతుగా ఉండే నేపథ్యాల నుంచి మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యా ద్వారా దేశం సామాజికంగా, సాంస్కృతికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది మహిళలేనని చెప్పడానికి తనకు ఎలాంటి సందేహం లేదని తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని చెంచుల స్థితిగతులపై సర్వే

## 424 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం నిల్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలోని నల్లమల ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న ఆదివాసీ చెంచుల జీవన విధానంపై చేపట్టిన సర్వే దాదాపు పూర్తయింది. కేంద్ర గిరిజనాభివృద్ధి మంత్రిత్వ శాఖ, ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర గిరిజన శాఖ అధికారులు అగస్టు నెలలో సర్వే ప్రారంభించారు. ప్రధానంగా నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలోని 88 చెంచు హేబిటేషన్లలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ జిల్లాల్లో 424 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం లేని గృహాలుగా గుర్తించారు. దీంతో పాటు, రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కూడా నివేదికలు తయారు చేయాలని కేంద్రం ఆదేశించింది. కాగా దేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ చెంచులు, గోండులు, కోయగుత్తులు, కొండారెడ్డిలు వివిధ రాష్ట్రాల్లో పలు పేర్లతో పిలవబడుతున్న ఆదివాసీ గిరిజనుల జీవన విధానం, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, కనీస మౌలిక సదుపాయల కల్పన కోసం ఇప్పటికే కేంద్రం 24 వేల కోట్ల రూపాయలు కేటాయించింది.

# వ్యూహాం చిత్రంపై ఇరుపక్షాల వాదనలు పూర్తి

## హైకోర్టు ఉత్తర్వులపై ఉత్కంఠ...

## ఆ చిత్ర సన్నివేశాలు కించపర్చేలా ఉంటే కోర్టును ఆశ్రయించవచ్చు

## లోకేష్ పిటిషన్‌ను కొట్టివేయండి

## ఆర్జీవి న్యాయవాది వాదనలు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** వ్యూహం చిత్రానికి అనుమతి రద్దు పిటిషన్‌పై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. హైకోర్టు ఉత్తర్వులపై ఉత్కంఠ నెలకొంది. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. చిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ తరపున సీనియర్ న్యాయవాది ఎంపి నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌ఈ ) అనుమతి ఉందని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే పరువు నష్టం కేసు దాఖలు చేసుకోవచ్చని, ఏకంగా చిత్రానికి మంజూరు చేసిన అనుమతిని రద్దు చేయాలనడం సరికాదని కోర్టుకు నివేదించారు. వ్యక్తులు లేదా వ్యవస్థలను కించపర్చేవిధంగా ఉంటే సివిల్ సూట్ దాఖలు చేసుకోవచ్చని విన్నవించారు. సుప్రీంకోర్టుతో పాటు రాష్ట్ర హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం కూడా పిటిషన్ వేసే అర్హతలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. అందుకు సంబంధించిన తీర్పులను నిరంజన్‌రెడ్డి కోర్టుకు సమర్పించారు. చిత్రంలో నిబంధనలకు విరుద్ధంగా సన్నివేశాలు ఉంటే సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు అభ్యంతరం చెప్పాల్సి ఉంటుందని, అలాంటి అభ్యంతరాలు లేకుండానే బోర్డు వ్యూహం చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్‌ను మంజూరు చేసిందని నివేదించారు. లోకేష్ పిటిషన్ విచారణ పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని, అందువల్ల పిటిషన్‌ను కొట్టివేయాలని నిరంజన్ రెడ్డి కోర్టును అభ్యర్థించారు. టిడిపి నేత నారా లోకేష్ తరపున న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు వాదించారు. ఈ చిత్రంలో టిడిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. జనసేన నేత పవన్ కళ్యాణ్‌ను కించపర్చేవిధంగా సన్నివేశాలు ఉన్నాయని, కేవలం రాజకీయ ఎజెండాతో, ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లబ్ధి చేకూర్చేందుకే చిత్రాన్ని నిర్మించారని నివేదించారు. అంతేగాక గతంలో చాలా సార్లు తాను జగన్ అభిమానినని ఆర్జీవీ చెప్పుకున్నారని, అందువల్ల వ్యూహం చిత్రం విడుదల కాకుండా అనుమతి రద్దు చేయాలని నివేదించారు. ఈ చిత్రం ఈ నెల 29 న విడుదల చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**హైదరాబాద్ (ఆదిభట్ల) డిసెంబరు 28, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల కొంగరకలాన్‌లో గల శ్లోక కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశం ఈటల రాజేందర్ ఆధ్వర్యలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరై మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో అన్ని నియోజకవర్గంలో అత్యధిక ఓటింగ్ శాతం మన బిజెపికి నమోదైయిందని తెలిపారు. 2018లో ఒక్క సీటు గెలిచిన బిజెపి పార్టీ నాలుగు నెలల వ్యవధిలోనే జరిగిన పార్లమెంట/ ఎన్నికల్లో నాలుగు ఎంపి సీట్లు గెలిచిందని గుర్తు చేశారు. ఎప్పుడు గెలవనటువంటి మహబూబ్‌నగర్‌లో కూడా బిజెపి గెలవడం గొప్ప విశేషంగా చెప్పారు. అని నియోజకవర్గాలలో బిజెపి ప్రధాన ప్రత్యర్థులుగా ఉందన్నారు. 2023లో కాంగ్రెస్ బిజెపిపై దుష్ప్రచారం ప్రచారం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 8 అసెంబ్లీ సీట్లకు ఏడు ఉత్తర తెలంగాణలోనే గెలవడం ఎంతో గొప్ప విశేషమైని తెలిపారు. ఒక సర్వే ప్రకారం దాదాపు అన్ని నియోజకవర్గంలో ఓటింగ్ 15 నుంచి 27శాతం వరకు పెరిగిందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో ఎటు వెళ్లిన ఎంపి ఎలక్షన్‌లో ముఖ్యమైన ఎంపిలు కచ్చితంగా బిజెపి గెలుస్తుందని ప్రజలు దీమా వ్యక్తం చేశారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత నాయకుల్లో అంతరంగా ప్రేమించే వ్యక్తుల్లో నరేంద్ర మోడీ మొదటి స్థానంలో ఉన్నారని మనసుకు సమస్యలు పరిష్కరించడానికి ముందుండే వ్యక్తి నరేంద్ర మోడీ అని తెలిపారు. 100 సంవత్సరాల నుంచి పూర్తి కాలేని రామ మందిరం నిర్మించడంలో నరేంద్ర మోడీ వల్లే సాధ్యమైందని తెలిపారు. ఆ దేశ ఆర్థిక పరిస్థితులు కూడా 2014లో 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థా ప్రస్తుతం ఆరో స్థానంలో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఈటల రాజేందర్‌తో పాటు బిజెపి అగ్రనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రభుత్వం

### ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన ప్రజాపాలన ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), డిసెంబరు 28 :** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నది దొరల ప్రభుత్వం కాదని, ప్రజలే ప్రజల కోసం ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీ పథకాల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామంలో స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి దరఖాస్తులను స్వీకరించడానికి కాంగ్రెస్ ఆవిర్భావం రోజున ప్రజాపాలన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం శుభ పరిణామన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28న ఈ రోజునే ఆరు గ్యారంటీ పథకాల ధరఖాస్తుల స్వీకరణ కోసం చేపట్టిన ప్రజాపాలన ప్రారంభం కావడం దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లికించబడుతుందన్నారు.

రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలైన ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా పథకాలు అంకితభావంతో అందించేందుకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన నేటి నుంచే ప్రారంభమైందని, ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి దరఖాస్తులను స్వీకరించడానికి కాంగ్రెస్ ఆవిర్భావం రోజున ప్రజాపాలన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభినట్లు తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు గ్రామాల్లో సభలు పెట్టి పారదర్శకంగా దరఖాస్తుల స్వీకరణ చేసే విధంగా ఏర్పాట్లు చేయించినట్లు పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం వ్యక్తులకు, వర్గాలకు పరిమితం కాదు..ఇది అందరి ప్రభుత్వం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి, ఒక వ్యక్తులకు సంబంధించినది కాదని, రాష్ట్ర ప్రజలందరి ప్రభుత్వమని భట్టి అన్నారు. తెలంగాణ రాష్ట్ర బిడ్డలేతే చాలు ఆరు గ్యారెంటీ పథకాల్లో అవకాశం కల్పిస్తామని ఈ విషయంలో ఎలాంటి రాజకీయ పక్షపాతం ఉండవన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా మా పార్టీలోకి వస్తేనే... మా పార్టీ కండువాలు కప్పుకుంటేనే.. సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పడంలాంట్టి బెదిరింపులు కాంగ్రెస్ పాలనలో ఉండవని స్పష్టం చేసిన భట్టి విక్రమార్క ఈ ప్రభుత్వంలో ఉన్న రెవెన్యూ, పోలీస్‌తో పాటు ప్రతి వ్యవస్థ నా కోసమే ఉందన్న భావన ప్రతి పౌరుడికి కలిగించే బాధ్యత ఇందిరమ్మ రాజ్యపాలనపై ఉంటుందన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంట లోపు రాష్ట్ర మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం కల్పించడానికి మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత ఆర్టీసీ బస్సు పథకం నేడు విజయవంతంగా అమలవుతోందని దీంతో రాష్ట్రంలోని కోట్లాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తాని యా, పంచాయతీరాజ్ కమీషనర్ హనుమంత్‌రావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ శృతిఓజా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతంపోర్టు, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, సిఇఓ దిలీప్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, సిపిఓ సౌమ్య, డిపిఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, ఎపిడి నీరజ, ఆర్డీఓ అనంతరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, తహాసీల్దార్ రవీందర్‌దత్తు, ఎంపీడీఓ మమతాబాయి, ఎంపీపీ బుర్ర రేఖా, జడ్పీటీసీ దాసుగౌడ్, వైస్‌ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు కిరణ్‌కుమార్‌గౌడ్, వెంకటేష్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లావణ్య, ఎంపీటీసీలు సౌమ్య, వెంకటేష్, బాలమణి, భాస్కర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌గౌడ్, పెద్దఅంబర్‌పేట అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# విభేదాలొద్దు.. కలిసి పనిచేయండి

### ఈటల, బండి కలిసి మీడియాతో మాట్లాడాలి: అమిత్‌షా ఆదేశం

### మీడియా సమావేశానికి బండి గైర్హాజరు




**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి నేతలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. పార్టీలో నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు, సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు, మీడియాకు ఇచ్చే లీకులపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర పర్యటనకు అమిత్ షా ఉదయం శంషాబాద్ ఏయిర్‌పోర్టు నుంచి నేరుగా నోవాటెల్ హోటల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శంషాబాద్ ఏయిర్‌పోర్టులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, నేతలు బండి సంజయ్, లక్ష్మణ్‌తో పాటు పలువురు నేతల స్వాగతం పలికారు. అక్కడి నుంచి నోవాటెల్ హోటల్‌లో రాష్ట్రానికి చెందిన ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశనం చేశారు. రాష్ట్రంలో ఇటీవల నేతలు వ్యవహరిస్తున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నేతల మధ్య నెలకొన్న కోల్డ్‌వార్‌పై ఆయన ప్రధానంగా ఫోకస్ చేసినట్లు తెలిసింది. నేతల్లో సమన్వయం లోపించిందని, నేతలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారని, మీడియాలో వస్తున్న కథనాలను ప్రస్తావిస్తూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే సహించేది లేదని, మీడియాకు ఎలాంటి లీకులు ఇవ్వవద్దని ఆదేశించించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నేతలంతా కలిసి కట్టుగా పనిచేయాలని అమిత్ షా నేతలకు సూచించారు. ఇప్పటికే వర్గ విభేదాల కారణంగా అసెంబ్లీ ఎన్నికలలో నష్టపోయామని, పార్లమెంటు ఎన్నికల్లో అలా జరగవద్దని ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికలలో కనీసం 30 సీట్లు వస్తాయని ఆశించానని, కానీ అనుకున్న సీట్లు సాధించలేదన్నారు. లోకసభ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలని, రాష్ట్ర నుంచి అత్యధిక ఎంపి సీట్లు గెలిచేందుకు కృషి చేయాలన్నారు. సిట్టింగ్ ఎంపిలకే మరోసారి అవకాశం కల్పిస్తామన్నారు. మిగిలిన చోట్ల సర్వేల ఆధారంగా అవకాశం కల్పిస్తామని, అభ్యర్థులను త్వరగ ప్రకటించనున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు. అంతకు ముందు రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఫలితాలు, తాజా రాజకీయాలపై రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అమిత్‌షాకు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గత కంటే ఎక్కువ స్థానాలు, ఓటింగ్ శాతం పెరిగిందని, మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అయితే నేతల మధ్య సమన్వయం లోపం లేకుండా చూడాలని కిషన్‌రెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా పార్లమెంటు టికెట్ ఆశిస్తున్న నేతలు, వారి బలాబలాలు, సమర్థతతపై ఆరా తీశారు. నేతలు ఈటలరాజేందర్, బండి సంజయ్‌లు కలిసి మీడియా సమావేశం నిర్వహించాలని సూచించారు. కానీ మీడియా సమావేశంలో ఒక్క ఈటల రాజేందర్‌కు ఒక్కరే కనిపించడం గమనార్హం.

**బిజెపి శాసనసభ పక్షనేత ఎంపికపై చర్చ**

బిజెపి శాసనసభ పక్షనేత ఎంపికై అమిత్ షా సమావేశంలో చర్చ జరిగింది. బిసి సిఎం హామి ఇచ్చి నేపథ్యంలో ఫ్లోర్ లీడర్ బిసి ఎమ్మెల్యే ఉంటే బాగుటుందని షా అభిప్రాయపడినట్లు తెలిసింది. కాగా ఈ రేసులో బిసి ఎమ్మెల్యేలు రాజాసింగ్, పాయల్ శంకర్ ఉన్నారని సమాచారం.

**సిట్టింగ్ ఎంపిలకు అవకాశం**

కాగా హోటల్‌లో సీనియర్ నేతలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్‌తో అమిత్‌షా ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. నేతల మధ్య కోల్డ్‌వార్‌పై ఫోకస్ చేసిన నేపథ్యంలో ఈమేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పరస్పర విమర్శలు ఆపి పార్టీ కోసం పనిచేయాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశనం చేశారు.

**బిఆర్ఎస్ ఓడించాలనే కాంగ్రెస్‌కు ఓటేశారు: ఎంపి లక్ష్మణ్**

లోకసభ ఎన్నికల్లో 10 స్థానాలకుపైగా ఎంపి గెలుచుకుంటామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం ఎంపి డా.లక్ష్మణ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో జరిగిన బిజెపి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో అమిత్ షా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేశారని చేశారన్నారు. లోకసభ ఎన్నికలకు అమిత్ షా శంఖారావం పూర్తించారన్న లక్ష్మణ్ బిఆర్ఎస్‌ను ఓడించాలనే ఓడించాలనే కాంగ్రెస్‌కు ఓటేశారని కానీ అసలైన గెలుపు బిజెపిదేనన్నారు.

## గొర్రెల పంపిణీ పథకంలో రూ.2.10 కోట్ల గోల్‌మాల్

### రైతుల ఖాతాల్లో వేయాల్సిన డబ్బు బినామీ ఖాతాలకు మళ్లింపు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక గొర్రెల పంపిణి పథకంలో గోల్ మాల్ చోటు చేసుకోవడంతో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన గొర్రెలకు డబ్బును రైతుల ఖాతాలకు వేయకుడా బినామి ఖతాలకు వేయడంతో రైతుల ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో ఉన్న తెలంగాణ ప్రభుతం తెలంగాణ రైతులకు గొర్రెలు పంపిణి చేసేందుకు నిర్ణయించగా గత అగస్టులో కొండాపూర్‌కు చెందిన సయ్యద్ మోయిద్‌కు చెందిన లోలోనా దిలైవ్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం మొయిద్ పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవ సాయిలు పలు రాష్ట్రాల్లో పరిశీలించి చివరకు ఏపీ రాష్ట్ర పల్నాడు, ప్రకాశం, గుంటూరులకు చెందిన 18 మంది మంది రైతుల నుంచి 133 యూనిట్ల గొర్రెలను కొనుగలు చేశారు. కొనుగోలు చేసిన రైతులకు చల్లించాల్సి డబ్బును రైతుల ఖాతాల్లోకి వేసే భాధ్యతను పశుసంవర్థక శాఖ అధికారులకు కాంట్రాక్టర్ మొయిద్‌కు అప్పగించారు. దీంతో మొయిద్ పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవ సాయిలు కలిసి బినామీ అకౌంట్లు తయారు చేసి మొత్తం రూ.2 కోట్లట 10 లక్షల నగదును సొంత ఖాతాల్లో జమచేసుకున్నాడు. కాగా బినాబి ఖాతాల్లోకి మళ్లించినట్లు గుర్తించిన రైతులు గచ్చిబౌలి పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గచ్చిబౌలి పోలీసులు మొయిద్‌తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్, కేశవ సాయిలు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**నాచారం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతున్న వనపర్తి జిల్లాకు చెందిన విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. బాత్ రూంలో చున్నీతో ఉరివేసుకున్న విద్యార్థినిని కళాశాల సిబ్బంది స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనాస్థలానికి చేరుకున్న మేడిపల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. ఆత్మహత్య చేసుకుందా లేక ఇంకా ఏమైన సమస్యలతో ఉరివేసుకుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## గిరిజన స్పోర్ట్స్ స్కూళ్లలో కోచ్‌ల నియామకం

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ మోడల్ స్పోర్ట్స్ స్కూళ్లలో స్పోర్ట్ కోచ్‌లుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను అహ్వానిస్తోంది. ఈ పోస్టులను ఔట్ సోర్సింగ్ పద్దతిన నియమించనున్నారు.

ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణలోని కొత్తగూడెం జిల్లా కిన్నరసాని మోడల్ స్పోర్ట్ స్కూల్ (బాలురు), కాంచనపల్లి మోడల స్పోర్ట్స్ స్కూల్ (బాలికలు), మహబూబ్‌నగర్ జిల్లా కొత్తగూడ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ (బాలురు)లో ఔట్ సోర్సింగ్ పద్దతి ద్వారా స్పోర్ట్స్ కోచ్‌లను భర్తీ చేయనున్నారు.

అర్చెరీ, వాలీబాల్, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్‌లలో ఒక సంవత్సరం ఎన్ఎస్, ఎన్ఐఎస్ డిప్లొమో కోర్సు పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.



## బెంగళూరులో కలుసుకున్న డికె, చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 28:** కాంగ్రెస్ నేత, కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బెంగుళూరు ఏయిర్‌పోర్టులో కలుసుకున్నారు. గురువారం ఏయిర్‌పోర్టు ఆవరణలో వారు కొద్దిసేపు ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. తాజా రాజకీయ పరిస్థితుల గురించి వారు మాట్లాడినట్లు సమాచారం. నాగ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 139 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే క్రమంలో డికె శివకుమార్ బెంగుళూరు ఏయిర్‌పోర్టుకు వచ్చారు. అదే సమయంలో బెంగుళూరు మీదుగా కుప్పం వెళ్లే క్రమంలో నారా చంద్రబాబునాయుడు బెంగుళూరుకు చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు ఉండి టిడిపి శ్రేణులతో ముచ్చటించారు.

## ఇక దేశమంతా 24 x 7 కరెంటు

>> జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఎన్ఇపి)ను రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈ ప్రణాళికలో స్పష్టం చేసింది. 2022-27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819 మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులో పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, థర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్టు ద్వారా 25,580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. వీటన్నింటికీ గాను 33,60,594 కోట్ల రూపాయల చొప్పున నిధులు అవసరం అవుతాయని వెల్లడించింది. కాగా దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూ వస్తోంది.

విద్యుత్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యం ప్రస్తుతం గరిష్ట డిమాండ్ కంటే రెట్టింపు స్థాయికి చేరుకుంది. దేశ వ్యాప్తంగా మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 416 గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లో సైతం ఇప్పటి వరకూ గరిష్ట డిమాండ్ 221 గిగావాట్లు మాత్రమే నమోదైనట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.

### వ్యవసాయ 'వర్సిటీలో డ్రోన్ అకాడెమీకి

## సివిల్ ఏవియేషన్ గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డ్రోన్ అకాడమీ ఏర్పాటుకు డైరక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ అకాడమిలో రైతులు, డిప్లొమో హోల్డర్లు, అగ్రి గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగ గ్రామీణ యువతకు అగ్రి డ్రోన్ పైలట్ శిక్షణ ఇవ్వనున్నారు. వీరికి 10 సంవత్సరాల పాటు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రిమోట్ పైలట్ ట్రెనింగ్ ఆర్గనైజేషన్‌ను స్థాపించడానికి ఇది మార్గం సుగమం చేస్తుంది. రాష్ట్రంలోని వరి, పత్తి, కంది, వేరుశెనగ, సోయాబీన్, నువ్వులు, కుసుమ తదితర పంటల కోసం డ్రోన్ ఆధారిత పురుగు మందుల పిచికారీ నిమిత్తం పంట-నిర్దిష్ట స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) అభివృద్ధిపై వ్యవసాయ విశ్వవిద్యాలయం పనిచేస్తోంది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖలోని జాతీయ కమిటీకి డ్రోన్ ఆధారిత పురుగు ముందులను పిచికారీ చేయడానికి పంట-నిర్దిష్ట ఎస్ఓపిల అభివృద్ధిపై వివరణాత్మక సమాచారం సమర్పించబడింది. డ్రోన్‌లపై విశ్వవిద్యాలయం యొక్క అగ్రి డొమైన్ నైపుణ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనం కోసం డ్రోన్ అకాడమీకి అనుమతి ఇచ్చినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## క్రికెట్‌లో బెంగళూరు ఎస్‌బిఐ జట్టు విజయం




**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఎస్‌బిఐ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్న మెంట్‌లో బెంగ ళూరు జట్టు విజయం సాధిం చింది. హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బిఐ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఉప్పల్‌లోని రాజీవ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐదు రోజుల పాటు జరిగిన ఈ క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. అవార్డులు, బహుమతి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొంబాయి ఎస్‌బిఐ కార్పొరేట్ కార్యాలయం డిఎండి, సిడిఒ ఒపి మిశ్రా పాల్గొన్నారు. బెంగుళూరు జట్టు అసాధారణ నైపుణ్యం ప్రదర్శించిందని, ఈ జట్టు కృషికి అభినందించారు. క్రీడలను ప్రోత్సహించడంలో ఎస్‌బిఐ నిబద్ధత కలిగి ఉందన్నారు. అలాగే టోర్నమెంట్‌కు స్ఫూర్తికి తోడ్పడిన వారి అత్యుత్తమ కృషికి గుర్తింపు లభించిందని తెలిపారు. బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్‌తో పాటు, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ సహా ఆటలోని వివిధ అంశాలలో రాణించిన వారికి వ్యక్తిగత ప్రశంసలు అందిచబడ్డాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేష్‌కుమార్, అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్‌చంద్ర ఝూ తదితరులు పాల్గొన్నారు.




# తొలిటెస్ట్‌లో భారత్ ఓటమి

### 32 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం

**సెంచూరియన్, డిసెంబరు 28:** దక్షిణాఫ్రికా జట్టుతో మొదటి టెస్ట్‌మ్యాచ్‌లో టీమిండియా ఘోరంగా ఓటమి పాలయింది. దక్షిణాఫ్రికా 32 పరుగుల తేడాతో భారత జట్టుపై విజయం సాధించింది. పేసర్లు రబాడా, బర్గర్లు చెల రేగడంతో విజయానికి దక్షిణాఫ్రికా చేరువయింది. 163 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన రోహిత్‌సేన 133 పరుగులకేక ఉప్పకూలింది. విరాట్ కోహ్లీ 76 పరుగులతో ఒంటరి పోరాటంచేసినా వృధాగా మారింది. జాన్సెన్ ఓవర్‌లోభారీ షాట్ ఆడిని కోహ్లీ బౌండరీ వదనద రబాడా చేతికి చికానకడు. దాంతోప్రొటిస్ జట్టు రెండు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆ ది. క్యం లో కి దూసుకువెళ్లింది. అరంగేట్రంలోనే బర్గర్ ఏడు వికెట్లతో మెరవగా రబాడా కూడా ఏడు వికెట్లతో సత్తా చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత టాపార్డరును కకావికలం చేసిన రబాడా రెండో ఇన్నింగ్స్‌లోనూ తడాఖా చూపించాడు. ఆతడికి బర్గర్ తోడవడంతో ఇండియా రెండు సెషన్లలోనే ఆలౌట్ అయింది. సఫారీలను 408 పరుగులకు కట్టడిచేసినభారత్ ఇన్నింగ్స్ ఆరంభం అయిన కాసేపటికే వికెట్‌నష్టపోయింది. కెప్టెన్ రోహిత్ డకౌట్ అయ్యాడు. ఆకాసేపటికే కుర్రాడు యశస్విజైస్వాల్‌ను ఐదు పరుగులవద్దనే బర్గర్ సూపర్‌డెలివరీతో బోల్తా కొట్టించాడు. 13పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయిన దశలో శుభ్‌మన్‌గిల్ 26, విరాట్‌కోహ్లీ18 పరుగులవదనదనే ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నంచేసారు. కానీ జాన్‌సేన్ అద్భుతమైన బంతితో గిల్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. బౌలింగ్‌కు సహకరించేపిచ్‌పై బర్గర్ రెచ్చిపోయాడు. వరుస బంతుల్లో సెంచరీ వీరుడు రాహుల్ నాలుగు, అశ్విన్‌ను ఎలాంటిపరుగులు చేయకుండానే ఔట్‌చేసి హ్యాట్రిక్ సాధించాడు. ఠాకూర్‌ను రెండు పరుగులవద్ద రబాడా ఔట్‌చేసి రోహిత్‌సేనను మరింతకష్టాల్లోకి నెట్టాడు. దాంతో సఫారీ గడ్డపై టెస్టు సిరీస్‌గెలవాలన్న భారత జట్టు ఇక సిరీస్ డ్రాచేసుకోవడంపై దృష్టిపెట్టాల్సి ఉంటుంది. మొదటి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 408 పరుగులకు ఆలౌట్ అయింది. రెండోరోజు భారత బౌలర్లకు పరీక్ష పెట్టిన ఓపెనర్ డీన్ ఎల్గార్ 287 బంతుల్లో 28 ఫోర్లతో 185 పరుగులుచేసి క్రీజులో పాతుకుపోయాడు. మార్కో జాన్సెన్ 84 నాటౌట్‌గా నిలిచాడు. వీరిద్దరూ కలిసి జట్టుకు భారీ స్కోర్ అందించారు. అయితే డబుల్‌సెంచరీ దిశగా దూసుకువెళుతున్న ఆతడిని శార్దూల్‌ఠాకూర్ ఔట్‌చేయడంతో భారత జట్టు ఊపిరి పీల్చుకుంది. ఆ వెంటనే గెరాల్డ్ కోట్జీ18 పరుగులవద్ద అశ్విన్ వెనక్కిపంపించాడు. ఆ తర్వాత వచ్చిన రబాడా ఒకటేపరుగుతోను, తర్వాత బర్గర్‌ను బుమ్రా బౌల్డ్‌చేసి సఫారీ ఇన్నింగ్స్‌కు ముగింపుచెప్పాడు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 702

### మరో ఆరుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 702 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఆరుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,10,891కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,73,448మంది కోలుకోగా 4097మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,346కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,287కి చేరగా, 80,23,456మంది వరకు కోలుకున్నారు. 1,48,566 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,14,659కి చేరింది. అందులో 68,39,795 మంది కోలుకున్నారు. 72,065 మంది మరణించారు.

# ఈ ప్రయాణం ఇలాగే సాగాలి...

## సెలబ్రేటింగ్ వెంకీ 75 ఈవెంట్‌లో చిరంజీవి

వెంకటేష్‌తో నాకు40 ఏళ్ల అనుబంధంఉంది.. సంపూర్ణ వ్యక్తిత్వానికి నిర్వచనం వెంకటేష్ అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. విక్టరీ వెంకటేష్ 75 సినిమాల ప్రయాణాన్ని పురస్కరించుకుని సెలబ్రేటింగ్ వెంకీ 75 పేరుతో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు..ఈ వేడుకలో చిరంజీవి మాట్లాడారు.. కొన్ని వేడుకలు ఎంతో మానసిక ఆనందాన్ని కల్గిస్తాయనాననరు.. అలాంటి వేడుకే ఇది అని అన్నారు. కథల ఎంపికలో ఒక సినిమాకు మరోసినిమాకు పొంతన లేకుండా ప్రయాణం చేస్తున్నారు వెంకీ అని అన్నారు. తన మల్లేశ్వరి నాకు ఇష్టమైన సినిమా అన్నారు. కుటుంబం ,



యాక్షన్ , ప్రేమ కథలు..ఇలా అన్ని రకాల సినిమాలుచేశారన్నారు. ఈ ప్రయాణం అప్రతిహతంగా సాగాలని కోరుకుంటున్నానని తెలిపారు. మేం కలిసి సినిమా చేయాలనేది తన కోరికగా , నా కోరిక కూడ మంచి కథ కుదిరితే నా సోదరుడు వెంకీతో సినిమా చేయటం అత్యంత ఆనందకర విషయం అవుతుందన్నారు. విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, గురువు కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన కలియుగ పాండవులుతోనా ప్రయణం స్టార్ట్ అయ్యిందన్నారు.. దాసరి నారాయణరావు, కె.విశ్వనాథ్ తదితర అగ్ర దర్శకులతో కలిసి పనిచేయటం అద్భుత అనుభవం అన్నారు. జనవరి 13న నా 75వ చిత్రం సైంధవ్ అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నా ప్రయాణంలో కుటుంబం అందించిన ప్రోత్సాహం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. చిరంజీవిగారితో కలిసి త్వరలో సినిమా చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు కె.,రాగవేంద్రరావు, నాని, రానా, సురేష్‌బాబు, అనిల్‌రావిపూడి, బాబీ, శైలేష్ కొలను, శ్రీవిష్ణు, బ్రహ్మానందం, ఆలీ, నిఖిల్, విశ్వక్ సేన్, అడివిశేష్, దామోదర ప్రసాద్, విజయ్‌భాస్కర్, ముప్పలనేని శివ, భీమనేని శ్రీనివాసరావు, బెల్లంకొండ సురేష్, రామ్ ఆచంట, గోపీ ఆచంట, టీజీ విశ్వప్రసాదన, అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల, వెంకట్ బోయనపల్లి, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహానీశర్మ , ఆండ్రియా, సైంధవ్ టీం తదితరులు పాల్గొన్నారు.



లేటెస్ట్ ఫోటో షూట్: యాషికా ఆనంద్

**దర్శకుడు రవికాంత్ పేరేపు దర్శకతనంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్.. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో రోషన్ కనకాల మీడియాతో మాట్లాడారు..**



**హీరో కావాలనే ఆలోచన మీదా? పేరెంట్స్‌దా?**

నాదే.. చిన్నప్పటి నుంచి నటుడు కావాలనేది నా కోరిక.. సినిమానుముందుకు తీసుకెళ్లే హీరోగా చేయాలనే నా కోరిక

# అదే నా కల..!

ఎప్పటినుంచో ఉండేది..అలా దర్శకుడు రవికాంత్‌ను కలవటం, ఆయనకి నాతో సినిమా చేయాలని అన్పించటంతో ఈప్రయాణం మొదలైంది.

**హీరో కావాలనే ఆలోచన మీదా? మీ అమ్మానాన్నలదా?**

నాదే..చిన్నప్పటి నుంచి నటుడు కావాలనేది నా కోరిక.. సినిమాను ముందకు తీసుకెళ్లే కథానాయకుడిగా చేయాలనే కోరిక ఎప్పటినుంచో ఉండేది.. అలా దర్శకుడు రవికాంత్‌ను కలవటం, ఆయనకి నాతో సినిమా చేయాలని అన్పించటంతో ఈ ప్రయాణం మొదలైంది.

**మీ తాతయ్య ఎంతో మందికి నటనలో శిక్షణ ఇచ్చేవారు కదా.. ఆ రకంగా నటనపై ఆసక్తి ఏర్పడిందా?**

నా బాల్యం అంతా దాదాపుగా తాతగారి యాక్టింఫ్ ఇన్‌స్టిట్యూట్‌లోనే గడిచింది. మేం ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంటే ఇన్‌స్టిట్యూట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేది.. సబ్ కాన్షియస్‌గా దాని ప్రభావం ఉంటుంది.. అయితే నాకు చిన్నిప్పటి నుంచి యాక్టింగ్ అంటే ఇష్టం.. అది తెలియని ఒక థ్రిల్ ఇస్తుంది... దాన్ని చేజ్ చేసుకుంటూనే ఇప్పటి వరకూ వచ్చాను.. ఇలాను కొనసాగిస్తాను.

**నటనలోశిక్షణ తీసుకున్నారా?**

తాతగారి దగ్గర రెండు నెలలపాటు శిక్షణ తీసుకున్నాను. తర్వాత లాస్ ఏంజిల్స్ లో ఒక కోర్సు పూర్తిచేశాను. పాండిచ్చేరిలో ఒక కోర్సు చేవాను.. అలాగే నాన్నతో చర్చించి కొనిన ప్రాక్టీస్ చేస్తుంటాను.

**మీకు నచ్చే జోనర్?.కొత్తగా చేయబోయే ప్రాజెక్టుల గురించి?**

ప్రత్యేకమైన జోనర్ అంటై ఏమీ లేదు.. మంచిసినిమా ఏదైనా ఇష్టం.. ప్రేక్షకులను ఎంగేజ్ చేసి ప్రతిసినిమా ఇష్టం . కథలు వింటున్నారు. నా దృష్టి అంతా బబుల్‌గమ్ విడుదల పైనే ఉంది.

# ధమన్‌చే 'రోటి కపడా రొమాన్స్' వీడియో సాంగ్

ప్రముఖ నిర్మాత లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్... హర్ష నర్రా, సందీప్ సరోజ్, సుప్రత్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు.. ఇటీవల విడుదల అయిన ఫస్ట్ డోస్ (టీజర్)కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం సెకండాఫ్‌లో భాగంగా . ఈసినిమాలోని అరెరె అరిరె.. లిరికల్ వీడియోను విడుదలచేశారు. ఆర్‌ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈ పాటకు రఘురామ్



సాహిత్యం సమకూర్చారు.. కపిలన్ ఆలపిం చారు.. ఈసందర్భంగా థమన్ మాట్లాడారు. ఇదొక వైవిధ్యమైన కథాంశంతో రూపొందు తోంద ని తెలిపారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా కన్పి స్తోంది. కాగా పాటతోపాటు చిత్రం కూడ హిట్ అవ్వాలని కోరు కుంటు న్నానని అన్నారు. తమన్‌చే ఈ పాట విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ, తమన్‌గారు మా పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. ఇదొక శుభసూచకంగా భావిస్తున్నామని తెలిపారు.. ఈచిత్రం నలుగురు స్నేహితుల మధ్య కథ అన్నారు.. వారి స్నేహం, ప్రేమ, భావోద్వేగాలు ఉంటాయన్నారు. అభిరుచి గల నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌తో కలిసి సృజన్ కుమార్ బొజ్జా ఈచిత్రాన్ని రాజీపడ కుండా నిర్మించారని తెలిపారు.. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుం టుందని నమ్మకంగా చెబుతున్నారు.

# 'పొట్టేల్' గుర్తుండిపోయేలా ఉంటుంది

తొలి ఇండిపెండెంట్ చిత్రం బంధం రేగడ్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాహిత్ మోత్కురి రెండో చిత్రం సవారీ..తో బాక్సాఫీసుప వద్ద హిట్ అందుకున్నారు. ఇపుడు తన మూడవ చిత్రం రాబోతోంది.. నిషా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంత్‌రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్‌కుమార్ బడిగే నిర్మించారు.. ఈచిత్రంలో యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో నటించారు.. ఈ రెండు బ్యానర్ల నుంచి ప్రొడక్షన్ నెంబర్ 1గా వస్తున్న ఈచిత్రానికి పొట్టేల్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు.. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ద్వారా టైటిల్‌ను లాంచ్ చేశారు... గ్రామీణ నేపథ్యంలో బోనాల ఉత్సవాలు, వేడుకల్లో మేకను బలి ఇవ్వటం, జోగిని రంగం ప్రదర్శించంటం వంటి వేడుకలను ఎమోషన్ పోస్టర్ ఆసక్తిగా ప్రజెంత్ చేసింది.. యూనిక్ కంటెంట్‌తో మోషన్ పోస్టర్ చాలా ఇంపాక్ట్‌ను క్రియేట్ చేసింది... యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల దంపతులుగా ఉత్సవాల్లో క్రతవులు నిర్వహిస్తూ కుమార్తెతో కలిసి కన్పించటం క్యూరియాసిటీని పెంచింది. ప్రణయ్ రెడ్డి వంగా మాట్లాడుతూ, పొట్టేల్ ఫస్ట్‌లుక్ వీడియో చాలా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉందన్నారు. ఈసినిమా షూటింగ్ చూడటానికి వికారాబాద్ వెళ్లానని, ప్రేక్షకులకు ఒక మంచి కథను చూపించానికి టీంయూనిట్ చాలా కష్టపడి పనిచేసిందన్నారు.. తప్పకుండా ఈసినిమా అందరికీ నచ్చి పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు.. యువచంద్ర బంధం రేగడ్‌లో చాలా చక్కని నటన కనబర్చారన్నారు. కార్యక్రమంలో అనన్య నాగల్ల, యువ చంద్ర కృష్ణ, దర్శకుడు సాయి సాహిత్, నిర్మాతలు నిశాంత్, సురేష్ తదితరులు మాట్లాడారు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.



# కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌కాంత్ కన్నుమూత



ప్రముఖ కోలీవుడ్ నటుడు, డిఎంకె పార్టీ నాయకుడు విజయకాంత్ (71) గురువారం ఉదయం కోవిడ్-19 తో మృతిచెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. గతనెలలో చెన్నైలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్య సమస్యల తో చికిత్స పొందుతున్న ఆయన కోవిడ్- 19కి సంబంధించిన టెస్టు నిర్వహించారు.. పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది... దీంతో రెండు రోజుల క్రితం చెన్నైలోని అంతర్జాతీయ హాస్పిటల్‌లో ఆయన చేరారు. వ్యాధకి వ్యతిరేకంగా పోరాడి కన్నుమూశారు.. 1079లో చిత్ర పరిశ్రమలో తన ప్రయాణాన్ని ప్రారంభించిన విజయ్ కాంత్ ఇనిక్కుం ఇలామై చిత్రంలో విలన్‌గా నటించారు.. తనదైన ముద్ర వేశారు.. 150కి పైగా సినిమాల్లో ఆయన హీరోగా నటించారు. ఆయన చాలా మందికి ఇష్టమైన వ్యక్తిగా నిలిచారు. కెప్టెన్ ప్రభాకర్, శివప్పు మల్లి, అమ్మన్ కోవిల్ కిజకాలే వంటి ప్రముఖ చిత్రాలు ఆయన అపారమైన ప్రేక్షకాదరణను తెచ్చిపెట్టాయి.

**ప్రముఖుల సంతాపం:**

కోలీవుడ్ నటుడు, డిఎంకె పార్టీ అధ్యఉడు విజయ్‌కాంత్ మృతికి సినీపరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఇదిలా ఉండగా, గురువారం తమిళనాడులోని అన్ని సినిమా థియేటర్లలో ప్రదర్శనలను రద్దుచేశారు. 1952 ఆగస్టు 25న మధురైలో జన్మించిన విజయ్‌కాంత్ 2005 సెప్టెంబర్ 14న డిఎండికె పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే.. 2005లో తొలిసారిగా ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2011లో ప్రతిపక్ష నేతగా నిలిచారు.. విజయ్ కాంత్, మధుర విరన్ లో చివరిసారిగా (2018)లో కన్పించారు.. విజయ్ కాంత్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు.. యాక్షన్ హీరోగా విజయ్‌కాంత్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు, తెలుగులో కూడ ఆయన సినిమాలు చాలానే విడుదల అయ్యాయి... ఆయన మృతికి సినీపరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు, నటులు సంతాపం తెలియజేశారు. ప్రముఖ25.8.1952లో మధురైలో జన్మించారని తెలిపారు.. నటుడిగా 100కు పైగాసినిమాల్లో నటించారని తెలిపారు. తెలుగు, హిందీ, భాషల్లో కూడ ఆయనచిత్రాలు వచ్చా యన్నారు. విజయ్‌కాంత్ గారి 100వ చిత్రం కెప్టెన్ ప్రభాకర్ అన్ని భాషల్లో బ్లాక్‌బస్టర్ అయ్యిం దన్నారు. ఆయన ది సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, చెన్నైలో 2000-2006 మధ్య కాలంలో అధ్యక్షునిగా ఉన్నారని పేర్కొన్నారు. విజయ్ కాంత్ మరణానికి సంతాపం తెలియ జేస్తున్నామని తెలిపారు. ఈమేరకు తెలుగుచలనచిత్ర వాణిజ్య మండలి గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్, తెలుగు చలన చిత్ర మండలి గౌరవ కార్యదర్శి టి.ప్రసన్నకుమార్,మూవీ ఆర్టిస్ట్ అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి సంతాపం తెలిపారు.

**సినీరంగానికి కెప్టెన్ విజయ్‌కాంత్: 'మా ఎపి' సంతాపం:**

సినీరంగంలో కెప్టెన్ స్థాయికి సంచలన నటుడు, తమిళ హీరో విజయ్‌కాంత్ ఎదిగారని మా ఎపి వ్యవస్థాకుడు ,దర్శకుడు దిలీప్‌రాజా పేర్కొన్నారు.. గురువారం విజయకాంత్ సంతాప సభను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించింది.. ఒకవైపు సినిమాల్లో రాణిస్తూ, మరోవైపు స్వయంగా తమిళనాడులో డిఎంకె పార్టీని స్థాపించి రాజకీయాల్లోనూ ఎదిగిన ప్రతిభాశాలి అని నివాళులర్పించారు.. ఆయన మృతికి మా ఏపి సానుభూతి వ్యక్తం చేస్తున్నట్టు దిలీజ్ రాజా తెలిపారు.

# 'సెటిల్‌మెంట్' విశేషాలు



సెటిల్ మెంట్ టైటిల్‌తో సినిమా తెనాలిలో రూపొందుతోంది.. జర్నలిస్టు జర్నీ గా సినిమాను రూపొందిస్తున్నట్టు దర్శకుడు అచ్చున శ్రీనివాస యాదవ్ తెలి పారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. ఇది ఒక కలం కథ అన్నారు. కాలచక్రంలో కన్పిస్తున్న ఒక విలేకరి మానసిక వ్యధ అన్నారు. . భారత రాజ్యాంగం జర్నలిస్టులకు నాలుగోస్టేటస్ ఇచ్చిన నేపథనయంలో విలేకరుల బతుకు చిత్రాన్ని బ్లాక్ అండ్ వైట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మిస్తున్నట్టు తెలిపారు. అందరూ కొత్తవాళ్లతోనే సెటిల్‌మెంట్ సిద్ధమవుతుందని తెలిపారు.. ఇందులో ఎంపిక చేసుకున్న నటీనటులు ఎవరికీ ఒక్క రూపాయి కూడ లంచం చెల్లించాల్సిన అవసరం లేదనాననరున. కథలోని పాత్రల స్వభావం మేరకు టాలెంట్ ఉన్నవారని తాను స్వయంగా ఎంపిక చేసకుంటున్నట్టు తెలిపారు. జనవరిలో పూర్తిస్థాయిలో సినిమా చిత్రీకరణ తెనాలిన, గుంటూరు పరిసన ప్రాంతాల్లో జరుగుతుందని తెలిపారు. ముంబైకి చెందిన ఎస్‌విఎస్ ఫిలిమ్స్ ఫ్యాక్టరీ ఈసినిమాను నిర్మిస్తోందని వివరించారు. ఎస్బీవి రమణ, రచనా పర్యవేణ మరుధూరి రాజా కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వంగా శ్రీనివాస్ యాదవ్ వ్యవహరిస్తున్నారు.







2023 స్త్రీ శక్తి

# అలుపెరగని అతివలకు ..

**ఆటని శ్వాసగా.. ధ్యాసగా మార్చుకున్నారు! వైఫల్యాలకి ఎదురునిలిచి పోరాడారు. ఆటతోనే పుట్టి పెరిగిన ఊరికీ.. దేశానికీ పేరుతెచ్చారు. నేడిలా దేశం గర్వించేలా అర్జున అవార్డులని అందుకున్నారు.**

**ఊరి వెతలు తీర్చింది...** హిమాచల్‌ప్రదేశ్‌లోని షిరోగ్ గ్రామ ప్రజలు ఊళ్లోకి రావాలన్నా, అక్కడి నుంచి బయటకు వెళ్లాలన్నా చాలా కష్టం. కారణం వాళ్ల ఊరికి ఒకే ఒక బస్సు మరి. కానీ ఏడాదిగా ఆ పరిస్థితి మారింది. తరచూ బస్సులు వస్తూ, పోతూ ఊరి ప్రజల వెతలు తీర్చాయి. కారణం.. రీతూనేగి. సాధారణ రైతు కుటుంబంలో


రీతూ

పుట్టి కబడ్డీ క్రీడాకారిణిగా ఆ ఊరి కష్టాలు తీర్చిందీ అమ్మాయి.. తండ్రి భవన్‌సింగ్ కబడ్డీ క్రీడాకారుడు కానీ అవకాశాలురాలేదు. స్కూల్లో పిఇటిగా చేరిపోయాడు. తల్లి పూర్ణిమ. షరోగ్‌లో తొమ్మిదో తరగతి వరకూ చదివి. ఆ తర్వాత బిలాస్‌పుర్ ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటే తనకిష్టమైన కబడ్డీలో శిక్షణ తీసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌టీంలో చోటు దక్కించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో రాణిస్తూ నాయకత్వం వహించింది. దేశానికి స్వర్ణాలు తీసుకొచ్చింది. హరియాణాకు చెందిన క్రీడాకారుడు రోహిత్ గులియాని వివాహం చేసుకుంది. పెళ్లి సమయంలోనే కీలక మ్యాచ్‌లు ఉండటంతో నాలుగురోజులు మాత్రమే సెలవు తీసుకుని ఇంట్లో వాళ్లని ఒప్పించి మ్యాచ్‌కి హాజరైంది. జట్టుకు విజయాన్ని అందించింది. ఎన్నో ఏళ్ల సాధనకు దక్కిన ఫలితమే ఈ విజయం నాన్న గొప్ప క్రీడాకారుడు. అవకాశాల్లేక ఆయన ఆపేసిన ప్రయాణాన్ని నేను కొనసాగించాననే రీతూ గతేడాది ఆసియా క్రీడల్లో భారత్‌కు స్వర్ణపతకాన్ని సాధించి ఎంతోమంది అమ్మాయిలు కబడ్డీవైపు అడుగులు వేసేలా చేసింది.

**పొలాల్లో పరుగుపెట్టి.....** చూడ్డానికి సన్నగా, బక్కపల్చగా ఉండే పరుల్‌చౌదరి ఒకప్పుడు బొద్దుగా ఉండేదంటే నమ్ముతారా? ఆమె బరువే నేడు పరుల్‌ని దేశం మెచ్చిన క్రీడాకారిణిని చేసింది. బొద్దుగా ఉండే పరుల్‌ని ఎత్తడం, దించడం కష్టమయ్యేదట ఆమె తల్లికి. దాంతో పొలంలో ఉన్న తండ్రికి క్యారేజీ తీసుకెళ్లాలన్నా.. ఊర్లోకి వెళ్లి గబుక్కున ఏ కబురు చెప్పాలన్నా.. పరుల్‌నే పంపించేదట వాళ్లమ్మ. పరుగు పెడితే అయినా పిల్ల బరువు తగ్గుతుందని ఆశ. అలా చెరకు పొల్లాల్లో.. ఒట్టి కాళ్లతో పరుగుపెట్టిన పరుల్ స్కూల్ పోటీల్లో గెలిచిన తర్వాత పరుగునే కెరియర్‌గా ఎంచుకుంది. తర్వాత కాలంలో అథ్లెట్‌గా రాణించి.. వచ్చే ఏడాది ఒలింపిక్స్‌లో పాల్గొనే అర్హతా సాధించింది.



ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహ్రాలా గ్రామానికి చెందిన పరుల్‌ది సాధారణ రైతు కుటుంబం. తనతోపాటు చెల్లిని కూడా పరుగు పెట్టేందుకు ప్రోత్సహించిందీ అమ్మాయి. ఆడపిల్లలేంటి.. ఈ పరుగులేంటి అని ఊరివాళ్లు అన్నమాటలు పట్టించుకోకుండా తండ్రి కృష్ణపాల్ కూతుళ్లని ప్రోత్సహించాడు. అలా పరుల్ ఈ రంగంలోకి వచ్చింది. 2016కు ముందు వరకూ ఎన్నో విజయాలని త్రుటిలో చేజార్చుకున్న ఈ అమ్మాయి వరస వైఫల్యాలు వల్ల మరింత పట్టుదలతో సాధన చేసి.. ఐదుసార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. 3000, 5000 మీటర్ల పరుగులో రాణిస్తూ ప్రపంచ అథ్లెటిక్స్‌లో 11వ స్థానంలో నిలిచింది పరుల్. ప్రస్తుతం రైల్వేలో విధులు నిర్వర్తిస్తోంది.

**సైగలతోనే సాధించింది....** దీక్షా దాగర్‌కి పుట్టుకతోనే వినికిడి సమస్య. సైగల భాష, పెదాల కదలిక మీదే ఆధారపడేది. దీంతో ఎవరూ తనతో ఆడటానికీ ఇష్టపడేవారు కాదు. ఆమె అన్నయ్య పరిస్థితీ అంతే పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపాలని వీళ్ల నాన్న ఆటలను పరిచయం చేశారు. వీళ్లది హరియాణ. టెన్నిస్, ఈత, అథ్లెటిక్స్ అన్నీ ప్రయత్నించిన దీక్ష. గోల్ఫ్‌వైపు ఆకర్షితురాలైంది. శిక్షణ ఇప్పిద్దామనుకుంటే ఎవరూ ముందుకు రాలేదు. నాన్న నరేందర్ గోల్ఫ్ క్రీడాకారుడే. దీంతో ఆరేళ్ల దీక్షకు ఆయనే కోచ్ అయ్యారు. తనది ఎడమ చేతివాటం కావడంతో రిఫరెన్స్‌కీ ఎవరూ లేకపోవడం మరో సమస్య అయ్యింది. అయినా వెనకడుగు వేయలేదు 22 ఏళ్ల దీక్ష. 2015 లేడీస్ గోల్ఫర్ పోటీలతో గుర్తింపు తెచ్చుకున్న తను. రెండు డెఫెలింపిక్స్‌లో పోటీపడి రజత, బంగారు పతకాలు గెలిచింది. వీటితోపాటు ఒలింపిక్స్‌లోనూ పోటీపడిన తొలి గోల్ఫర్‌గా చరిత్రకెక్కింది. హియరింగ్ ఎయిడ్‌తో ఇప్పుడు కాస్త వినగలదు. లేడీస్ యూరోపియన్ టూర్ సహా విదేశాల్లో పలు పోటీల్లోనూ గెలిచింది. పర్యటనల మధ్యే చదువునూ కొనసాగిస్తోంది. దీంతో స్నేహితులే లేరు తనకు అందుకే ఎప్పుడూ తనవెంట ఉండే నాన్నే తన స్నేహితుడంటుందిమె.


దీక్ష.

**ఇంటినే అమ్మేశారు....** గుర్రాల మీద ప్రేమ దివ్యకృతికి వారసత్వంగా వచ్చింది. నాన్న విక్రమ్ రాథోడ్‌తోపాటు ఆమె తాతలూ గుర్రపు స్వారీ చేసేవారు. అలా ఈక్వెస్ట్రియన్. గుర్రపు స్వారీ పోటీలపై మనసు పారేసుకుంది. వీళ్లది రాజస్థాన్‌లోని జైపుర్. పన్నెండేళ్ల వయసులో స్వారీ మొదలుపెట్టిన ద్వివ్య జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో వ్యక్తిగత, బృంద విభాగాల్లో సత్తా చాటింది. డిగ్రీ సమయంలో చదువుకు ఆటంకం కలుగుతోందని రెండేళ్ల పోటీలకు దూరంగా ఉంది. పూర్తయ్యాక ఆసియా క్రీడల్లో పోటీపడాలని ఉందన్న కోరికను అమ్మానాన్నల ముందు ఉంచింది. దీనికోసం యూరప్‌లో శిక్షణ తీసుకోవాలి. వాళ్ల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇంట్లో వాళ్లూ ప్రోత్సహించారు. తీరా.. రెండేళ్ల విరామం కారణంగా పోటీల్లో వెనకబడింది. దీంతో ఇక రాణించడం కష్టమేమోనని కుంగిపోయింది. అయితే కొవిడ్ కారణంగా ఆ పోటీలు వాయిదా పడటంతో తిరిగి సాధనపై దృష్టిపెట్టింది. రెండేళ్లు ఇంటికీ రాలేదు. తన శిక్షణకు అయ్యే ఖర్చుకోసం వాళ్ల నాన్న ఇంటినీ అమ్మేశారు. ఆ పట్టుదల ఫలితమే ఆసియా క్రీడల్లో చారిత్రాత్మక బంగారు పతకం. దీనికోసం 23 ఏళ్ల దివ్య తన రోజును ఉదయం 5 గంటలకే ప్రారంభించేదట. విపరీతమైన చలి, మంచు కురుస్తున్నా దినచర్యలో మార్పు చేసుకోలేదు సరికదా సాధనను కొనసాగించింది. ఈ క్వెస్ట్రియన్‌లో ఆసియాలోనే తొలి ర్యాంకు తనది. ప్రపంచంలో 14వ స్థానం. ❐



# 13వ పాశురం

**పుళ్ళిన్ వాయ్ కీణ్డానై ప్పొల్లావరక్కనై**
**క్కిళ్ళిక్కళైన్దానై క్కీర్తిమై పాడిప్పోయ్**
**పిళ్ళైకళెల్లారుమ్ పావైక్కళమ్ పుక్కార్**
**వెళ్ళియెళున్దు వియాళ పోదరిక్కణ్ణినాయ్**
**కుళ్ళక్కుళిర క్కుడైన్దు నీరాడాదే**
**పళ్ళిక్కిడత్తియో పావాయ్ నీనన్నాళాల్**
**కళ్ళమ్ తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్॥**

పదమూడవపాట

**బకుని చంపినవాని**



## తిరుప్పావై

**భజనలేచేయుచు**
**గోపికల గుంపాకటి గోపాలు చేరే**
**మల్లెపుష్పాన నల్లటి మధుపమట్లు**
**కనులున్న కన్నెకా! కదలిరావేమి?**
**శుక్రోదయంబయ్యె చూడవేమి?**
**తెల్లవారవచ్చె తెలియదేమి?**
**పక్షులే లేచినవి. పరుగులే తీసినవి**
**చల్లటి తీర్థాన తాపములు నశియించ**
**జలకమాడగరమ్మ పడకవీడిలెమ్ము!**
**ఇన్నినాళ్లకు మనకొచ్చె ఈ మంచిదినము**

**భావం:** లోన తుమ్మెదలు గల తామరపూలను పోలిన కనులదానా, లేడివంటి చూపులు కలదానా, శుక్రుడు ఉదయిస్తున్నాడు. గురుడు అస్తమిస్తు న్నాడు. పక్షులు కూయుచున్నవి. బకాసురుని నోరును చీల్చిన కృష్ణుణ్ణి, రావణాసురుని పదితలలు నరికిన రాముడిని పూజిస్తూ గోపికలు వ్రత క్షేత్రమునకు చేరినారు. ఓ సుకుమారి, ఇంకా స్నానము చేయక పడుకొని యుంటివేమి? ఇది మంచిరోజు. కప టము వీడుము. మాతో కలిసి ఆనందము అనుభవింపుము. అనుచు వెలుపలి గోపికలు మరొక గోపికను ఈ రోజు లేపుతున్నారు. అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు.

**ఫలం:** అజ్ఞానం తొలగుతుంది. ❐

# ఈ మాస్క్‌తో ప్రయోజనాలు!



ఈ ఏడాది బ్యూటీ ట్రెండ్‌లో భాగంగా ఎక్కువమంది అనుసరించిన పరికరం 'సెవెన్ ప్రోటాన్ ఎల్ఇడి మాస్క్' దీన్ని వాడటం చాలా తేలిక. ఉపయోగించే ముదు ముఖాన్ని శుభ్రం చేసుకుని, పొడిగా అయ్యాక 20 నిమిషాలు మాస్క్‌ను ధరిస్తే చాలు. ఈ మాస్క్ ఏడు రకాల ప్రయోజనాలని అందిస్తుంది. మొటిమలు దూరం చేయడం, యాంటీ ఏజింగ్, పిగ్మంటేషన్ వంటివాటిని దూరం చేస్తుంది. ఈ మాస్క్‌ని విద్యుత్‌తో ఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. వాడిన తర్వాత మాయిశ్చరైజర్‌ను రాస్తే చాలు. ఈ పరికరంతో ముఖంపై గీతలు, ముడతలు తగ్గించుకోవచ్చని.. చర్మాన్ని కింతిమంతంగా మార్చుకోవచ్చని తయారీదారులు చెబుతున్నారు. వారానికి రెండు లేదా మూడు సార్లు ఉపయోగిస్తే ఫలితం కనిపిస్తుందట.



# తడి జుట్టుతో నిద్రపోతున్నారా?



**రాత్రి పూట నిద్ర పోయే ముందు తలస్నానం చేస్తుంటారు కొందరు. జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతుంటారు. అయితే దీనివల్ల సౌందర్యపరంగా పలు సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. ఇలా జరగక్కూడదంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమంటున్నారు.**

- వీలు కుదుర్చుకొని ఉదయాన్నే తలస్నానం చేయడం మంచిది. తద్వారా రాత్రి పడుకునే సమయానికి కేశాలు సహజసిద్ధంగా ఆరిపోతాయి. కాబట్టి హెయిర్ డ్రయర్స్ ఉపయోగించే అవసరం ఉండదు. తద్వారా జుట్టు డ్యామేజ్ కాకుండానూ కాపాడుకోవచ్చు.
- తలస్నానం చేశాక కాటన్ టీ-షర్ట్ లేదంటే కాటన్ టవల్‌తో జుట్టును



పొడిగా తుడుచుకోవాలి. కాటన్ వస్త్రం వెంట్రుకల్లోని తేమను సులభంగా పీల్చేసుకుంటుంది. తద్వారా జుట్టు త్వరగా ఆరిపోతుంది.
- వెంట్రుకలు దృఢత్వాన్ని కోల్పోకూడదంటే తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవడం మర్చిపోవద్దు.
- ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో పడుకునే ముందే తల స్నానం చేయాల్సి వస్తే సిల్క్ దిండు కవర్‌ను ఉపయోగించమంటున్నారు నిపుణులు. తద్వారా దిండుకు, వెంట్రుకలకు మధ్య రాపిడి తక్కువగా జరిగి జుట్టు డ్యామేజ్ కాకుండా కొంత వరకు రక్షించుకోవచ్చం టున్నారు.
- రాతుళ్ళు జుట్టు ఆరబెట్టుకునే సమయంల ఏని వారు తక్కువ వేడితో బ్లో-డ్రయర్స్ ఉపయోగించి వెంట్రెకల్ని ఆరబెట్టుకుంటే జుట్టు మరీ ఎక్కువగా డ్యామేజ్ కాకుండా జాగ్రత్తపడచ్చుంటున్నారు.
- తడి జుట్టుకు కొబ్బరి నూనె రక్షణ కవచంలా పని చేస్తుందని కొన్ని అధ్యయనాల్లో రుజువైంది. అందుకే తప్పని పరిస్థితుల్లో తడి జుట్టుతోనే నిద్రపోవాలనుకునే వారు కొన్ని చుక్కల కొబ్బరి నూనెను జుట్టు చివర్లకు రాసుకుంటే సరి.
- దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల కూడా వాటిపై చేరిన బ్యాక్టీరియా, ఫంగస్‌ల నుంచి కుదుళ్లను ముఖ చర్మాన్ని కాపాడుకోవచ్చు. ❑

# గర్భం ధరించినా.. పనిలోకి !

**ఈ రోజుల్లో గర్భం ధరించినా.. నెలలు నిండేదాకా కెరీర్‌లో కొనసాగే మహిళలే ఎక్కువ! అలాగని ఈ సమయంలో అందరి ఆరోగ్యం వృత్తిజీవితానికి సహకరిస్తుందని చెప్పలేం. కానీ ప్రెగ్నెన్సీలో ఎలాంటి సమస్యలు లేకపోతే డాక్టర్ సలహా మేరకు కెరీర్‌ని కొనసాగించడమే**



**మేలంటున్నారు నిపుణులు. తద్వారా ఇటు తల్లికి, పుట్టబోయే బిడ్డకు పలు ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.**

**తల్లిబిడ్డలకు మంచిది..** ●. తొమ్మిది నెలల పాటు ఇటు ఇంటి పనులు, అటు ఆఫీస్ పనులు చురుగ్గా చేసుకోవడం వల్ల సుఖ ప్రసవం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయట !

●. ఇలా మనం ఎప్పుడూ పనిలో బిజీగా ఉండడం వల్ల లేనిపోని ఆలోచనలు మనసులోకి రాకుండా, ఒత్తిడి దరిచేరకుండా మానసిక ప్రశాంతత దొరుకుతుంది.

● కొంతమంది పనిలోనే ఆనందాన్ని వెతుక్కుంటారు. ఇలాంటి వారు ప్రెగ్నెన్సీ అంతా హ్యాపీగా ఉంటే పుట్టబోయే బిడ్డ కూడా హ్యాపీగా, యాక్టివ్‌గా పుట్టే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**ఈ జాగ్రత్తలు ముఖ్యం ....** ● అలాగే ఈ సమయంలో కాబోయే తల్లులు పలు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు.

●. గర్భిణిగా ఉన్నప్పుడు కూడా కొంతమంది వ్యాయామాలు చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో సొంత నిర్ణయాలు కాకుండా నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అలాగే ఆఫీస్ పనిలో ఉన్నా.. నెమ్మదిగా శరీరాన్ని కదిలిస్తూ చేసే కుర్చీ వ్యాయామాలకు గర్భిణులు ప్రాధాన్యమివ్వచ్చు.

● నెలలు నిండుతున్న కొద్దీ పెరుగుతున్న పొట్ట వల్ల అసౌకర్యం కలగచ్చు. ఈ క్రమంలో పొట్ట సపోర్ట్ కోసం గైనకాలజిస్ట్ సలహా మేరకు బెల్లీ బ్యాండ్‌వాడాలి. ❑

# సరదాగా గడిపితే చాలు...

**ఈ రోజుల్లో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలతో కన్నా ఆఫీసుల్లోనూ, ఫోనుల్లోనే.. ఎక్కువగా గడిపేస్తున్నారు. ఎంత తీరిక లేకున్నా వారికోసం రోజూ కొంత సమయం గడిపితేనే వారు మానసికంగా దృఢంగా ఉంటారంటారు మానసిక నిపుణులు.**



❖ ఇంటిల్లిపాదీ పనులు, బాధ్యతల ఒత్తిడితో గడిపేస్తే ఎలా? ఉదయమో, రాత్రి నిద్రపోయే ముందో పిల్లలతో కలిసి కూర్చోండి, కథలు చెప్పడం, నవ్వించడం, స్కూల్ విషయాలు అడిగి తెలుసుకోవడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చిన్న చిన్న భయాలూ, ఆందోళనలూ దూరమవుతాయి.

❖ కొందరికి.. భిన్నమైన ఆఫీసు వేళలతో పిల్లల్ని కలిసే సమయం ఉండదు. ఇలాంటప్పుడు వారికోసం చిన్నచిన్న లేఖలు రాయండి. వారి భావాలను మీతో పంచుకునేందుకు ఒక బాక్సు ఏర్పాటు చేయండి. తమ అవసరాలను, మీతో పంచుకోవాలన్న ఆలోచనలనూ కాగితంపై రాసి అందులో వేయమనండి. వాటిని చూశాక మీరు స్పందించొచ్చు. మనసులోని విషయాలను పంచుకునేందుకు ఇదో చక్కని దారి. కచ్చితంగా ఈ మార్గం మీరెంత దూరంగా ఉన్నా బుజ్జాయిలకు దగ్గర చేస్తుంది.

❖పనులు హడావుడి వల్ల చిన్నారులతో కలిసి భోజనం చేసే సమయం దొరకట్లేదా! అయితే, ఉదయాన్నే లేచి వారితో కలిసి కాసేపు నడకకు వెళ్లండి. ఆ సమయంలో వారితో కలిసి కబుర్లు చెప్పొచ్చు. ఇలా సమయం గడపడం వల్ల చిన్న చిన్న ఇబ్బందులేవైనా ఉంటే పంచుకుని పరిష్కరించుకుంటారు. ఒత్తిడి దూరమవుతుంది. ప్రశాంత వాతావరణంలో ఇది సాగడం వల్ల మీరు చెప్పేది స్పష్టంగా అర్థం చేసుకోగలరు కూడా.

❖ పిల్లలతో రోజు ప్రేమగా మాట్లాడటం వల్ల మీతో ఏ విషయాన్నైనా బయటకు చెప్పగలరు. మీతో సౌకర్యవంతంగా ఉండగలరు. వారికి స్కూల్, హోమ్ వర్క్ విషయంలో సాయం చేయడం వల్ల తమ చదువుల్లో రాణించగలరు. ❑


# మొక్కలకి నీటి పూసలు !

**ఇండోర్ మొక్కలు ఇంటి అందాన్ని పెంచుతాయి.** ఆ అందానికి హైడ్రోజెల్ పూసలు కూడా తోడైతే చూడ్డానికి ఇంకా బాగుంటాయి. ఏంటీ హైడ్రోజెల్ పూసలంటారా? ఇంట్లో మనీప్లాంట్‌లాంటి నీటిలో పెరిగే మొక్కలున్నాయా? అయితే వాటిని ఉంచే గాజు పాత్రలో ఈ హైడ్రోజెల్ క్రిస్టల్స్ లేదా బీడ్స్‌ని వేయండి. ఇవి రంగురంగుల్లో ఉండి చూడ్డానికి చాలా బాగుంటాయి. నీటిలో వేయకముందు ఇవి చిన్నచిన్న పూసల్లా ఉంటాయి. తర్వాత నీటిని పీల్చుకుని మృదువుగా మారతాయి. రోజూ మొక్కలను పట్టించుకొనే సమయం లేనప్పుడు ఇవి బాగా ఉపయోగపడతాయి. అవసరమయినప్పుడు మొక్కలకు తేమని అందించి సంరక్షిస్తాయి.



**జార్‌లో...** టీపాయి, భోజనాలబల్ల లేదా పడకగదిలో ఓ మూల ఇండోర్ ప్లాంట్ జార్‌లో ఈ పూసలని ఉంచితే అందంగా ఉంటాయి. ఈ బీడ్స్‌ను ముందురోజు రాత్రి నీటిలో నానబెడితే తెల్లారేసరికి ఉబ్బుతాయి. జార్‌లో మొక్క చుట్టూ వీటిని వేస్తే సరి. నీరు అవసరమైనప్పుడు మొక్కలు ఈ బీడ్స్ నుంచి తీసుకుంటాయి. వారానికొకసారి ఈ పూసలు రంగురంగుల్లోనూ, ఏక వర్ణంలోనూ కూడా ఉంటాయి. నచ్చిన వాటిని ఎంపిక చేసుకుని లేయర్లుగా వేసుకోవచ్చు. ❑

## ముత్యాల ముగ్గు



16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటే వదిలి
4 వరకు

కె.శ్రీలత
కరీంనగర్





15 చుక్కలు
1 వరకు
సరి చుక్కలు

ఎం. ధనలక్ష్మి
నెల్లూరు



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12213A, Industrial Estate, Jedcherla Mandal, Mahaboobnagar-509301 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. APTE/2002/09201